TIGHT BINDING BOOK

brown book

UNIVERSAL LIBRARY
OU_204842
UNIVERSAL LIBRARY

SREE

BHAMINIVILASAM

BY

VADDADY SUBBARAYADU

SENIOR PUNDIT, GOVERNMENTTRAINING COLLEGE

RAJAHMUNDRY

FIRST EDITION COPIES 1000

PRINTED BY

S SITARAMIAH AT THE

Desopakari Press

ELLORE.

1902.

COPYRIGHT REGISTERED

Price 10 As.

విచిత్రమైనపాటలు

ఇదివరకెన్నడునువినియుండరు.

ఇకముందిట్టిగ్రంథముదొరకబోదు

పాటలభారతము

ప్రథమభాగము.

వెల **8** అణాలు

మహాభారతములోని ఆదిపర్వము సభాపర్వములోని భారతకథ న్నియు పాటలుగాను కీర్తనలుగాను చేసి నునుపైన కాగితముల మంచిఅచ్చున, స్త్రీలకు సులభముగా బోధపడులాగున గాంం ప్ర గ్రంథముగా ముద్రింపబడి విక్రయమునకుసిద్ధముగానున్నది: యీగ్రం ములోని ఒక్క పాటపాడుటకు ఆరంభించినవారు గ్రంథమంతయు 8 గచదువువరకు విడిచిపెట్టరు. ఈపాటలు చదువుటవలన స్త్రీలు వారింటకడవవలసిన పద్ధతులు పతివ్రతాధర్మములు, అనేకనీతులు, పఠీతి, ధర్మచింత దైవమునందును పతులయందును భక్తి మొదలగు యలవడును. ఈపాటలు చదివిన స్త్రీలనేకులు యీనూతనపాటలపు కమును చాలా మెచ్చుకొనుచున్నారు. వలయువారు

సత్తిరాజుసీతారామయ్యగారు.

ఏలూరు గోదావరిజిల్లా అనివార్యమన లెః

శ్రీ

భామినీవిలాసము.

ఇది

పండితరాజబిరుదాంకితుండగు జగన్నాథకవిచే

విరచిత మయిన సంస్కృతకావ్యమునుండి

రాజమహేంద్రవరమునందలి దొరతనమువారి

మొదటితరగతి బోధనాభ్యసనకళాశాలయందుఁ

బ్రధానాంధ్రోపాధ్యాయుఁ

డగు

వడ్డాదిసుబ్బారాయఁడు,

తెలిఁగించినది.

ఇందుఁ గొన్నివిలాసముల నొకయనుబంధము కూడఁ జేర్చియున్నది.

మొదటి కూర్పు 1000

(0)

సత్తిరాజు సీతారామయ్యగారిచే

దేశోపకారముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడినది

ఏలూరు.

1903

రిజిస్టర్డు కాపీరైటు

వెల రు0-10-0

శుద్ధపత్రిక.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
2	20	ద్రిమ	ద్రీచు
3	4	మునుం	మానుం
5	29	సా;	సా
6	25	గరి	గలి
8	4	చింతె	ంతి
,,	27	యుండె	యుండ్
9	8	తై	తై
10	13	భవము	భము
12	22	రొుడె	రొుడెఁ
14	29	గూ	ధూ
15	20	లను	నను
16	3	కెయిజాతెంగు	గయిజాతెం
,,	7	దాయు	దాయూ
18	10	వధ	మాఘ
19	20	పక్షు	పక్షి
,,	24 నేమనటం ముదలప్ఫ్స్వని నేననియె		
,,	28	తది	ఓత
24	6	యు॥	యుశ
,,	13	స్థ	స్థ
24	30	ష్మ	ష్మఁ
25	12	మాఁ	మ!
,,	19	ష్ప	ష్ప
,,	25	ము,	ముఁ
26	20	వాళి	వ్యాళి
28	2	ల్లెడు	ల్లెడుఁ
,,	15	ము?	ము,
,,	18	థ	థ
30	22	బ్రా	బ్రా
,,	23	వెఁడ	వెడ
31	1	గారిసీర	గారవీర
,,	11	కన్యా	గన్యా
32	20	యు	రు
33	6	తుం	తుఁ
35	11	కక	కర
,,	24	బు	బులు
38	4	డె	క
40	8	నం	నఁ
41	14	హ్యా	హ్య
43	15	గాం	గాఁ
44	13	?	;
,,	27	టున్	టుల్
,,	28	లిట్	లిఁ
,,	,,	వ్వ	వ్య
45	26	చుఁ	చుం
46	15	దశపు	కట్టు
48	7	బు	షు
,,	9	లా	లో
,,	20	మును	ము
,,	23	శాంత	శాంత్య
52	9	క్రా	ప్రా
54	18	మంధు	మందు
55	9	లియ్య	లిప్య
,,	,,	మాఘు	మఘు
,,	13	బుల్లను	బుల్లాను
,,	14	నాటి	నాఁటి
,,	18	ంటు	ఁటు
,,	19	ండా	ఁడా

పీఠికలోనివి.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
1	8	వల	వలి
,,	9	యురూ	మురూ
,,	20	సస్తా	సమ్మా
,,	24	ఋక	యుక
2	18	యున్న	యుగ
4	18	గాంగ	గాంగి
5	15	బునీతు	బవిత్రు
,,	21	పునీ	పూ
,,	12	త్రై	త్ర
6	21	బంఘ	ఇంధ
,,	22	నోకా	కోకా
8	20	పఙ్క్త	పఙ్క్తి
9	13	దస్స	దనస్స
,,	23	నిసరా	నిరా
10	25	తీత	తీప
11	7	తుజ్జ	త్రజ్జ
,,	17	ఛ	థ
13	8	తాత్ప్యర్థ	తాత్పర్యార్థ
14	10	ష్టా	ష్ట్రా
,,	,,	పపం	ప్రపం

శ్రీ

భామినీవిలాసము

అది

పండితరాజ బిరుదాంకితుఁడగు జగన్నాథకవిచే

విరచిత మయిన సంస్కృతగ్రంథమునుండి

రాజమహేంద్రవరము [illegible] కాలేజిలో

మొదటి తరగతి బోధనాభ్యాసకులుగా [illegible]

ప్రధానాంధ్రోపాధ్యాయులగు

వడ్డాది సుబ్బారాయుఁడుచే

తెలిఁగింపఁబడి.

ఇందు భామినీవిలాసమున కొక యుపోద్ఘాతము [illegible] చేర్చియున్నది.

మొదటి కూర్పు 1000

సత్తిరాజు సీతారామయ్యగారిచే

[illegible] ముద్రాక్షరశాలయందు ముద్రించఁబడినది

[illegible]

1902

రిజిస్టర్డు కాపీరైటు

వెల రు0-10-0

శుద్ధపత్రిక.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
౨	౨౦	ద్రాము	ద్రాఁము
౩	౪	మునుం	మనుం
౫	౨౯	సా;	సా
౬	౨౫	గలి	గల
౭	౪	చింత	చింతె
,,	౨౭	యుంజ	గుంప
౯	౭	తె	తె
౧౦	౧౩	భవము	భము
౧౨	౨౨	యెుఁడ	యెుఁక
౧౪	౨౯	ఘూ	ఘూ
౧౫	౨౯	లను	నను
౧౬	౩	తెయిబాలెఁగు	గయిబాలెఁ
,,	౭	దాయ	దాయా
౧౭	౧౦	మథ	మధు
౧౯	౨౦	దత్త	దత్తి
,,	౨౪	నేనువటంచుఁదల	పృథ్వీని నేననిరి
,,	౨౮	తటి	దిత
౨౦	౬	యి॥	యిన
,,	౧౩	స్థ	స్థ
౨౪	౩౦	ష్మి	ష్మిఁ
౨౫	౧౨	నఁ	న!
,,	౧౯	ప్స	ప్స
,,	౨౫	ము,	ముఁ
౨౬	౨౦	వాళి	వ్యాళి
౨౭	౨	త్లెడు	త్లెడుఁ
,,	౧౫	ము।	ము,
,,	౧౭	ధ	ధ
౩౦	౨౨	ప్ర	ప్ర
,,	౨౩	దెఁడ	దెడ
౩౧	౧	గారిసీరు	గారుసీరి
,,	౧౧	కన్యా	గన్యా
౩౨	౨౧	యు	యు
౩౩	౬	తుం	తుఁ
౩౫	౧౧	కె	కం
,,	౨౪	బు	బులు
౩౭	౪	చ	క
౪౩	౧౫	గుం	గుణ
౪౪	౧౩	?	;
,,	౨౨	కల	కుల్
౪౬	౧౫	దుఃఖ	కష్ట
౪౮	౮	లు	ళు
,,	౯	లా	లో
,,	౨౧	మను	ము
,,	౨౩	శాంత	శాంత్య
౫౪	౧౮	[illegible]	ముందు
౫౫	౧౩	[illegible]	బల్లిదు
,,	౧౪	నాఁటి	నాఁటి
,,	౧౮	ందు	ఁదు
,,	౧౯	ంటా	ఁటా

పీఠిక.

సంస్కృతకవులచరిత్రమును సరిగాఁ దెలియఁజేయు గ్రంథము లేదియు లేమి కాలమున భామినీవిలాసకర్తయగు జగన్నాథపండితుని కాలనిర్ణయాదుల నెంచుమించుగాఁ దెలిసికొని, యాయనజీవచరిత్రమునుగూర్చి యసంపూర్ణముగా నయిన విశ్వాసపాత్రమగు చరిత్రమును వ్రాయుట చదువరుల కొక్కింత సంతోషము గలుగఁజేయకపోదు. హిందూదేశమున బహువిషయములయందుఁ గల్పనాకథ లెన్నియో యుత్పన్నములయి కాలక్రమమున దట్టముగ నల్లుకొని విజృంభించి, యొకానొకప్పు డెవ్వరేని నిజమయిన చారిత్రమును జెప్పినను దానియందు జనులకు నమ్మకము కుదురనీయనంత దృఢముగా వేళ్లుపాతియున్నవి. ఇటీవల కాలములో బ్రసిద్ధినొందినజగన్నాథపండితుని చరిత్రముగూడ నట్టియసంగతపుఁ గట్టుకథలకు బుట్టినిల్లయినందున యథార్థము రూపుమాసినది. అయినను తత్పండితవర్యునిచే వ్రాయఁబడినగ్రంథము లామూలాగ్రముగాఁ జదివిచూచితిమేని నిజమైన తచ్చారిత్రము కొంత సంపాదించుట దుర్లభము కాదు. జగన్నాథకవి గ్రంథరచనయందు విద్వద్బృందములో నెంతవన్నెకెక్కెనను కాని యాయన విరచించినకబ్బములుమాత్ర మంతగాఁ బ్రఖ్యాతినొందినవికావు. అవి చదివినవారు కొందఱుమాత్రమే కలరు.

ఈపండితుని గుఱించి యనేకు లనేకవిధములుగాఁ గట్టుకథలను లోకమంతట వ్యాపింపఁ జేసిరి. సత్యాసత్యము లెట్లున్నను వినుటకు మాత్ర మవి మిక్కిలి మనోహరములు కాబట్టి యీయన జీవితమును గూర్చి చర్చింపక పూర్వ మాకథలయం దనేకులు చెప్పుకొను వాని నిట నుదాహరించుచున్నాను.

(౧) జగన్నాథపండితుఁడు మిక్కిలి ప్రఖ్యాతికెక్కినవాఁడయి తనకుఁ గర్ణాట రాజ్యాధిపతులవలనఁ దగినంతసన్మానము కాని కలిమిన, విత్తార్జనమున కుత్తరహిందూస్థానమునకు వెళ్లి జయపురపుసంస్థానమున ననేకపండితుల నోడించి యచ్చో శాస్త్రపరిశ్రమమునకొఱకొక క్రొత్తయేర్పాటు గావించెను. ఆకాలమందు ఢిల్లీసంస్థానమునందు విస్తార శాస్త్రపరిచయము గలఖాజీ యొకఁడు హిందూదేశమంతటను సంచరించి తాను వెళ్ళినప్రదేశములందెల్ల మతవిషయికవాదములు జరిపి విద్వాంసుల నోడించుచుఁ బ్రపంచమునందు మహమ్మదీయమతమే సత్యమతమని స్థాపించుచుండెను. ఈమత విషా

పములను నూర్చినయుఁ గత్యాగ్రహమున నసేవులకు హిందూపండితులు మత భ్రష్టులగు చుండుటను చూచియు, మిగుల నాలోచించి జగన్నాథకవి గట్టి పట్టుదలతోఁ దాని కి సంవత్సరములలోపలఁ బారసీభాష స్వచ్ఛముగా నేర్చుకొని మహమ్మదీయమతగ్రంథ ములను జదివి యాలావులతోఁ బ్రసంగము చేసి తుట్టతుదకాతనిఁ దనహేతువాదము చేత నోడించి మహమ్మదీయులమతము పుట్టిననాటి కిట్లుండిన నుండెఁగాక యితరమత ములవారి నాశనము చేయుటకుఁ దగినవిశేషమేమియు నీమతమందు లేదని చెప్పి యప్పటి డిల్లీచక్రవర్తిని మెప్పించెను. తన్మూలమున జగన్నాథపండితునియందు మహానుగ్ర హము గలిగి చక్రవర్తి యాతనిని దన యాస్థానవిద్వాంసునిఁగాఁ జేసికొనియె.

(౨) ఆకాలమున డిల్లీచక్రవర్తికి రాజపుత్రస్త్రీయందుఁ గలిగిన యధిక సౌందర్య వతియగు లవంగిక యనునొక కూఁతురు గలదు. ఆమె పరిపూర్ణతారుణ్యమనోహరురా లయి తనకు సహజమగు సంగీతవినోదము లంకురించుచున్నప్పుడొక్కనాఁడు, తన తండ్రియా స్థానమందు నిరంతరము పాండిత్యప్రకర్షము గల మనోజ్ఞరూపయౌవనసంపన్నుండగు జగ న్నాథునిఁ జూచి మోహించి యొక్కనాఁడు చూచి యాలకించి తద్దర్శనలాభంబున నేత్రసా ఫల్యంబు [illegible] కనాఁడు గుణసౌందర్యంబున దనకొరకె సె లవిచ్చెను. చక్రవర్తి జగన్నాథకవిని పిలిపించి చేవా యొ ప్రీతిగా నుండవలెనని చెప్పెను. అట్టి యొక్క దినం మున చక్రవర్తియు జగన్నాథకవియుఁ జదరంగము నాడుచుండఁ జక్రవర్తి దప్పి గొన్నవాఁడయి తాంబూలము తెమ్మని చెలికత్తియ నత్తియఁబోఁడి జలపూర్ణ మయిన బంగారుపాత్రము శిరమునందుంచుకొని మురిపెముతోఁ దండ్రిచెంతకు నేఁగుదెం చెను. అప్పుడా చక్రవర్తి కూఁతురు పుత్రికయగు లవంగికను శృంగారరసపూ ర్ణముగా వర్ణింపుమనఁగ జగన్నాథపండితుఁ డప్పుడే యాశువుగా నీ శ్లోకమును జదివి నాఁడు.

శ్లో॥ ఇయం సుస్తనీ మస్తకన్యస్తకుంభా
కుసుంభారుణం చారుచేలం వసానా
సమస్తస్య లోకస్య చేతఃప్రవృత్తిం
గృహీత్వా ఘటే న్యస్య యాతీవ భాతి॥

పం[illegible] [illegible]వి హేలను ధరించి యా
[illegible] గారుణవి [illegible]
[illegible] మహానన్దప్రపం[illegible]
[illegible]

అట్లు పలుకఁగానే రసవంత మయిన యవ్యాఖ్యానకథనమునకు నానందపరవశుం డయి చక్రవర్తి కపింజూలచి నియిచ్చ వచ్చిన బద్ధి యేనఁ గోరు మిచ్చెద ననియె. జగన్నాథకవి యందుమీఁద నాతుగతిని మరల నీక్రిందిశ్లోకములఁ జదివినాఁడు.

శ్లో॥ న యాచే గజాళిం న వా వాజిరాజిం
న విత్తేషు చిత్తం మదీయం కదాచిత్
ఇయం సుస్తనీ మస్తకన్యస్తకుంభా
లవంగీ కురంగీ దృగంగీ కరోతు ॥

శ్లో॥ యవనీ నవనీతకోమలాంగీ । శయనీయే యది లభ్యతే కదాచిత్
అవనీతల మేవ సాధు మన్యే । న వనీ మాఘవనీ వినోదహేతుః ॥

భుజంగ ॥ తురంగంబులం గోరఁ; దుంగేభసంఘా
దరం బొందఁ; యాచింప ద్రవ్యంబు; నేత
త్కురంగీదృశం, దోయకుంభోత్తమాంగన్
గరింతున్ లవంగిన్ ఘనప్రాయభంగిన్ ॥

కం॥ నవనీతమృదులతను సీ । యవనీమణి యున్న శయనమం దలనాఁ
డవనీతలమే మేల్; మా । ఘవని వని వినోదహేతుకం బని తలఁపన్ ॥

అని పలుకఁగాఁ దాను స్వప్నమందయినఁ దలంచుకొనియిట్టివిపరీతపుఁ గోరిక కాచక్రవర్తి యత్యంతవిషాదగోచరుండయి తనవాగ్దానము దప్పలేక యప్పండితునితో నీవు మాతోఁ బొత్తున భుజించితివేని గన్యనిత్తునని యుత్తరంబిచ్చెను. జగన్నాథకవి లవంగికయందలి మోహంపుఁ బారవశ్యంబున జాతిబహిష్కారణమున కయిన వెనుకఁ దీయక చక్రవర్తితో సహపంక్తిని నారగించెను.

(3) ఈపండితుఁడు డిల్లీచక్రవర్తియాస్థానమున నున్నకాలములో వేఱొకమహారాజు తనసభయందు పండితుఁడుగా నుండుమని యాయన కొకజాబు వ్రాయఁగాఁ గవి దానికిఁ బ్రత్యుత్తరముగా నీక్రింది శ్లోకము లిఖియించి పంపెను.

శ్లో॥ ఢిల్లీశ్వరో వా జగదీశ్వరో వా
మనోరథాన్ పూరయితుం సమర్థః
అన్యైర్నృపాలైః పరిదీయమానం
శాకాయ వా స్యా ల్లవణాయ వా స్యాత్ ॥

క॥ కోరికలను బూరించెడు । వారొకఁడు ఢిల్లీశ్వరుండుఁ బరమేశ్వరుఁడే
భూరమణుల తెరు లిడునది । కూరాకునకౌనొ యుప్పుకో సరమౌనో ॥

(౪) జగన్నాథపండితుఁ డొకనాఁడు శారదాదేవి నారాధింపఁగా నాదేవి ప్రత్యక్షంబయి యీక్రింది శ్లోకముచే నాయనను నాశీర్వదించినది.

శ్లో॥ ఆసముద్రదేశం విచరేః మాకురు పరవాదినిర్జయే శంకామ్
స్వీకురు వరమేకం మే వ్యాకురు భోఁవత్స! శాస్త్రాణి ॥

కం॥ ఆసముద్రదేశము దిరుగుము; । లేఁదువ పరవాదినిర్జితిం బొరయకుము; నా
యేకవరంబును శేకొను; । వ్యాకృతి గావింపు శాస్త్రఘటితికి వత్సా ॥

(౫) ఆధునిక ప్రసిద్ధవైయాకరణుఁడైన నాగేశభట్టునకు నుపాధ్యాయుఁడగు హరదీక్షితుఁడు చక్రవర్తి కడ నేదేని బహుమానము పడయఁగోరి యొకప్పుడు ఢిల్లీ పట్టణమునకుఁ బోయి పాదుషాను సందర్శింపక మున్న పండితరాజును గలసికొని వ్యాకరణశాస్త్రమున నీతోఁ బ్రభుసన్నిధిని బ్రసంగింపఁ గోరుచున్నాననెను. అందుకు జగన్నాథకవి యంగీకరించి రేపు దర్బారునకు విచ్చేయుమని చెప్పెను గాని వ్యాకరణశాస్త్రమందు హరదీక్షితుఁడు తనకంటె నధికుఁడని తెలిసినవాఁడుగాన మఱుసటిదినమునఁ దానొక మంత్రపుఁగడియమును ధరించి సభకుఁ బోయి యాశ్రోత్రి పండితుఁడు రాఁగానే యాయనను ప్రేమగలవానివలె గాఢముగాఁ గౌఁగలించుకొనెను. అందువలన వెంటనే యతని కొకవిధమయిన బుద్ధిమాంద్యముసంభవించి ప్రసంగారంభముననే హరదీక్షితుఁడు పరిహాసాస్పదములయిన ప్రశ్నోత్తరములకు దిగినవాఁడయి తుదకు నలువురలో నవమానపడి యింటికిఁ బోయెను. ఆయన యంతటి పరాభవము రావలసినవాఁడు కాఁడు గావున నారేయెల్లఁ గన్నుమూయక విచారించి ప్రతివాదిజయమునకుఁ దగినసాధనము తనకు సమకూఱనియెడల నాఁటిరాత్రి ప్రాణత్యాగముఁ జేయువాఁడుగాఁ బ్రతిజ్ఞచేసికొని భక్తిపూర్వకముగా నిష్టదేవత నారాధింపఁగా నాదేవత యాగినిం దత్కాలకము దెలిపి యూఱడించి ప్రతిక్రియను బ్రసాదించెను. మఱునాఁడు మరల నుభయపండితులు సభకుఁ విచ్చేసినప్పుడు మాయోపాయము పనిచేయనందున హరదీక్షితునకే గెలుపుగలిగెను. అయినను దొలునాఁడు గెలిచినాఁడు గావునఁ బండితరాజు హరదీక్షితునిచేఁ బరాజితుఁడు గాఁడని సభ్యులెల్ల నుద్ఘోషించిరి.

(౬) పండితరాజు తనపరువపుఁ బ్రాయమంతయు హాయిగా ఢిల్లీశ్వరుని సంస్థానమందు యవనవనితతో వెళ్ళఁబుచ్చి తుట్టతుదకుఁ దనచరిత్రనుగూర్చి పశ్చాత్తప్తుఁడయి తనయాయుశ్శేషము నక్కడఁ గడపవలయునని వారణాసికేఁబోయెను. అప్పుడు శ్రోత్రియశ్రేష్ఠుండగు నప్పయదీక్షితుఁడు తత్పుణ్యక్షేత్రమునకు యాత్రవచ్చి యొక్కనాఁటియుదయాహ్నమునందు జగన్నాథకవిని జూడఁబోఁగా నతఁడాకాలమున యవన

యువతితో నేకశయ్యను బవ్వళించి కానఁబడెను. అప్పయదీక్షితుఁ డంత నతివిస్మితుఁడయి తానాతని నెఱుఁగ నట్లుగా నభినయించుచు నీక్రిందియర్ధశ్లోకమును జదివెను.

శ్లో॥ కిం నిశ్శంకం శేషే శేషే వయసః సమాగతో మృత్యుః॥

తే॥గీ॥ ముగిసెఁ బ్రాయము మృత్యువు మూగె నకట!
రోట లేకిప్పు డా నిద్ర యోరిజీవ! ॥

అదివిని పండితరాజా శయ్యదిగి యప్పయ్యదీక్షితున కెదురువోయి తోడితెచ్చుచు శ్లోకార్ధమునీక్రింది విధమునఁ బూరించెను.

శ్లో॥ అథవా సుఖం శయీథా నికటే జాగర్తి జాహ్నవీ జననీ॥

తే॥గీ॥ అయినఁ గాదేమి నిదురింపు మాద మఱచి
కడను యున్నది తల్లి గంగాభవాని॥

(2) కాశీపట్టణములోని విద్వాంసు లందఱును జగన్నాథుని వ్యతిక్రమములను మన్నించి యాయనను కులములోఁ గలుపుకొనుటకు నిష్టపడిరి గాని తనకుఁ బ్రాణసమయైన లవంగిని దొలఁగుట కంగీకారము లేనందునఁ బండితులు చెప్పిన పద్ధతుల యందొద్దానికిని బండితరాజు సమ్మతించినాఁడు కాఁడు. యవనీసంపర్కము గలిగి యుండఁగా నీతనిఁ బునీతునిఁజేయుట యనుకూలపడనందునఁ బండితరాజు చెప్పినపద్ధతులలో నొద్దానికిని బండితులును సమ్మతించినవారు కారు. అనంతర మొకనాఁడు జగన్నాథపండితుఁడు లవంగియుం దానుఁ గొండొక గంగాఘట్టమునందుఁ బయి మెట్టునఁ గూరుచుండి యాపవిత్రవాహినిని ధ్యానించి శ్లోకరూపముగా స్తోత్రము చేసెను. ఆఘట్టమున నేఁబది రెండు మెట్లు కట్టఁబడి యున్నవి. ఆసుధారను బండితరాజు చదివిన ప్రతి శ్లోకమునకును గంగాదేవి యుప్పొంగుచు శ్లోకమున కొక్కసోపానముగా నేఁబదిరెండు శ్లోకములకేఁబదిరెండు సోపానములును దాఁటి వచ్చి వారల నిరువురను దాఁకి పునీతులను గావించెను. వారిరువురు గంగలో మునింగి యదృశ్యులయిరనియుఁ జెప్పుట గలదు. పండితరాజు రచియించిన యాయేఁబదిరెండుశ్లోకముల స్తోత్రము 'గంగాలహరి' యను పేరితో హిందూదేశమందంతట సాధారణముగాఁ బాఠము చేయఁబడుచున్నది.

జగన్నాథపండితునిఁగూర్చి పూర్వోక్తప్రకారమున ననేక కథలు లోకమంతట వ్యాపించియున్నవి. అయినను వాని నున్నవిధమున నమ్ముటకుఁ గొన్నిచోట్ల నవకాశము లేదు; కావున నం దెంతవఱకు సత్యమున్నదో విచారింతము. ముందుముందు వెల్లడి కాఁగల యీయనతండ్రిగారి పేరినిబట్టియు, నాడీభేదమును బట్టియు మఱికొన్నియితరాంశములనుబట్టియుం జూడఁగా నీపండితుఁడు మనగోదావరిమండలమువాఁడనియుఁ జిరకా

లముత్తరహిందూస్థానమున వసించినాఁడనియు మూఢమగుచున్నది. పారసీ భాషయందుని యీయనకు విశేషప్రవేశము గలదన్నమాట నమ్మవచ్చును. సగము సంస్కృతముతోను సగము పారసితోను నీయనరచియించిన శ్లోకము లనేకము లున్నవనియు విశేషించి పారసి భాషయందలి యొకానొక జ్యోతిశ్శాస్త్రగ్రంథమును సంస్కృతములోని కీయన మార్చినాఁడనియుఁ జెప్పుచున్నారు. ఈ భామినీవిలాసము కడపట, నీయనపూర్వవయస్సంతయు ఢిల్లీచక్రవర్తియాస్థానమునఁ గడపినట్లు తెలియ వచ్చుచున్నది గాన, సంస్కృత భాషాపోషకు లని ప్రసిద్ధిగాంచిన పాదుషాలలో నెవరో యీయనయందు విశేషాభిమానము వహించియుండవచ్చును.

రెండవప్రవాద మక్బరుచక్రవర్తితో సంబంధము కలిగి యున్నది. ఆచక్రవర్తిని గూర్చి యేస్వల్పాంశమును గూడ విడువకుండ వ్రాసిన "మైనయాగ్బరీ" యనుచరిత్రములో నీపండితుని ప్రశంసగాని లవంగికసంగతిగాని గానరాదు. మహమ్మదీయుఁ డయిన యక్బరుచక్రవర్తి తనకూతురి నొకవైదికబ్రాహ్మణునకిచ్చి పెండ్లి చేసినమాటయే నిజమైనపక్షమునకుఁ దచ్చరిత్రములో గ్రువ్వవలసినవిషయరత్నములయందింతకు మించిన విలువగలది చరిత్రకారునకు వే ఱొకటి యుండ దని నిశ్చయముగా వక్కాణింప వచ్చును. మఱియు మితి మీఱిన రాణీవాసముగల మొగలాయిచక్రవర్తి కూఁతురు జల కలశమును దలమీఁదఁ బెట్టుకొని కొలువుకూటములోనికి వచ్చెనని చెప్పుమాటయందు వివేకముగలవారి కెవ్వరికి విశ్వాసము పుట్టును? మహమ్మదీయ ప్రభువులలో హిందువులకు మిగుల ననుకూలుఁ డయినవాఁడును వారిచే మెచ్చుగ మెచ్చఁ బడినవాఁడును నక్బరు చక్రవర్తి గావునఁ దమకుఁ బరిచిత మయినపేరు, పండితరాజు నాదరించిన చక్రవర్తికి మనవారారోపించి యుందురు. ఇంతియ కాని యీపండితునకును నక్బరు చక్రవర్తికిని లేశమును సంబంధము లేదు. యీకథలో నడికి యున్న శ్లోకములు పండితరాజు రచియించిన యే గ్రంథము నందును గాన రావు కర్తృత్వ మీకవియందు నునుచుట నొకానొక రనుమానించుచున్నారు; కాని వారి కట్టి యనుమానము పుట్టవలసినపని లేదు. చాటుధారా శ్లోకములు లోకమందే వ్రాఁకి యుండును గాని గ్రంథములయం దెప్పుడు నిమిడి యుండవు.

విమర్శించి చూడఁగా నీకథ యంతయుం గేవల కల్పిత మని చెప్పుటకంటెఁ గానంత లేనిదీ గంపంత కాదను లోకోక్తిని బట్టి జగన్నాథ పండితునకు యవనీ సహవాస మున్న దనియే తలంచుట మంచిది గాఁ దోఁచుచున్నది. ఈ భామినీవిలాసమందలి కరుణావిలాసము సర్వము నీకవికిఁ దటస్థించిన జాయావియోగదుఃఖమునే ప్రకటించుచున్నది గదా! మహమ్మదీయ చక్రవర్తిగారి దివానము నాశ్రయించి యున్న యీ

మూఁడవకథ జగన్నాథ పండితుని ప్రభుభక్తిని సూచించుచున్నది. కనుక న ద్దానిని విశ్వసించుటకుఁ బ్రమాణాంతర మనావశ్యకము.

నాలుగయిదు కథలు పేరుపాదమున కందక కేవల విశ్వాసముమీఁద బ్రేలాడుచున్నవి. దేవతాసాక్షాత్కారాదులయందు నమ్మకము గలవారే కాని లేనివారు వానినంతగాఁ బాటి సేయరు. ఈరెంటిలోఁ గడపటి దానియందు నాగేశభట్టునొక నామము వినఁబడుచున్నది. నాగేశభట్టునతఁడు జగన్నాథపండితవిరచిత మయినరసగంగాధర మనునలంకారశాస్త్రమునకు గురుమర్మప్రకాశ మను వ్యాఖ్యానము చేసియున్నాఁడు. ఆవ్యాఖ్యానము పేరిఁబట్టి యాలోచింపఁగా నాగేశభట్టునతఁడు హరదీక్షితునకుఁ గాక జగన్నాథపండితునకే శిష్యుఁడేమో యని తోఁచుచున్నది గాని త ద్వ్యాఖ్యానముఖశ్లోకమున "నత్వాగంగాధరం మర్మప్రకాశం తనుతేగురు" మ్మనియున్నందున నందులకు మరల సందేహముగలుగుచున్నది హరదీక్షితాదులకాలనిర్ణయమును గురించి ముంబాపురప్రకటితసంస్కృతభామినీ విలాసమునందలి యాంగ్లోభాషాలిఖిత పీఠికయందు నధికముగా వివరింపఁబడి యున్నది. వలయువా రందుఁ జూచుకొనునది.

ఆఱవకథవిషయమున—

శా॥ జల్లించెం గడకాళ్ళ శాస్త్రములు; నిష్ఠల్ సల్పె నిత్యక్రియల్ ;
డిల్లీవల్లభుపాణిపల్లవమునన్ లేఁబ్రాయముంచెన్; గడున్
దుల్లన్ వాసన లిర్య్యెడన్ మధురయందుం గొల్చు గోవిందు; హా
యుల్లోకంబులుగాఁ జేసెఁ బండితసమూహోత్తంసుఁ డన్నింటినిన్ ॥

అను భామినీచతుర్థవిలాసపద్యమునందుఁ బండితరాజు తనయంత్యదినములను మధురయందుఁ గడపినట్లు కనఁబడుచున్నను వారణాసియందు వసియించినాఁడని చెప్పుటకుఁగూడఁ గారణమున్నది. క్రీ శ. 1697సం॥ ప్రాంతమున సుప్రసిద్ధుఁడైయున్నట్లు తెంచఁబడిన ద్రవిడపండితుఁ డప్పయ్యదీక్షితుఁడు పండితరాజున కత్కాలమునఁ బ్రతిపక్షిగ నున్నవాఁడు "నేదం రూపకం, రూపకేచ బింబప్రతిబింబభావో నాస్తీతికే నాప్యాలంకారికంమన్యేన ప్రతారితస్యాగ్నీత్రశ్రవసదుక్తి రత్రద్రష్టవ్యైన". అని రసగంగాధరరూపక ప్రకరణము. దీక్షితశ్రవసాలంబకగ్రస్యద్రవిడ స్యప్పదీక్షితస్య అని పయివాక్యములోనిమాటకు నాగేశభట్టువ్యాఖ్యానము. పండితరాజున కప్పయ్యదీక్షితుఁడు ప్ర

తిపక్షియనుటకుఁ బూర్వోక్తసంస్కృతి వాక్యమే సాక్షి. ఇట్టిస్థితిలో నీపండితు లిరువురును గథలోఁ జెప్పఁబడిన చొప్పున నెప్పుడయినఁ గలసికొనిరాయను విషయమే పరమసందిగ్ధము. ఇంక శ్లో॥ కిం నిశ్శంకం శేషే (యుగిసెఁబాయను ఇత్యాదిదాని తెలుఁగు) అనునార్యను వారిద్దఱును గలిసి చెలిసగము రచియించిరను విషయము చెప్పవలసినదేమిఁక ఇంతియగాక యీశ్లోకము రసగంగాధరమున నాక్షేపప్రకరణమునందును గానవచ్చుచున్నది. దీనం జేసి తదార్యయం దప్పయ్యదీక్షితునకు భాగమీయ బొత్తిగ నేవలను పడదు. ఏమనఁగా జగన్నాథపండితుఁడు తనరసగంగాధరమునందు.

శ్లో॥ నిర్మాయ నూతన ముదాహరణానురూపం
కావ్యం మయాత్ర నిహితం న పరస్య కించిత్ ;
అఘ్రాయతే సుమనసాం మనసాపి గంధః
కస్తూరికాజననశక్తిమతా మృగేణ ॥

దీనికిఁ దెలుఁగు

చ॥ కొనవలెఁ గొంచె మేనియు నొకొండు రచించిన దాని; నేనె నూ
తనముగఁ జేసి యుంచితి నుదాహరణాను గుణంబుఁ గావ్యమున్ ;
మనసున నైన మూరుకొను నా సుమనస్సుల తావిఁ గస్తురిం
జననము నొందఁ జేయఁగను జాలుమృగంబు జగంబులోపలన్ ॥

అని గొప్పప్రతిజ్ఞ చేసికొన్నాఁడు. కంఠోక్తిగాఁ దెలియవచ్చుచున్న యీప్రతినకు విరుద్ధముగాఁ బుక్కిటిపురాణమును విశ్వసించుట వివేకపక్షము గాదు.

కడపటికథయందుఁ బర్యవసానము రెండంశములుగాఁ దేలుచున్నది మొదటిది జగన్నాథపండితుఁడు జాతిబహిష్కృతుఁ డయ్యె ననుట. రెండవది గంగాస్తవము గావించి యా వెంటనే లవంగితోడ నాతఁడు గంగలో మునింగి యదృశ్యుఁ డయ్యె ననుట. ప్రథమాంశమును గుఱించి కొందఱయభిప్రాయ మేమనఁగా గంగాలహరియందలి కొన్నిశ్లోకములు ముఖ్యముగా ౬, ౨౮, ౩౦, ౩౬, ౩౮, ౩౯, ౪౬, ౪౮ సంఖ్యలు గలవి, ఐతిహ్యకథకు మెఱుఁగువెట్టునట్లు కనఁబడుచున్నవిగాని యవియొక ప్రమాణముగా నేరవు. అంతేకన్నను దీనముగా ననేకకవులు స్తవములను జేసియున్నారు. అనునదిగా నున్నది. అయినను.

చ॥ భవ మనుపాఁడునూతఁబడి బాముల నొందెడు నన్ను నీగతిం

దన్యున్ రయుపేక్ష సేయఁ గరుణావరుణాలయ! శౌరి! తొల్లినీ
వనన మొనర్చి పెట్టు లకటా! ప్రకటాఘును బింగళాఖ్యవా
రవనిత, దుష్టవర్తనుని భ్రష్టు నజామిళభూసురు బ్రోవుగా ॥

భా. మి. శాంతి. ౧౨.

అను నర్థముగల మూలశ్లోకమును జగువునప్పుడు తత్కాలిని తిన్నను దనలవంగిత సహవాసములం జేయుమని భగవంతుని గూర్చి మొఱ్ఱపెట్టుకొనినట్లు లెవరు తలంపకుందురు? ఇట్టి ప్రార్థనము చేతొకరిది మనము వినము. ద్వితీయాంశము కేవలము విశ్వాసానర్హము గానున్నది. కొందఱు చెప్పెడులాగునఁ బండితరాజు నిజముగా గంగాలహరి రచియించిన తోడనే గంగాప్రవేశ మయిన పక్షమునఁ దదనంతర మాయన వేఱొక గ్రంథము విరచించుట కవకాశము గలుగదు గదా! ఈక్రింది యంశమును బట్టి విచారింపఁగా గంగాలహరికిఁ దరువాత నాయన తనకృతుల నన్నిట నుత్కృష్టతమ మనఁదగిన రసగంగాధర మను నలంకారశాస్త్రమును విరచించి నట్లు కనుపట్టుచున్నది. ఆగ్రంథమునం దన్వయప్రకరణమున.

"ఉదాహరణ మమృతలహర్యాఖ్యే మదీయే గంగాస్తవే—

శ్లో॥ కృతక్షుద్రాఘౌఘా నథ సపది సంతప్తమనసః
సముద్ధర్తుం సంతి త్రిభువనతలే తీర్థనివహాః।
అపి ప్రాయశ్చిత్తప్రసరణపథాతీతచరితాన్
నరా నూరీకర్తుం త్వమివ జనని త్వం విజయసే॥

(పై సంస్కృతమునకుఁ దెలుఁగు)

మదీయ మగునమృతలహర్యాఖ్య గంగాస్తవమునం దుదాహరణ మని

చ॥ పొనరిచి [illegible]పాతక సమూహము లుమ్మలికించు వారలన్
మనుపఁగ నున్న వెన్నొ భువనత్రితయంబునఁ దీర్థసార్థముల్;
జననిరో! నీకు నీవెసుమి సాటి [illegible]మార్గదూరవ
ర్తనములు గల్గుమర్త్యసమూహముల నైనను నుద్ధరింపఁగన్॥

అనునర్థమిచ్చుపయి శ్లోకమును జేర్చియున్నాఁడు. గంగాస్తవమునందుఁ గడపటిదయిన

శ్లో॥ ఇమాం పీయూషలహరీం జగన్నాథేన నిర్మితాం

యః పరేశస్త్వసర్గస్య జాయంతే సుఖసంపదః॥

అనుశ్లోకమునందుఁ జెప్పఁబడినచొప్పునఁ దద్గ్రంథమును పీయూషలహరియనవలసియుండఁగా నీయనన్వయప్రకరణమున ‘‘అమృతలహర్యాఖ్యే’’యని యుండుట లేఖకా విప్రమాదముగాఁ దలంప నయ్యెడిని. పండితరాజ రచియించినది యమృతలహరియని వేఱొకటి యున్నది. అదియమునాస్తవముగాని గంగాస్తవముగాదు. ఉదాహృతశ్లోకము గంగాస్తవమునందుఁ గానఁబడుచున్నది. పీయూషలహరిలోని ప్రతిశ్లోకమునకును గంగ యుపాస్యంగుచు వచ్చునను మాట తల్లహరిమాధుర్యాతిశయ ద్యోతకముగ నత్యుక్తి నిగా విద్వత్సులు భావింతురుగాక.

కథలవిషయ మిట్లు ముగిసినది గనుక నటుపిమ్మటఁ గాలనిర్ణయము చేయవలసియున్నది. అందును గురించి నిర్వివాదముగా నిశ్చితాభిప్రాయ మిచ్చుటకు జగన్నాథ పండితుఁగు రచియించిన గద్యపద్యములే సిద్ధముగానున్నవి. కాఁబట్టి వానిని క్రిందవ్రాయుచున్నాను.

౧ శ్లో॥ సురాంగనా మారామా దివాధ్యుషితి ధ్యుంధ్యూనిలహతాః
పతేయుః శాఖీంద్రా యది తదభిలో వందలి జనః
స మేభిర్వ్యాకార్యం కవశవ వవేకేనవికలై
శ్చిరంజీవన్నాస్తా మధిధరణి ఢిల్లీనరపతిః॥

రసగంగాధరము. ఆక్షేపప్రకరణము.

౨ శ్లో॥ సృష్టస్సృష్టికృతా పురాకిల పరిత్రాతుం జగన్మండలం
త్వం చండాతప నిర్దయం దహసి యజ్జ్వాలాజటాలైః కరైః
సంరంభారుణలోచనో రణభువి ప్రస్థాతుకామో ఘనా
జ్జానీమో భవతా నహంత విదితో ఢిల్లీధరావల్లభః॥ ర. గం. ప్రతీపప్రకరణము.

౩ శ్లో॥ మాహాత్మ్యస్య పరోవధి ర్నిజగృహం గంభీరతాయాః పితా
రత్నానా మహమేక ఏవభువనే కోవాపరో మాదృశః
ఇత్యేవం పరిచింత్యమాస్మ సహసా గర్వాంధకారం గమో
దుగ్ధాబ్ధే భవతా సమో విజయతే ఢిల్లీధరావల్లభః॥ ర. గం. ప్రతీపప్రకరణము

౪ శ్లో॥ అనుకూలభావ మథవా పరాఙ్ముఖత్వం స్వహితనరలోకే
అన్యోన్యవిహితమంత్రౌ విధిదిల్లీవల్లభౌ వహతః॥ ర. గం. సహోక్తిప్రకరణము

౫. గ॥ మూర్తిమతేవ నవాబాసఫఖానస్య ప్రసాదేన ద్విజకులసేవాహేవాకినా
జ్ఞానాకారేణ మాథురకులసముద్రేందునా రాయముకుందేన నాదిష్టేన సా
ర్వభౌమ శ్రీశాహజహాం ప్రసాదాధిగతపండితరాజపదవీవిరాజితేన తైలింగకు
లావతంసేన పండిత జగన్నాథేనాసఫవిలాసాఖ్యేయ మాఖ్యాయికా నిరమా
యత. ఆసఫవిలాసపీఠిక.

౬ శ్లో॥ శ్యామం యజ్ఞోపవీతం తవకిమితి మషీసంగమా త్పుత్రజాతః
సోయం శీతాంశుకన్యాపయసి కథమహో ఉజ్జ్వలం కజ్జలాక్తం
వ్యాకుర్వన్నుత్తరం స్తే క్షితిరమణ రిపుశ్రోణిభృత్ప్రేక్షలాక్షీ
లక్షాక్షీణాశ్రుధారాసముదితసరితాం సర్వతస్సంగమేన॥ ఉత్తరప్రకరణము

౭ శ్లో॥ భూమీనాథశహాబుదీన భవతస్తుల్యో గుణానాం గణై
రేతద్భూత భవత్ప్రపంచవిషయే నాస్తీతి కిం బ్రూమహే
ధాతా నూతనకారణైర్యది పునస్సృష్టిం నవాం భావయే
న్నస్యాదేవ తథాపి తావకతులాలేశం కథానో నరః॥ అసమప్రకరణము.

పై సంస్కృతమునకుఁ దెలుఁగు

౧ మ॥ అమరారామమునుండి క్రిందఁబడఁగా నత్యుగ్ర ఝంఝూహతి
ద్రుమరాజంబులు సంతసింతురు జనుల్ తోరంబుగా; నైన లా
భ మదేమీ యకటా! వివేకవికలత్వం బొందునవ్వానిచే
త్కను ఢిల్లీనరనాథచంద్రుఁ డెలమిన్ జైవాతృకుండయ్యెఁ గాన్॥

౨ శా॥ పాలింపం గదరా ధరావలయమున్ భానూ! నినుం జేసె న
న్నాళీకాసనుఁ డేత్తు నిర్దయతఁ జండత్వోగ్రరజ్వాల; ను
ద్వేలాటోపత రక్తనేత్రుఁ డగుచుం ఢిల్లీశుమావల్లభుం
డాలంపుండమి నైలుడేలు నను టీవాలింప వేమో కటా॥

౩ శా॥ మాహాత్మ్యంబున కెల్ల; లోఁతునకు ధామంబున్, బిన్నరత్నసం
దోహంబంతకు; మాన్యగుండు జగమందుం గల్గునే యన్యుఁ డం
చాహంకేయుచు దర్పదాంధుఁ డవు గాకో క్షీరవారాశి; ఢి
ల్లీహాంపీరవతంస మాన్నట భవల్లీలన్ బ్రిధిల్లెడున్॥

౪ క॥ ఢిల్లీవల్లభుఁడును విధి। యొల్లపు మనోర్థ్యస్య మతి విహితమంత్రిత వ

ద్విల్లామ సుముఖాన్ విముఖాన్ । యల్లోకములయొద్ద వహించు కీర్తిగా నూహన్

౨౧ గ॥ మూర్తిమంతంబగు నవాభాసపు భావమా ప్రసాదంబు వారజనువాఁడు, ద్వి
జనులసేవాసేవావాక్యావిష్కారియుండు, మాధురమలసముద్రుండు, రాయ
ముకుందుం డానతియ, సార్వభౌమశ్రీశహాజహాంప్రసాదాధిగతపండితరా
జపదవీవిరాజితుండు త్రైలింగకులావతంసుండునగు పండితజగన్నాథు
చే నాసఫవిలాసాఖ్య మాయాఖ్యాయిక నిర్మింపఁబడెను.

౨౨ ఉ॥ జన్నక మేల నల్లవడెఁ జాలి? వసీయుటి; నేడు గద్దె జెం
తక్కులకన్నె తోయముఁ; దజ్జలమం దటుకజ్జలాప్తి నీ
వృన్నిరనూరనీనరపాలకప్రభుతాగ్రపాంగనావివా
ల్గున్నలఁ గాఁ జూసీరు పెనుగాలువలై ప్రవహించి కూడుటన్॥

౨౩ శా॥ ఖ్యాతాత్మా! శహాజహా! అగసంహారంబునన్ బోలని
స్నేహమ్మాగధప్రపంచమున నేఁ డెందెందు వాక్ప్రవ్యనే
లా! తా నూతనకారణంబుల నవంశాప్తిన్ భావించినన్
ధాళ్యం బప్పుడు పైత ముందఁడు సుమీ త్వత్కృత్యులక్ష్యౌదన్యం బటన్॥

॥నూరుద్దీన్ మహమ్మదుజహాంగీర్॥, ॥శహాబుద్దీన్ మహమ్మదుషా జహాన్॥, అ
నునవి వరుసగా జహాంగీరునకును షాజహానునకును బూర్ణనామములు. ప్రస్తుతము దాహ
రించుటకు దొరకలేదుగాని పండితరాజు షాజహానునకుం బెద్దకుమారుఁడగు దారాషు
కోహునకు జగదాభరణమను చిన్నకావ్యమొకటి రచియించియున్నాఁడు. ఈగ్రంథ
మును గూడఁగలిగినచో పూర్వోక్తాసఫవిలాసగద్యపద్యములలో నీయంశము
నాలోచించినపక్షమునఁ బండితరాజు జహాంగీరుషాజహానుదారా లనుమువ్వురు
పాత్రుఁగఁ వారి యిచ్చలకుఁ బాత్రుఁడయినట్లు కనుపట్టునుగదా !

షాజహాను తనతండ్రి చనిపోయినతరువాత ననఁగాఁ గ్రీ॥శ॥ ౧౬౨౮ సం॥ సిం
హాసనమునకు వచ్చినవాఁడగుటచే, జహాంగీరును గూడ నెఱిఁగియున్నట్లు కనఁబడు నీ
పండితుఁ డంతకు మును పదునెనిమిదియేండ్లక్రిందట నయిన నక్కడఁజేరియున్నట్లు మన
ము దలంపవలెను. తదాస్థానమునఁ బండితుఁడుగాఁ జేరినప్పటికిఁ బండితరాజునకుఁ గ
నీసము ౩౦ వ యేండ్లప్రాయమయిన నుండకపోదుగాన షాజహాను సింహాసనమునకు వ
చ్చినప్పటికే యీకవికింజుమారు ౪౦ వ సంవత్సరముల వయస్సుండవచ్చును . షాజ

హాను రాజ్యము చేసినది ౩౦ ది సంవత్సరములు. ఆకాలమంతయు నీయన తదాస్థానమునం
దుండి, యౌరంగజేబు (షాజహానుని తృతీయపుత్రుఁడు) తనతండ్రిని చెఱపెట్టిన కాలము
ననో యన్నదారాను సంహరించిన కాలముననో తన్నాదరించుచుండుప్రభువు లేక
పోవుటచేత వార్ధకమున మధురయందు గోవింద సన్నిధానమున దినములు వెళ్ళఁబుచ్చి
యుండును. రసగంగాధరము చేసిన కాలము షాజహానుని ప్రభుత్వమధ్యమునందలిదే కా
వచ్చును. కావునఁ దద్గ్రంథముకంటెఁ బూర్వపుదియగు గంగాలహరి రచియించునప్పు
టికిఁ బండితరాజు ముసలి యయి యుండఁడుగాని "ముగిసెఁ బాల్యము మృత్యువు మొ
గిసె" నను నర్థమిచ్చు శ్లోకమును బట్టి చూడఁగాఁ "గాత్యంతు మరణాత్మకి" యను
వచనము ననుసరించి యవసానమునకు నతఁడు వారణాసిఁ బ్రవేశించి యుండునేమో యను
సయుఁ దోఁచుచున్నది. పండితరాజు జహాంగీరునికడపటి కాలమునఁ దదాస్థానమునఁ జే
రియుండునను కొన్నను దత్పుత్రుఁడగు షాజహానురాజ్యాంతమునప్పటి కాయన యెనుబది
వసఁది సమీపించి యుండవలసివచ్చును. ఇట్టిస్థితిలో షాజహాను పితామహుఁడగు నక్బ
రు చక్రవర్తికడ నీయన పండితుఁడుగా నుండెననుమాట యెట్లు పొసఁగును? భామి.శా.
౬౪ శ్లోకమునందు "దిల్లీవల్లభపాణిపల్లవతలే నీతం నవీనం వయః" యని తన యౌవనప్రా
యమును దిల్లీశ్వరుని కిచ్చినట్లు కంఠోక్తిగా జెప్పుచున్నాఁడు. ఈదిల్లీశ్వరుఁడక్బరుచక్రవ
ర్తియేయై యతనిపాణియందే పరిపూర్ణసకలశాస్త్రపాండిత్యాశయము సంపాదనానంతర
స్త్రీయనవీనప్రాయం బీయనచేత నీత మయిన పక్షమునందు నక్బరుమీఁదఁ బండితరాజు
చెప్పిన శ్లోక మొక్కటియైన లేక పోవుటయు షాజహాను మీఁదఁ జెప్పిన వనేకము
లుండుటయుఁ గాక నీకడపటిచక్రవర్తిచేతనే యతనికిఁ బండితరాజబిరుద మీయఁబ
డుటయు నెట్లు సంభవించును? పూర్వోక్తప్రకారమున ముత్తరములచక్రవర్తి సంఖ్య
అమీఁదనే కాక షాజహానుకేలాగుననో సంబంధముగలసివాఁడగు నాసఫ్ఖానుమీఁ
దఁగూడ నొకయాఖ్యాయిక పండితరాజు రచియించినట్లు చదివియుంటిమిగదా! అక్బ
రుకాలమున నీపండితుఁడున్నయెడల నాయన వర్ణన మీయన చేయకుండుట సర్వథా య
సంభవము. కాఁబట్టి రసగంగాధరమునందుండి పైనుదాహరించిన ౧,౨ ౩,౪, శ్లోకముల
లోఁ జెప్పఁబడిన దిల్లీవల్లభుఁడు నిశ్చయముగా షాజహానేకాని వేఱొకరు కారు. త
త్కారణముచేఁ బండిత జగన్నాథునిమహోచ్ఛ్రయదశ క్రీ.శ ౧౬౨౦ మొదలుకొని
౧౬౬౦ సం॥ నడుమ నైయుండవచ్చును.

జగన్నాథపండితుని తండ్రిగారిపేరు పేరుభట్టనియుఁ దల్లిపేరు లక్ష్మియనియు నీయన తెలుఁగునాఁటివాఁడనియు సకలశాస్త్రపారంగుఁడగు జనకునియొద్దనే విద్యల న్నియు నభ్యసించెననియు నీ క్రిందిశ్లోకముల వలనఁ దెలియవచ్చెడును.

౧ శ్లో॥ తైలింగాన్వయ మంగళాలయమహాలక్ష్మీదయాలాలితః
శ్రీమత్పేరమభట్టసూను రనిశం విద్వల్లలాటంతపః
సంతుష్టః కమఠాధిపస్య కవితా మాకర్ణ్య తద్వర్ణనం
శ్రీమత్పండితరాజపండితజగన్నాథో వ్యధాసీదిదమ్ ॥ ప్రాణాభరణము ౫౨

౨ శ్లో॥ పాషాణాదపి పీయూషం స్యందతే యస్య లీలయా
తం వందే పేరుభట్టాఖ్యం లక్ష్మీకాంతం మహాగురుమ్॥ ర. గం. పీఠిక.

౩ శ్లో॥ శ్రీమజ్జ్ఞానేంద్రభిక్షో రధిగతసకలబ్రహ్మవిద్యాప్రపంచః
కాణాదీ రాక్షపాదీ రపి గహనగిరో యో మహేంద్రా దవేదీత్
దేవాదేవాధ్యగీష్ట స్మరహరనగరే శాసనం జైమినీయం
శేషాంకప్రాప్తశేషామలభణితి రభూత్సర్వవిద్యాధరో యః॥ ర. గం. పీఠిక

పీఠికఁ దెలుఁగు.

౧ మ॥ శ్రితలక్ష్మీకరుణోపలాలితుఁడుఁ బేరంభట్టసూనుండుఁ బం
డితరాజాంకనుఁడుం ద్రిలింగకులుఁడున్ విద్వల్లలాటంతపుం
డతితుష్టి న్వాని కామరూపవిభుకావ్యంబౌ కవిత్వంబుఁ, గ
ర్ణ్యలి వర్ణించుమఁ జేసెఁ బండితజగన్నాథుండు దానీకృతిన్ ॥

౨ క॥ పాషాణమునుండియుఁ బీ । యూషము స్రవియించు నేబుధోత్తములీలన్,
భూషించు మనాలక్ష్మీ । యోషావిభుఁ బేరుభట్టు నొజ్జను దెలుతున్ ॥

౩ మ॥ గ్రహియించెన్ నుతబ్రహ్మవిద్య విమలజ్ఞానేంద్రయోగీంద్రుచే,
గహనంబైన కణాదగౌతములవాక్యంబుల్ మహేంద్రార్యుచే,
మిహికాశీపురి ఖండదేవువలనన్ మీమాంస, శేషాంకుచే
నహిరాడ్భాష్యముఁ; బేరుభట్టఖిలవిద్యాశాలి సామాన్యుఁడే ॥

మఱియు జగన్నాథపండితుఁడు రాజమహేంద్రవరమండల నివాసి యని తద్వంశ్యుఁడగు నొక కాశీపండితుఁడు వ్రాసియున్నాఁడు. పండితరాజుతండ్రి పేరుభట్టు గదా! అన్యదేశీయున కట్టిపేరు సాధారణముగా నుండ నేరదు. కాఁబట్టి యా కాశీపండితుఁడు వ్రాసినమాట నిజమే కావచ్చును. జగన్నాథపండిత విరచితములయిన గ్రంథములనుగుఱించి కూడఁ గొంచెము వివరించి యీపీఠిక ముగించుచున్నాను.

ఈయన గంగను, యమునను, లక్ష్మిని, విష్ణువును, సూర్యుని స్తోత్రము చేయుచు వరుసగా, ౫౩, ౧౦, ౪౧, ౬౦, ౩౦ శ్లోకములుగల పీయూషలహరి, యమృతలహరి, లక్ష్మీలహరి, కరుణాలహరి, సుధాలహరియని పంచలహరులను రచియించినాఁడు. వీనిలోఁ బీయూషలహరిని గంగాలహరియని సాధారణముగా వ్యవహరింతురు. సుధాలహరి యనునది మయూరకవిరచిత సూర్యశతకమువలె స్రగ్ధరావృత్తములు గలిగి యున్నది.

రసగంగాధరము. ఇది యొకయలంకారశాస్త్రము. జగన్నాథపండితుఁడు రచియించినగ్రంథములం దన్నిట నిది యుత్తమము. సరస సాహిత్యసంపాదనాభిలాషులకిది యవశ్యపఠనీయము. మనీషులు దీనిని గవి కల్పకమని సన్నుతింతురు.

మనోరమాకుచమర్దన. ఇది భట్టోజిదీక్షితుఁడు సిద్ధాంతకౌముదికిఁ జేసిన మనోరమ యనువ్యాఖ్యమీఁద ఖండనగ్రంథము.

అశ్వధాటి. ఇది తనమనుమనిప్రార్థనమునఁ గవి రచియించిన క్రిందిశ్లోకమువలనఁ దెలియవచ్చుచున్నది. శ్లో॥ రామనామ్నః స్వపౌత్రస్య కామనాపూరణోత్సుకః । అశ్వధాటీం జగన్నాథో విశ్వహృద్యా మకిరచత్ ॥ ఇది యమకప్రధానము లగు ౨౫ శ్లోకములు గల బహుదేవతాస్తవగ్రంథము అశ్వధాటీవృత్తములనుబట్టి దీనికా పేరు పెట్టఁబడినది.

ప్రాణాభరణము. ఇది కామరూపదేశాధీశ్వరుఁ డైన ప్రాణనారాయణుని పరాక్రమాదులను వర్ణించుచు రచియించిన చిన్నగ్రంథము ఇందలిశ్లోకమొకటి యీజాబిలోఁ దెలుఁగుపద్యముతోఁ గూడ నీపీఠికలోనే వ్రాయఁబడియున్నది. అది చదివిచూడఁగా నీగ్రంథముఁ గామరూపాధిపునికవిత్వమున కలరి పండితరాజు రచియించినట్లు గోచరించెడును. ఈగ్రంథమందలి మొదలిశ్లోకము భారవిలాసమందలి ౪౨ శ్లోకము నొక్కటిగానున్నది.

జగదాభరణము. ఇది షాజహాను జ్యేష్ఠపుత్రుఁ డగుదారాసుకోను వర్ణించుచుఁ గవి రచియించినది. దారా సంస్కృతభాషాపోషకుఁ డగుట సుప్రసిద్ధము.

ఆసఫవిలాసము. ఇది కేవలగద్యకావ్యము. కవి దీని నాసఫఖానను నబాబునుగూర్చిరచియించినాఁడు. ఈసంగతి స్పష్టపఱుచునొక వాక్యము తద్గ్రంథపీఠికలోని దని యింతకుఁబూర్వ మీపీఠికలోనే యుదాహరింపఁబడియున్నది.

భామినీవిలాసము. ఇది భర్తృహరివిరచితమైన సుభాషితరత్నావళివంటిది. ఇందు నానారసప్రధానములయిన మనోజ్ఞశ్లోకములు గలవు. జగన్నాథపండితుఁడు తన రసగంగాధరములో లక్ష్యములుగా నుదాహరించుకొనుటకీగ్రంథము రచియించినాఁడనియు, గంగాలహరిప్రముఖనిజగ్రంథములలో దొరకనిలక్ష్యముల నిందుండి గ్రహించుచు వచ్చెనియుఁ జెప్పుదురు. రచనాకారణము సెవరేమి చెప్పినను గ్రంథముమాత్రము

సరసమైనది ఇందలి శ్లోకము లలంకారాదులకు లక్ష్యములుగావున వీనిని జదువుటవలనఁ దత్తద్విషయములు స్ఫురణకు వచ్చుచుండును.

ఇదిగాక చిత్రమీమాంసాఖండనము మొదలుగాఁగలబహుగ్రంథము లీపండితరాజు రచియించెనని చెప్పుదురు. వసుమతీపరిణయము రతిమన్మథము నను రెండు నాటకములు గలవు వానినిరచియించిన కవి జగన్నాథుఁడని యందున్నదిగాని యాజగన్నాథుఁ డీజగన్నాథుఁడు గాఁడని నిశ్చయముగాఁ దలంపవచ్చును. తన్నాటక ప్రస్తావనలయందుఁ గవి తండ్రిపేరు బాలకృష్ణుఁడని యుండుటయేగాక విశేషించి వసుమతీపరిణయమందుఁ దన్నాటకమప్పుడు రాజ్యముచేయుచున్న పీష్వాబాలాజీబాజీరాయనియాజ్ఞచొప్పున రచియించినట్లు చెప్పఁబడినది. ఇందువలన నీనాటకద్వయకర్తయగు జగన్నాథుఁడు బాలాజీ బాజీరాయని కాలమందనఁగా 18 వ శతాబ్దము నడుమ నున్నవాఁడని తేలుచున్నది. భామినీవిలాసకర్త 17 వ శతాబ్దము నడిమివాఁడనియు నతని తండ్రిపేరు పేరుభట్టనియుఁ బూర్వమే తెలుపఁబడెను గదా!

భామినీవిలాసమందలి కతిపయపద్యములవలన జగన్నాథ పండితుఁ డాత్మస్తుతిపరాయణుఁడని స్థూలదృష్టిని దోఁచునుగాని సూక్ష్మదృష్టి నాలోచించినచో సర్వశాస్త్రపారంగత ప్రజ్ఞగల యవ్విద్వాంసునకట్టి యుత్కర్ష మతిశయోక్తిగాదని తోఁచనే స్ఫురియింపకపోదు పండితరాజు తనకవనమందుఁ బ్రసాదము సాధారణగుణమని యాక్రింది వాక్యమువలనఁ జెప్పియున్నాఁడు. " శ్రవణమాత్రే వాక్యార్థం కరతలబదరమివ నివేదయంతీ ఘటనా ప్రసాదస్య. అయంచ సర్వసాధారణో గుణః, ఉదాహరణాన్యత్ర ప్రాయశో మదీయాని సర్వాణి పద్యాని. ,, ర. గం - ఆననము ౧. ఇట్టికవనమును సరిఁగఁ దెలిఁగించుట యశక్యమే యయినను మనీషులు గుణగ్రాహులను నమ్మకతో నేనీ ప్రయత్నమును జేసినాఁడను జగన్నాథపండితుని గురించి కొంతవివరముగా వ్రాయుటకై నాకు, ఎల్, ఆర్, వైద్యులవారు ౧౮౮౭ సం॥ ప్రకటించిన సంస్కృత భామినీవిలాసములోని యాంగ్లోపీఠిక విశేషసాహాయ్యము చేసినందునఁ దత్పండితులకు నేను మిగులఁ గృతజ్ఞుఁడనగుచున్నాను.

ఎన్నఁడో నాయొద్ద నేర్చుకొన్న కొంచెపాటి తెలుఁగునకై సదా నాయెడల గురుభావము వహించి యీగ్రంథము ముద్రణభృతి గయికొనకయే యచ్చొత్తించిన దేశోపకారి పత్రికాధిపతి సత్తిరాజు సీతారామయ ప్రధానునిఁ బరమేశ్వరుఁ డాయురారోగ్యాది సంపన్నునిఁ జేయుఁగాక యని కోరుచున్నాఁడను.

రాజమహేంద్రనరము.
1902 సం॥ డిసెంబరు.

వడ్డాదిసుబ్బారాయఁడు.

అవతారిక.

సతీస్మృతి యనఁగాఁ బతివ్రతను గూర్చిన స్మరణము. వేణీసంహారాద్యాంధ్ర గ్రంథకర్త యయిన వడ్డాది సుబ్బారాయకవి తనభార్య యగు నన్నపూర్ణాసతిచరమకాలమునఁ దజ్ఞాపకముగా దీనిని రచియించినాఁడు. పండితరాయఁడనుబిరుదునామముతోఁ బూర్వము షాజహా నను డిల్లీచక్రవర్తి యాస్థానమున విద్వాంసుఁడుగా నుండిన జగన్నాథకవి సంస్కృతమున రచియించినభామినీవిలాసమనుచతుర్విలాసగర్భిత మయిన గ్రంథముఁ దానాంధ్రీకరించినందునఁ దద్గ్రంథమందలి తృతీయముకరుణావిలాసము జగన్నాథపండితుని ధర్మపత్నియగుకామేశ్వరి మరణమును స్మరింపఁ జేయునది యగుటచేత విషయసాదృశ్యమును బట్టి కవిచే నీగ్రంథము భామినీవిలాసకరుణావిలాసమున కనుబంధము కావింపఁబడినది. ఇందు మొదటినుండి నలుబదియేడు పద్యములు కేవలము కవి విలాపమును దెలుపునవి యయినను దత్తదవస్థాభేదమును బట్టి యవి ప్రథమ ద్వితీయ తృతీయ తురీయ విలాసములని నాలుగు భాగములు చేయఁబడియున్నవి.

భార్య లంకణములు చేయుచున్న పిడుగు సమాచారము దెలుపు నొకయుత్తరము నరసాపురము సమీపమున వసిష్ఠాతీరమందొకపల్లెయయిన కలగముపూడి పోలవరప్పానుతన యత్తవారియూరనుండి రాఁగాఁ దత్క్షణమే కవి యచ్చటికిఁబోయి; నాఁటికే దులంకణములయితన్నానవాలు పట్టుపాటి తెలివి యయినను లేక సంధిచే నేమేమో కలవరించుచున్న ప్రియురాలిని జూచి, యింక జీవింప దనునధైర్యముతో, నామె సప్రాణయయియుండఁగా శోకించుట ప్రథమభాగమును, మృతసతికి దహనసంస్కార మాదిన మునసే జరిగినను సంచయనకర్మనిమిత్తము తల్పోలవరగ్రామమునఁ గవి మఱినాలుగు దినము లాఁగవలసి వచ్చినందునఁ బ్రేతోత్క్రమణానంతర మాయూర దారను జరిగించినకర్మములను నామెవిలాసాదులను దలంచుకొని దుఃఖించుట ద్వితీయభాగమును, తద్గ్రామము నుండి రాజమహేంద్రవరమువచ్చి నిజగృహమున మృతసతీప్రతిచ్ఛంద దర్శనాదులవలన మనోవైకల్యముగలిగి బహువిధముల విలపించుట తృతీయభాగమును, స్త్రీదక్షతలేమి మొదలుగాఁగల పలుకారణములవలన రాజమహేంద్రవరమున జరపవలను ష

డక, కవి తనకుమారుని (తృతీయకళత్రసంజాతుని) మాతామహస్థానమయి నలువదిరెండు మయిళ్ళదూరమున నేలూరికాలువదరినున్న సుప్రసిద్ధమగు సుంకటూరుగ్రామమునకు బోయి నిజజాయ కక్కడఁ బారలౌకికక్రియలు నిర్వర్తించుచు నార్తిఁబొందుట చతుర్థ భాగమును దెలియఁజేయుచున్నది.

తురీయకళత్రవియోగము ప్రాప్తమయినప్పుడనఁగా నైదేండ్లక్రిందటి దుర్ముఖిసంవత్సరశ్రావణమాసమున నీయన్నపూర్ణాసతియక్కగారగు సుబ్బలక్ష్మియను కళత్రము కాలము చేసినప్పుడామెను స్మరించుచు నేకవిసతీస్మృతియనుపేరిటఁ గొన్నిపద్యములువ్రాసి యందు ద్వితీయకళత్రములపద్యములుకూడఁ జేర్చి యచ్చొత్తించెను కాని దీనింబోలెనది కరుణ విలాసానుబంధమని చెప్పఁబడలేదు. ఈకవి భామినీ విలాసము నప్పటికే కొంతవఱకుఁ దెలిగించియుండెను అయినను కరుణవిలాసములోని విషయమిట్టిదని నాఁటికిఁ జూచియుండలేదు. ఇటీవల నయ్యంశము దెలియ నయినంతన బూర్వకాలమునఁగూడఁ గళత్రవియోగసమయమునఁ గవులిట్టిగ్రంథరచనసేయు నాచారము గలదని సూచించుట కిదిదాని కనుబంధమొనర్చినాఁడు. ఇయ్యనుబంధగ్రంథమునందలి పద్యములలోని భావములు గొన్నిచోట్ల గూఢములుగానున్నవి. పవిత్రమయినచరిత్రము గలిగి బహిఃప్రాణమయినభార్య పరలోకమునకేగినప్పుడు కవియగుభర్త యామెపేరు శాశ్వతము గావించుటకుఁ జేయవలసిన దింతకన్న వేఱుకార్యము లేదు.

వసురాయకవి మున్నొకసారి తురీయకళత్ర వియోగ సాగరమందీఁదులాడుచుఁ బరామర్శించుచు నొక మిత్రుఁడు వ్రాసి ప్రకటించుటకు నాయొద్దకుఁ బంపిన పద్యమొకటి యీక్రిందఁ బొందుపఱుచుచున్నాను

చం॥ వరకవితాలతాంగి ననవద్యమతిన్ గవగూడి రేవగల్
చిరతరసౌఖ్యకీర్తులను జెందుచుఁ దమ్మొక రీతిఁ జూపనీ ।
సురుచిరగాత్రలండఱిది చూచి సహింపఁగలేక గాదిదు ।
ర్భరతరచింతలోఁ దడఁబాసిరి మిమ్ములనట్లు మిత్రమా ॥

ఏలూరు.
ది 10 ఫిబ్రేవరు 1903. } సగ్గురాజు సీతారామయ్య

శుభమస్తు.

భామినీవిలాసము.

ఇష్టదేవతాప్రశంసనాదికము.

క॥ శ్రీకళ్యాణగుణాకరు । లోకైకాధారు సకలలోకారాధ్యున్ ।
శోకహరుం గరుణామయుఁ । బ్రాకటకైవల్యదుం బరాత్పరుఁ గొలుతున్ ॥ ౧.
క॥ వినయవివేకాదుల భూ । జనులమది నాటుకావ్యసంతతి గలిగిం ।
పను నిర్మితంబు లగుచే । తనవిద్యాయంత్రములను దలఁతు సుకవులన్ ॥ ౨.
క॥ పండితరాజు జగన్నా । థుం డమరోక్తుల రచించెఁ దొల్లిట డిల్లీ ।
శుం డైనషాజహానుని । నిండుసభం బొలిచి భామినీవిలసనమున్ ॥ ౩.
రాజమహేంద్రాఖ్యపురీ । ప్రాజితబోధాభ్యసనకళాశాలఁ దెలుం ।
గోజ వసురాయఁ డాకృతి । రాజము నాంధ్రీకరించు రసికుల కెక్కన్ ॥ ౪.

భామినీవిలాసము—ప్రాస్తావికవిలాసము. I

॥ శ్రీమత్సాహిత్యపటిమ । సీమను సారస్వతోరుసింధుమథనజన్ ।
మామకమృదుకవితాసుధ । నీమహిలోఁ గ్రోలువారి కొసఁగు సుఖంబుల్ ॥ ౧
చ॥ మదమలినార్ద్రగండగజమండలి యుండదు దిగంతమందు; లోఁ ।
గదిరెడు జాలి హస్తినులఁ గన్న; మృగంబు లతుల్యకక్ష్యముల్ ।
గద; యిపు డీజగంబున నిఁకన్ స్వకఠోరనఖాగ్రపాండితిన్ ।
విదితముగా మృగాధిపుఁడు వేనిపయిం బ్రకటీకరించెడున్ ? ॥ ౨.
ఉ. మానససారసాకరముమధ్యమునన్ జలజస్థలస్థమా ।
లీనుత సౌరభాంబువుల లీలగఁ గాలము వెళ్ళఁబుచ్చునీ ।
౧ మానితపున్మరాళ మిట మండుకమండలసంకులోదకం ।
బైనసపంకపల్వలమునం దెటు నిల్వఁగ నేర్చుఁ జెప్పుమా ॥
ఉ॥ చూడఁ జకోరు లేఁకరినచూపులఁ దూరుపువైపు, గల్వలు ।
న్వేడుచు నుండ మానమును, విల్గాను చుండ మరుండు, నూడనిం ।
బాడఁగఁ జూచుచుండ నభిమానవతీజనమాన మిట్టిదోఁ, ।
గూడునె ధాత చందురునకున్ ఘటియింప ఘనావరోధమున్ ? ॥
చ॥ తొరగడునీమరందమును ద్రుప్పలు దుల్లఁగ నెప్ప డానుచున్, ।

స్ఫురదరవిందమా! దరిని సొంపుగఁ దుష్టద లేము పొడచూం!;|
బరమహితుం డనంగఁ బవమానుఁడె సు స్మితకోర్కి లేక నీ|
బరిమళముల్ నిరంతరముఁ బర్వఁగఁ జేసెను సర్వదిక్కులన్॥ ౫

క॥ ఏ లెంచెను దైవికముగ | నీతుష్టద యుటుకు నవ్వేఁ కుటజంబా;|
బాతిగ మకరందము గల | వాతామరపూలు దీని నాదలఁ బూనన్॥ ౬

తే,గీ॥ తేఁటికూటువతో నొందు దీయమావి | మోక విలసిల్లునందాఁక కోకిలంబ!|
వెడలఁ బుచ్చుము నీ వెటో, విరస మైన | వాసరము లివి, కాననాభ్యంతరమున॥ ౭

క॥ బకము లవివేకములు; దలఁ | పకు నీ కవి సలుపుపరిభవము లిల శైవా|
లృకములు గావుతఁ గమలిని! | మకరందసుధారసైకమాత్రికము లళుల్॥ ౮

తే,గీ॥ అయ్యయో! నేను గడునీచమైతి ననుచుఁ | గూపమా! యెప్పుడును నీవు గుందఁబోకు!
సరసహృదయంబ వగుదును బరులగుణము | లెల్లకాలము నీవు గ్రహింతు గాదె?

క॥ విరివిగ మకరందము గల | విరిదమ్మిని వాసరములు వెడలించినబం|
భర మిప్పుడు కటకట! యి | క్కురణిని గుటజంబునందుఁ గడపున్ దినముల్?॥

క॥ హరిచందనమా! యెవ్వని | గిరలకు గోచరము లావకీనమహిమ? యీ|
గరళంబు గ్రోయుచిలువలఁ | బరిమళములు బుగులుకొలిపి భరియించుపుగా॥ ౧

క॥ పాటీరమ! లావకపరి | పాటిని బాటింపఁ గలదె పాటవ మొరునం|
దోటిల్ల కొరయునరులకుఁ | బాటు మఱచి పిండి వయ్యఁ బరిమళ మీవే?॥ ౧౨

ఆ,వె॥ పాలు నీరు నేఱుపఱుచుటలోన రా | యంచ! నీవె యాలసించితేని|
లోకమందు నెవ్వఁడో కులవ్రత మింకఁ | బాలనంబు సేయువాఁడు నేఁడు?॥ ౧౩

ఆ,వె॥ పైకి గత్తివాతిపగిది, వెనుదాఁచుఁ | బాములట్లు కూరిరభంగిఁ దోఁచి,|
లోన గోస్తనీసమానులై వఱలెడు | వారుఁ గొంద ఱుందురు వసుధయందు॥ ౧౪

ఉ॥ పానము సేయఁ జెప్పడు భవన్మకరందరసంబు స్వేచ్ఛమై|
గానము సేయుఁగాక గమకంబుగఁ జెంగటఁ జంచరీకముల్|
నీనిరవద్యసౌరభము నిచ్చలు సర్వదిగంతరంబులన్|
మానితభంగి నింపఁ బవమానుఁడె సుమ్ము ప్రవీణుఁ డబ్జమా!॥ ౧౫

ఉ॥ వేసఁగివేఁడి కొల్లుబలువెట్టను నే వఱుపట్లుగొన్న, సా|
యాసపిపాసులధ్వగుల కాదరు విం దెవ రంచు నెప్డు, లో|
గాసిలు చుంటఁ జేసి, తనుకార్శ్యము నొందెడుదారి చెర్వదే|
వాసికి నెక్కుజీవనము; వార్ధులఁబట్టు వ దేల గాల్పనా?॥ ౧౬

॥ కాలకాల మెంచు నెల్లఫలుంగుల్ దిని సేగును, దీయమావి మో।
గ్గలగమి తామ్రతామ్రముచు గండుటళుల్ వెస మూఁగు, నీవు కో।
యిలఁగఁ ॥ గొలంక! యిం తవరిఁ జేరు ని దింతన తీఱుఁగా కయో।
కలుకు మునుం గదా మనసు, గాంచిన నీయతిదీనమానమున్॥ ౧౭.

కం॥ తుమ్మెదవలె సౌరభలో। భమ్మున నిముఁ జేరె ననుచు భావింపకు మీ।
తెమ్మెరను లోకహితముగఁ। దమ్మీ! యితఁ డర్థియగు నుదారుం డయ్యెన్॥ ౧౮.
మానముఁ బూనకు మాలతి! । మానుగ గుంజితము సలుపుమధుకరము నెడన్; ।
దానకళాగురువులు సం। తానతరువు లెల్ల దీనిఁ దమలెలఁ జాల్చెన్॥ ౧౯.

ఆ॥వె॥ సకలగుణము లున్న, సాధుసేవ్యత లేక । పోయె. నేద్విజిహ్వములకలమున,
వానిని స్పృహింతు, పాటీర! తావకా। స్మత్య మహహ! యేమనంగ వచ్చు?॥ ౨౦.

కం॥ । గహనము సకలము వెదకెను; । బహువిధముల భ్రమరకు లన్ని పరికించె; నో హో!।
సహకార! యెక్కడను మధు। లిహము భవత్సమము గాంచ లే దీజగతిన్॥ ౨౧.
కలపూలతావి, దనకడఁ । దలపెట్టఁగ రాని దేవతరుకుసుమముపై ।
నిలిపి పద మొండు విరి పొం। తల పోఁ దలపోయ వేని, ధన్యుఁడవె యళీ॥ ౨౨.

కం॥ పావనివి వింధ్యసంభవ। వాహిని! యిపు డుచ్చున్న నుచితమె యిది? లో।
భావించి చూడు మెన్నగ। నీవీధులకలుషజలము లీవు గ్రహింతే?॥ ౨౩.

కం॥ పండులుఁ బత్రంబులుఁ, బూ। లుండున దెన్నండు లే దయో! బర్బురమా!।
ముందుల నెప్పుడు నిందుక। యుండెదు; ని న్నేమి గోరి యుపసర్పింతున్?॥ ౨౪.

కం॥ ఈ కాననమ, కోకిలమా! । యేకాకివి; కం టెమెత్త కెట్లే మనుమా;।
. కాకులివి నిర్దయంబులు। నీ కెగ్గొనరింప కుండు నిజకుల మనుచున్॥ ౨౫.

కం॥ స్ఫురితతరువిసరసుషమా । పరిహారక మఖిలజంతుబాధాకర మీ।
యరుతుహీనము, నేగోనమున। భరియించెద వెపుడు విడక పార్వతిజనకా॥ ౨౬.

కం॥ నీయొద్దకు నేతెంచిన। యీయళికి నవజ్ఞ సేయ కేనుఁగుగున్నా!।
నేయమ్మున దాన స్తవ। నీయమ్ములు కరులు, దీని నెత్తిని బూనున్॥ ౨౭.

కం॥ దేవతరుకుసుమసౌరభ। సేవం గోరికలు దీతె చెలఁగెడునళికిన్।
బూ వన్య మైనదానిని। సేవించుట కేవలంబుఁ జిట్టకము గదా॥ ౨౮.

కం॥ గాలించె నెల్ల భ్రమరకుల। నాలించెను గోకిలముల నడిగి రసాలా!।
పాలింప నీకుఁ జాలిన। దీలోకములోనఁ గాన విందిందిరముల్॥ ౨౯.

చ॥ ననరున నోయిమాలకరి! నీ వుడు కెందల మొందు నేఁగిరో।
గనుఁగొని కొంచెపాటి యుదకంబు నొసంగి యునర్చుపుష్టియా।

వనిచినమొక్క తెల్ల భువనంబును జల్లుల ముంచుమేఘ్ము సా।
ఘన మయినట్టి యథార్థముగఁ గల్గఁగఁ జేయు నశక్యమౌఁజుమీ॥ ౩౦.

ఉ॥ వెంగలి తోఁటవాఁడు? పృథివిం గలతేమ హరించిపోయె; వా।
త్యం గడుకావిరల్ గవిసె నాళల; నెండలు మెండు లయ్యె; సం।
పంగియు కీమరుస్థలి నపాయకరంబులె యన్ని; యిట్టు ల।
య్యూం గమలాసనుం డెచటనుండెనొ నిన్ననిచెం బరాహముచా!॥ ౩౧.

ఉ॥ ఏకద దానవార్భ్రిమ దనేకమిళిందము లేనికల్ భయా।
నోలలోచనత దేహాబలం బలు, మాత్తిక ప్రజల।
చేకడఁ దొర్లు చుండెడు, మృగేంద్రుఁడు దాఁ బరలోకమేఁగ, న।
వ్వాకిట నిత్తతిన్ శివ శివా! చెవి సోఁకు శివావిరావముల్॥ ౩౨

ఉ॥ మాకరి ప్రమాఁకు లన్నిటి సమానపుఁ బ్రేమను పెంచెఁగాని, ప్ర।
త్యేకమాఁ జూపఁ డీపొగడ కక్కవయక్కటికంబు; సైన ని।
ష్మాక క్రమప్రవృద్ధ మయి పూచి, నితాంతలతాంతసౌరభో।
త్సేకముచే దెస ల్వానరించె మధుపారవపూరితంబుగన్॥ ౩౩

ఉ॥ వలను మొదల్కడుం; దిటము పోఁడు, పటిష్టను తెల్లతొమ్మలున్;।
నెల వొరు లెక్కరానివుల; నీకఁగ నేలెగ డోనగాధిపా!।
పెలుకుఱుఁ బుట్టు సైన వెఱవేఁకి యొకం డెదనెంచ; నిర్ఘృణుం
డొలనెడు భుగ్నకీలల మహోగ్రకపాణహస్తరుఁ డయో॥ ౩౪.

ఉ॥ వేసఁగివేళ తీవ్రఁగువేఁడివెలుంగుల వేఁగి, దీర్ఘను।
ల్వాసరము ల్మనుట్ మదిఁ దలంచుచు నెట్టిటో నెట్ట, నెట్టకేఁ।
జేసినల్లొంటిపున్నెమునఁ జేసి కనంబడి నేఁడు? నీరదా!।
గాసిలుచాతకంబుఁ గరకంబుల మొత్తను జిత్తగింతువే?॥ ౩౫.

చ॥ దరితోని తారుచిచ్చు మిను దాఁకెడుమంటల నేర్పుటం, గటా।
తెరసినతిబయా ల్వదలి బిట్టుగ మాఁడుచుఁ జెట్టు లుండ, నీ।
సిరిగరువం బిదేటిది? వచింపుము నీలపయోద! సర్వదా।
గురిసెదు కొండకొమ్ములను కుంపల ముంచిన లాగు సోనలన్॥ ౩౬.

క॥ ఓరితెరువరి! వెఱవకు। దారి నిలని పరుసగర్జితము పెవి సోఁకన్;।
ఘోరభువనార్తిహారణ। తారణజలదాళి యులేఁదు ఘనుఁడ దపి వినవో?॥ ౩౭.

సౌరభమా జగన్నుతము; శైత్యమిఁక న్భువనోత్తరంబె పో;
కోరిన దిగ్వధూనిలయశీలన మైనను జందనద్రుమా! ।
ఘోరవిషానలార్చులను గోటరకోటిని గ్రాయుచుండు క్రూ।
రోరగముల్ భయంకరసుగోత్కర మెల్లను మ్రింగెడుం గటా॥ ౩౮.

కోరిక, మోహాటము, చెలి । కారము, గూరిమియు నేది గానము; దైనన్ ।
గోర మగు భువనతాపము । దూరము గావించు మున్నరుఁడు ఘనుఁ డౌరా॥ ౩౯.

అచ్చపుఁగొల్నఁ బుట్టు; కవిహస్తమునన్ విడిమట్టు; లచ్చికిన్ ।
బచ్చవు; నాఁచు వేల్పులమనంబులఁ దావి; మ హోగ్రనంబులం।
దాచ్ఛము లేదు; మచ్చిక ద్విజోత్తమహంసము నాదరించుమన్ ।
వచ్చిన, నింతకన్న నెఱవానికి నెక్కుడు నీవు పద్మమా॥

క॥ ప్రొద్దున కుద్ది యామణులు పొల్లెదు వేలను జాలతాలతో;
ద్దురవోవు లచ్చిదోర, నీరచరంబులతో జలంబులన్;
ద్దతనంపుసొంపు నవివేకము నీకడ రెండుఁ దోఁచు; నిం।
ద్ద పయోధి! భూషణ మొనర్తునో! దూషణముం బొనర్తునో?॥ ౪౧.

భూయామణు లేమిటి క। భ్రాయిత మీకాయ మేల? రత్నాకరుఁడా!।
వా యొంకినవారలకున్ । నీయొద్దను బచ్చిమంచినీ ళ్ళొదవవుగా॥ ౪౨.

। నీరము లిన్ని యుండఁగను నీవు తృషార్తులదప్పిదీర్పఁగా।
నేరవ యేని, యెల్లెడల నిప్పుకలం గురియించుకొంచు,ఁగా।
సారము! మందువేసఁగి నెసం జనుదే, వఱువట్లు వట్టునాఁ।
డేరిదగన్ హరింపఁ గల వించుక లోఁ బరికించి చూడుమా॥ ౪౩.

॥ కోపం బెప రాదుగదా । కూపారమ! నిన్ను నే నొకొం డనియెద; నీ।
దాపునఁ గొని ఘనుఁ డొసఁగెడు । నా శోఘుము గూడఁ బట్టి హరియింతు వయో॥ ౪౪.

తె. వేల్పుటేటిలోఁ బ్రవేశించునిన్ను మే । మూఁగఁ బోము గాని వాఁగుకాన!।
యొక్కమాట విను మయుక్త మానది ప్రవాహ । నీతరంగలీల నెగడఁ జేయ॥ ౪౫.

॥ వాసవునందనంబునను వానికి నెక్కసయాగిమ్రాఁకులన్ ।
వాసనఁ బూచి తా విడుచు ప్రావిరులన్ దెఱగంట్లు మూరుకో, ।
భాసిలు లేఁటి, నిన్ను విధివక్రతఁ గోరఁగ, లోభి వాచుఁ బు।
ష్పాసవ మీఁదు లే వహహ! యంబుజమా! నిను నేమనంగలన్ ।
విసవిసరము మెసవితి పా। । రసముల సేవించి లసమరస మూనితి నీ।
వసమౌ కలహంస! మరుమే । లిసు మంతయు సలిపితాసఁగ నీసరసునకున్॥ ౪౬.

ఉ॥ కమ్మనిపండ్లు పైననవకాయలఁ దోఁచినపూవుగుత్తులం
దు స్నిగ్ధపాటఁ బాడుచు, మనోజ్ఞత నీవు ఘటించినట్టి యా
చిన్నిరసాలశాఖ, విధిచెద్దయిని నేఁడు కృశింప, దీనిచోఁ
దిన్నన దప్పి వర్తిలినఁ, జేఁటి! త్వదన్యము నీచ ముండునే ?॥ ౪

చ॥ గరువముచేత నిత్రి! కనుగానక నీ విటు లేటిపింతువో,
సరసవిహారఖేలనము సల్పెద పీవనమందుఁ ; జూ మకో,
గురునఖరప్రభిన్నకరికుంభగళద్రుధిరాక్తమౌక్తిక
స్ఫురితము దీనిఁ గేసరికిశోరవిహారధరాగ్రసీమముల్ ॥ ౪

క॥ అఁకట నకనకపడియును । జేఁకువ లే కదురుపడినదీనమృగాళిన్ ।
పీఁకను బోఁకార్చునె కరిఁ । దాఁకి కడపు బొబ్బమెకము దా నుబ్బసఁగన్ ?॥ ౨

క॥ భిన్నకరికుంభముక్తా । చ్ఛన్నవసుంధరము, సింహసత్తము మెట్టుల్ ।
విన్నపముఁ జేసికొను మృగ । సన్నిధి, నాత్మీయశౌర్యసాహసగరిమన్ ?॥

ఉ॥ ఓరిమదాంధదృష్టి ! గజయూథప ! సంగడికాఁడ ! ఘోరకాం
తారముమధ్యమం దిట తృణంబును నిల్వక పాఱిపోర ; స్తం
బేరమబుద్ధి శౌరినఖభిన్నపృథూపలధీర మైనకం
ఠీరవశేఖరంబు శయనించిన దీగిరిగహ్వరంబునన్ ॥ ౫

క॥ గిరిగహ్వరములఁ గలధమ ! । గురుగర్వమునం జరింపకుమ ; మేల్కాంచెన్ ।
హరిశిశువు పాలకంబువు, । కరిణీపరిశోషితంబు గహ్వరి గాదే ?॥ ౬

ఉ॥ మొక్కలు పెంచువాడుకను, బుణ్యుఁడు నాటెను దోఁటవాఁడు, దా
నెక్కడ మూలగాఁ బోగడయున్ వనమందు ; న దేమొయుంగు వాఁ
డెక్కడ నుండి యా మొలక, యంటిట రెక్కాని చక్కఁబూచి పెం,
పెక్కిన కమ్మతావులను నెల్లజగంబుల ముంచె నొక్కటన్ ॥ ౧౪

శా॥ స్తోకాంతఃపరిఖేలనభ్రమితపాఠోలోలకల్లోలమా
లాకోలాహలమున్, హరిద్ద్విరదకుల్లుంఠాద్రి సంక్షోభ మం
చాకర్ణించుతిమింగిలాంగగిలనప్రౌఢాస్య మారాఘవం
బీకంధిం బాలయల్క వీడు నెడ నిం కేచోటఁ గ్రీడించెడున్ ! ॥ ౧౫

ఉ॥ కొన్నిటి నేనుఁగు ల్విఱిచెఁ ; గొన్ని నెగళ్ళకు ఛిన్న మయ్యెఁ ; ద
క్కున్నవి గ్రీష్మభానుకిరణౌఘముచే మసి యయ్యెఁ జెట్టు లి
ట్లున్నయెడఁ బోవ, మూలఁ గన నొనిది గూడ లవంగవల్లి, కా
న న్నివు డయ్యెడున్, దవమునన్ భువి దావి బువులెల్లనన్ గటా॥ ౫

ఉ॥ నాకముమాలిమానికమ వద్భుతధామము చీగిచెట్లకున్,
లోకవిరోధికిన్ శచికిఁ బండిన పున్నెపుఁ బంటవైనయో।
ప్రాకటనందనంబ! బుధవర్గము, ఖాండవరంగతాండవా।
స్తోకనటుండు నీకు శిఖి దూరము గా, విధి నెవ్వ వేఁడెదున్॥ ౫౭.
। తనతనవ్యాప్తులిం జనము దారిన నాకడనుండి, చంచుకో।
టిని బగిలించి తల్పును, బ్రడీన మొనర్చెద నూఁటినుండి నే।
శుకపోత మిట్టులు మనోమృతపానము సేయుచుండ, లో।
ఁగరితుండ సన్నిభఫణాధర ముద్ధతిఁ దూఱె దారునన్॥ ౫౮.
ఁది కరళ్ళు పెల్లెగయు, గట్టులు పొట్ట నడంగఁ, బొల్చని।
_డలిపడంతుకన్ వెడమెకంబులు డిగ్గఁ దలంతురేల? యు ।
క్క_డనె సముచ్చలచ్చటులకాండమునన్ సుడిగుండమందుఁదాఁ।
బడి, గిలు గిల్లనం దిరిగి, భద్రగజం బడు గంటె వెంటనే॥ ౫౯.
।ఁదమ! శమించి పొల్గడుచుకో; కలుకుంగడకంటిచూపులన్।
మదకరిబుద్ధి దిక్కు_లను మాటికి నేటికిఁ జిమ్మె దీవు? నె।
ల్లాదవెదుమూఁడులోకములయుంబరితాపము శాంతి పొందఁగాఁ।
జవల నవాంబు వంబుదము శబ్దము సల్పెడు ధీరధీరతన్॥ ౬౦.
చాలింపుము నీగర్జిత। మూలించిమదీయగర్భమం దోకనెల దా।
మా లిది గదలెడు మదశుం। డాలం బనునచ్చలంబునం జలధరమా॥ ౬౧.
వేదండగండకండూ। చ్ఛేదనపాండిత్యమహితసింహము, దా నా।
వేదించు నేమిఁ శౌర్యము, । మేదిని క్షుద్రంబు లైనమృగములతోడన్?। ౬౨.
। జల మమలంబు పుట్టినిలు; చాముల మోములఁ గేరు సోరు; గా।
ములదొరకేలు గీము; క్రతుభు_జ్మిరిచోరము సౌరభంబు; పే।
శలకవివాక్సుభాండమవు; సర్వధనంబవు నూనథన్వి కో।
జలజమ! నీ వయో మధుపజాలికిఁ గూర్చిన నే మనం గలన్?॥ ౬౩.
క॥ నయనములు మొగిచి లీలగ । శయనించెద వేమినిదుర? సామజవర! నీ।
కయినది పగ హరితో; ని । శ్చయముగ నిది పెరిఁగి పెరిఁగి చావై మూఁడున్।౬౪.
ఆ,వె॥ విబుధునోరనుండి వేవేగ నుడువులు । వెడల వెట్టకేని వెడలె నేని।
మరలఁబడవుసుమ్మి, మాతంగపోతంబు । వదనమున మనోజ్ఞరదము లట్లు॥ ౬౫.
శా॥ ఔదార్యంబు జగచ్ఛ్రుతం బఖిజనం బంభోనిధానంబు; నా।
నాదిత్యాశయహారి సౌరభము; శక్రారామ మావాస మో।

పరోదేవాగమ! యర్థికోట్లకిడునే, నున్నత విశేషం బొకం।
డేదాతల్ సరి నీకు? సర్వసుగుణోత్కృష్టంబ వీవేసుమీ॥ ౬౬

ఉ॥ ఏ నొకరుండఁ గాని హరియింతును నమ్మిన ప్రాణి ప్రాణముల్।
లోనెన రింత లేక? యని లుబ్ధక! చింతలఁ బొకు; పార్థివా।
స్థానములందుఁ, దీర్థములఁ, ద్వత్సమకృత్యఖలుల్ నిగూఢను।
ర్జ్ఞానసు లెంద రుందరు, నిరంతరసాధుసమాజహింసకుల్? ॥ ౬

క॥ కమ్మనిమాటల నతివిన। యమ్మున నన్మించి చెఱుతు రఁట సాధుల; నీ।
వమ్మెయివారిక మోసెక। నమ్మ! నీతెలివి రేపి కరిగెం? బుపెవిా॥

చ॥ ఇలఁ జెపుడుం జగంబునను నెంచుమనోగతి సాటిలేని దం।
చితవచనావళీరచన చెప్పఁగ నన్యము; రామకృష్ణ మా।
కృతి; భువనోత్తరంబు కృతి; యీయది యాయది నాఁగ నేల? సం।
డితులది రేది చూచినను నిక్కము వాక్కులకుం దవీయమే।

తే,గీ॥ఆపదల కగ్గ మగుచు మహానుభావుఁ। డక్కొపూర్వము నౌదార్య మాగిపంచె।
నగ్నిఁ దమను బడిరెు నల్లగలు మిగుల। బుగులుకొలిపెడుఁ గపల నబ్బురపుపలపు

క॥ భువనాభిరామగుణగౌ। రవగుంఫితబుధులరుషయు రమ్యము; దిక్కు।
ల్పవులుకొన వలచుకుంకుమ। పువుకటుతయు నతిమనోజ్ఞముగ నుండుఁగదా॥

ఉ॥ లీలగ శారదాపురములిబ్బుల దోఁచినవారిమోసిల, వి।
ద్యాలయనిగ్గ లెకకణహారులు పామరు లింత తుళ్ళిరా,।
కా లిడు నేఁట కోపట నిఁకన్, ఫణి నెత్తిని బక్షిపిల్ల, కుం।
డాలమునాదలన్ శశము, నవ్వుచు సింగముమాలి వేఁపెయున్॥

క॥ పరుషాక్షరవచనంబుల। గురుజన మదలింప, నరులు గొప్పలనంబుం।
బొరయుదురు; సాన నొరయక। నరనాథులశిరము లెక్కునా రతనంబుల్?॥౭

తే,గీ॥త్రాఁచుఁబాములఁ బూను గంధంపుమ్రాను; దీప మెప్పుడు మసిని నెత్తిని ధరించుఁ
జందమామయు నాలాగె కందుదాల్చుఁ। గొండెగాండ్రను గడచేర్చుకొంద్రు పెద్దలు॥ ౭౪.

క॥ కోరక యుండెను జగ ముప। కారంబులఁ గరముఁ దనుపుఁ గవ సజ్జనుఁ డే।
రారాధించిరి చంద్రు? ను। దారకరంబులను గలువ నతఁ డలరించున్॥ ౭౫.

క॥ కైకొని పాలనుబోలెన। నేకము లగుమేలు లొంద కేసందియ మా।
రా! కడఁగును దోరింపఁగ?। గాకోదరసోదరుండు ఖలుఁ డెబగలిన్॥ ౭౬.

శా॥ పాండిత్యం బది పోయి రేయిఁ గిరిఁ గాంతా కాష్ఠం బయ్యె నందిత్వ మె।
త్వం బుంపంబడె నష్టకష్టముల దుష్ప్రాప్తిపాత్రదంబందు, రూ।
ఢుం డై యచ్చట వాఁడు, మెల్లనుఁ జూచి, తాటోటుందనానన్ గడున్।
మెం డొడ్డంగను, నిప్పు డేమనుచు దీనిన్ వేనికిం దెల్పురున్?॥ ౪౪.

గీ॥ అనిశకాపట్యదోషంబు నరసి, మూఁడుఁ। కీటు దమ కని, దవుల వస్త్రంబ్రుతు ఖలుఁని,
దారుణం బైనగరళంబుకారణమున, । సకలమానవు లాశీవిషమును బోలెఁ॥ ౪౫

అత్యుప్రపరార్థసంగతిని స్వార్థపరత్వము వీడుచున్, స్వనా।
వమున నభేద్యత్రైక్య మొప్పన్, గుణభూతసమూహమం దుదా।
త్తమహిమ దోఁపఁగా లలితతన్ పరలోఁగతి, వత్తులున్ నితాం।
తమును సమర్థతన్ బురుషనాథుమచే నొకఁ డున్నదిస్థితిన్॥ ౪౬.

।వంశభవుఁ డయ్యుఁ దాగుణవంతుఁడయ్యు। ఔందు మహిమను సంగవిశేషమునన ;
శదండంబు వలుఁదతుంబీఫలంబుః । బోరయ నుండినచో సభాపూజ్య మగునెఁటం
ఒపరిమితములు సుగుణము లన్ని యున్న, । దూష్యమగు వస్తు వొకమహాదోషమునను,
ఎహీని సకలరసాయనమహిత మయ్యు । నుగ్ర మగుకంపుచేత వెల్లులివోలెఁ॥ ౫౧

గతమే యొనరించు విప । గ్గతుఁ డైనను సద్గుణంబు ;దారాగ్నుణ మిదే;।
కీతి సమ్మార్జిత మైనను. । మ్మలి మైనను, శాఁకపంబు మే ల్పలుప దొకో?॥ ౫౨

చూచి వనంబులో శశకిశోరము, నాడుచు నుల్క్రు,భీతికిం ।
గాచెడిభర్తృబాహువులమాటున దాఁగమనీత, ఘోరగో ।
చరనీత రైయి నుదున శక్యము గానియవస్థ కయ్యెనో!।
గోచర యయ్యె. లాంగలపుఁగోలపోఁకులు చుట్టి తూఁగఁగన్ ;॥ ౫౩

ఘనభుజశక్తృవాహోపురుషికన్, బలుమా అమరాళిసమ్ముఖ।
మునఁ ।బక ... చి, శరముం బుర భేదనుమీఁద సేయఁగా,।
ననిమిషబాలికామణికటాక్షమార్గనయోగ్య మైనయీ।
తనిమెయి, ఫాలకీలిధసితచ్ఛట ... ద మయ్యెఁ; నయ్యయో!॥ ౫౪

తే.గీ॥ ఉచిత మగుఁ జామ్మ క్రోఁకులయాలగ ... మనఁ,। బ్రశిలతరుశాఖ లున్నతపీఠములుగఁ,
గిచకీచలు చారుసల్లాపనిచయములుగఁ,। గజ ... పులను అతిథిసత్కారములుగ;॥

మ॥ ఎది తీర్థంబు? ముకుందపాదభజనం బే; రత్న మే ... కారంబ ది।
మది; శాస్త్రం బెది? యేది విప్ర నడఁగున్ ద్వైతాంధ్య
య్యది మిత్రం బనికోపకారకము తత్త్వార్థావబోధం బరుం।
డుద మాశత్రువు నేది? తెల్పు సఖుఁడా! మర్యాపనాపుంజమే;॥ ౫౫

క॥ వేదాంత మంత నేర్చిన । సాదట్లగు దుర్జనుండు సంభ్రమములోనన్ ।
వాదుకొని యున్న, మెత్తన । గాదుర మైనాకనగము, కాసంతైనన్ ;॥ ౮౭

క॥ బాగు సుమీ నైర్గుణ్యమె ; । ఛీ! గుణ గౌరవము ; కడమచెట్టులు మిగులన్ ।
రాగిల్లు చుండఁ,బాటీ । రాగంబులు ఖండితంబు లగు మొదలంటన్ ;॥ ౮౮

క॥ పరపతిసర్పణచింతా । భరవహనాశ్చర్యులు నగ్గపసనిజాంతః ।
కరణములోడ సుఖంబుగ । ధరణీరుహనివహములు సదా జీవించున్ ;॥ ౮౯

తే,గీ॥ నిజగుణజాలమునను శూన్యముఁ గూడ । గుణగణంబును గల్పించుకొనుచు నెపుడ
వివరములఁ గన్న మాటుచు వెలయు, సాలె । పురుగువోలెను నుత్తమపూరుషుండు ;

క॥ సాదు లనుమూదివాములు । నేదుటఁబను జాతవేగుఁ డితరులమదిపే ।
రాద యనుచిచ్చు నార్పఁగ । నీఁద గదా ఖలుఁడు ; వాని నెవ్వఁడు పొగడున్ ?॥ ౯౧

క॥ పరగుహ్యగుప్తినిపుణున్ । నిరతజనాపేక్షణీయునిన్ గుణమునమ నం ।
బరమును బోనిమహాజను, । గరమూంజెఱుపురు మూషకములట్లు ఖలుల్ ;॥

తే,గీ॥ వసుధఁ గీర్తిసౌరభవమునకు వెల్లి, । యొరుల శైత్యమునకు హాలివహుండు
గనికరంపుఁగుసుమములకును గగనంబు, । దుర్జనుండు సుజనసుఖమునకుండు ;॥

తే,గీ॥ పుష్పఫలపత్రనయభారమును సహించి, । గ్రీష్మబాధకు శీతార్తికిని సహించి, ।
యితరులసుఖంబునకు చేహమిడునవానిన్ । గురువు తరువున కేను మ్రొక్కుదును మదిని ౯౪

క॥ హాలహాలముఁ గ్రోలఁగాలా । నలమును జూంబింపఁ, భీషణవ్యాళముఁ గౌఁ ।
గిలిగొనఁగ, నిచ్చగింతురు, । ఖలులను లోబఱుమకొనఁగఁ గడఁగడువారల్ ;॥

ఆ,వె॥ వాడఁబాఱు పేదవారిపై రులమాని । నేలతాల్పులందు నెఱపెదీవి ;
యున్నతంపుఁబసము నొందిమత్తిల్లుతా । పకవివేక మెఱుకపడియె ; జలద!॥ ౯౬

క॥ గిరులు గురు లంతకంటెను । గురువు ధరణి దానికంటె గురువు జగంబున్ ;
గురు లంతకున్ మహాత్ములు, । పొరయరు చలనంబు ప్రళయమునన్ వారల్ ;॥ ౯౭

క॥ విత్తనములు వి త్తెడును వి । యత్తలమున, వారియును సీతనక్షత్రములు, మే ।
ల్చిత్తరువు లిఖించెదును మ । రత్తున, ఖలునైజమే ల్లరుపువాఁడు మహిన్ ;॥ ౯౮

తే,గీ॥ అజ్ఞఁ డెవ్వఁడేని హారంబు మెడవేయ, । మర్కటంబు దానిమహిమఁ గనునె? ।
నాకి మూరుకొని యనంతరం బిడుకొను, ముడిచి ముద్దఁ జేసి మూడిక్రింపఁ ;॥ ౯౯

చ॥ మలినుఁడవైన నీ విది సమంచితరాగమునం దనర్చెదున్ ;॥
గలకల నవ్వుమోము నది కొమరుఁ, జేరెలవైన నీవు ; చం ।
చలుఁడవె రైన నీ విరియజస్ర మగున్ సరసాంతరంగ ; యీ ।
నళినిని నేమికారణమునన్ ద్యజియించెద వీవు ట్పదా!॥ ౧౦౦

ఆ.వె॥ ధనికువలన ధనము తననిమిత్తము గొన్న, । నాయు తెలివి దప్పు టేమి వింత? ।
యబ్ధినీరు లిన్ని యన్యార్థమే కాను । ఘనుని యుడలె తాల్చఁ గాలిమంబు;॥ ౧౦౨

తే.గీ॥ జనకుఁ డౌశకాండ నెత్తంబు; జాతికట్టె; । చెలిమి చిలువలలో; నైన మలయజాతిగ
జగతిలోపల నీకు విస్తారమహిమ । గలుగుటకు, నీగుణంబులే కారణములు;॥ ౧౦౩

క॥ ఏమి ప్రయోజనంబునకు నీవు గడించెద వక్కటా ! గుణ ।
స్తోమము? సజ్జనుండ ! విను; శోభకు నన్న హితంబుఁ జెప్పెదన్;।
భామిని రామణీయకమనోహరవస్తువు లేవి దానిచే ।
నోమకానుం గళేబర ముసద్ధతుఁ డీకలి ప్రత్యహంబు నన్;॥ ౧౦౪

॥కోమలపల్లవాగ్రమరకతగుంజదళిప్రకరాభిరామ! యో ।
యామని! నీవు లేనిసమయంబున, గోయిలకున్, వికాసవ ।
త్తామరసంబులై పొలుచువచ్చికడల్, పొగ గ్రమ్మినట్టులై;।
వేమరు దేహదాహ మొనవించెడు గాలులుఁ, గీలులుం బలెన్ ;॥ ౧౦౫

గిరిగండశిలలు, నిజభర । తరనఖరశిఖరములన్, మదావళయూధి న్ ।
మురియలుగఁ జేయుహరికిని, । దురవస్థపువేళ, నెఱచి వొరకద యెంగున్ ;॥ ౧౦౬

ఆ.వె॥ నడికి రేయి పుట్టినది యమ్మ్య, సింగంపుఁ । గొదమ, యాలకించి కొంచె ముఱుము,।
తల్లియంకమున మొదల కుంచ నొడ లెల్లఁ । గుంచి యట్టె యుఱుకఁ బొంచియుండు;॥
గుణపక్షపాత మే మని । ప్రణుతింతును నీకు? ఖలుఁడ! పటుదివ్యమతీ !।
గుణసేవధులను సాధుల, । నణుమాత్రము మఱచి పోవ వహర్నిశ మహహా;॥ ౧౦౭

క॥ వాకొనుదునురా ఖలుఁడా! । నీకథ వివరముగ బుధులనికటమునందున్?।
ఛీ! కాదటు పాపాత్మక! । నీకథ దగ్ధంబు గాను! నే నుడువనురా;॥ ౧౦౮

ఆనందకుచిరవనదావానలు మురుకిలనూతు హెచ్చెరవము, వి ।
జ్ఞానవరదీపికాపవ । మానము, ఖలజనసమాగమము, దలపోయన్ ;॥ ౧౦౯

సాధుహితకృత్యములకున్ । బాధకములఁ బన్ని, ఖలులె ప్రజ్ఞావంతుల్ ;।
శ్రీధరమౌలె నిపుణము లప । రాధలవము లేనివారి ప్రాణము దీయన్ ;॥ ౧౧౦

ఉ॥ కాలభుజంగి నంచె మఱుగ వ్వారము దును గొండె గాండ్రకున్ ।
నాలుగు మోములున్న దొర, నాలుక పేరిటఁ; గా దటన్న, మం ।
త్రాలతెఱం గెఱుంగనె జనమ్ము లయో! యది తమ్ము నాకఁగా, ।
వైళమ ప్రాణవాయువులఁ బాయుట, యేగతి సంభవించెడున్?॥ ౧౧౧

క॥ సలిపితి ఘనకార్యము; ని । ర్మల మగుచిరకీర్తియున్ సమార్జిత మయ్యెన్ ;।
గలకాలము దీవనలన్ । జెలికాఁడా! నీకు నేను జేయుచు నుందున్ ;॥ ౧౧౨

క॥ అమృతంబు వాక్కు మాధు । ర్యమునన్, మానసము పారిరాశి, చరచ్చం ।
ద్రముచంద్రిక తలయశ మని । శము పరకార్యము ఘటించుసత్పురుషులకున్ ; ॥౧

క॥ కూయంగ రాక యడఁగిన । మాయెలుఁగిఁక వచ్చె యిచ్చు మాధవుఁ డనుచున్
గోయిల తలపోయుతఱిన్, । బోయఁడు శర మచ్చిపోవఁ బొట్టను గ్రుచ్చెన్ ;॥ ౧౫

ఆ,వె॥నిర్గుణుండు గాంచ నేరఁడు శోభ, నా।డంబరంబు మిక్కుటముగ నున్న, ।
నరయఁ దావి లేనియాపాతరమణీయ । పుష్పసంచయము నఖూరుగట్లు ; ॥ ౧౬

క॥ పంకంబు లేనిసరసును, । మంకులు లేనట్టిసదసు, మఱి కటువర్ణో ।
ట్టంకణము లేనికృతి, విప । యాంకురములు లేనిమతియు, నతిహృద్యాంబుల్ ; ।౧౭

ఆ,వె॥అట్టి దిట్టి దనుచు నన రానికావ్యంపుఁ । వత్త్వ మెఱుఁగువారు ధరణి నర
మాధురీధురీణమకరందరసకోవి । దంబు బంధరంబు దక్క నేది? ॥ ౧౮

తే,గీ పాండువర్ణను గంటకప్రకరపూర్ణ । నైనలఱజోవతిని గేతకిని, నయారె! ।
చంచరీకమ ! నీలోన నించు కైన । సిగ్గుఁ బొందక, యెట్లు భజించె దీవు? ॥

క॥ తానంబు లేనిరాగము, । మానం బనుమాట లేనిమానవవిభుఁడున్, ।
దానంబు లేనిదంతియు, । జ్ఞానము లేనట్టియా యయు, జగతి సమానుల్ ; ॥ ౧౯

ఆ,వె॥పరులచేతఁ గాక, నరులసద్గుణములు । తిమకుఁ దామ వెలయు, ధరణియందు; ।
బ్రస్తుతింపఁ దగినకస్తూరికాపరి । మళము, శపథమునఁ దెలియఁబడుట? ॥

మ॥ సకలామోదశిరఃకిరీట మగుయుష్మద్భూరిసౌరభ్య మెం ।
చుక నీ వెప్పుడు విల్లువేఁగఁజుమి; కస్తూరీ ! కిరాతాళిదృ ।
ష్టికి మా లోఁగిరిగహ్వరంబునను నొంటిం దాఁగునీవంద్రి కీ ।
వకటా ! దానవ కాద తెచ్చెదవు ప్రాణాపాయముం జెచ్చెరన్ ? ॥ ౧౨

క॥ కుమతిఁ దొలఁగింపుఁ; జిత్తము । నమలముఁ గావించు; నఘము నడఁగించును; సు
భమూలయెడ గరుణ పెనుచును; । సమకొన దేమంగళంబు సజ్జనమైత్రిన్ ? ॥౧౩

క॥ నిరతేతరోపకారా । చరణపరామలమనస్క సత్పురుషోక్తుల్, ।
పరఁగుఁ బరమౌషధంబుల । కరణిం, దాత్కాలిక మగుకటుభావమునన్ ; ॥ ౧౪

తే,గీ॥ యొకరి తేఁటులపాటలపొగడికలను । విని, నయాతిశయంబున వృక్షకులము ।
లవనిలోనిట నేలకు నంటునట్లు।లొటలలు వాంచుకొని యున్న వని తలంతు ;॥౧౫

ఆ,వె॥ మృతునిజీవితేచ్ఛ, కృపణునిదానేచ్ఛ,। చెడిపకాత్మభర్తయెడల నిచ్ఛ,।
క్రోడక్రాఁచుతాల్మి, కుటిలునిచెల్మి, యు । దృష్టచరము లజానిసృష్టియందు;॥ ౧౬

తే,గీ॥ఉత్తములకాంతలైనను గ్రొత్తడులుగ । నుండు రని విశ్వసించుట,యొప్ప దెపుడు
రాజవల్లభ లైనకైరవిణు లకట! । మధుపవర్గముతోడ సమ్మతి రమించు;। ౧౭

యాచితము గాక సుఖ మిడు, । యాచించిన నీడదు నరుల కఖిలధనంబుల్ ।
చూచుచు నుండ హరింపును । హా! చెప్పెడి దేమి దైవ ముచ్ఛృంఖలమే॥ ౧౨౭

గురుదోరగ్రఖండలీకృతమహోద్దండచండాంశుగో ।
త్కరవిధ్వస్తవిపక్షమండలుని నిన్ గర్వాంధు యుద్ధావనిన్ ;
క్రాంతవలయజ్వాలావళీభ్రష్టని ।
హింసవుని నెంచం దక్షితీశుం డహా? ॥ ౧౨౮

క్రుంజాళీరంజనప్రగల్భంబులు, ది ।
చుం జేటు లపేంచి, బాలసూర్యాతపముల్? ॥ ౧౨౯

సాహసుం బలె; తుకొన్నమున్ ।
ము చేసి నిల్పినన్ ; ।
ం గన్న మొక్క పో ।
పెట్టు డెందమున్ ; ॥ ౧౩౦

క । రాత్మసుఖమునకు నడల రెపుడుం;
పెసినిగొట్టు సుజను లసమునందు;॥ ౧౩౧

వి విరక్తులు, గ

ంాడు ప

క॥ క్రమ్మరుచు వనులఁ గుసుమగు । చ్ఛమ్ముల నళి మూరుకొనదు సంపెఁగ; నది ర ।
మ్యమ్ముగ నుండదో? యెుల్లదా । తుమ్మెద పుష్పేశ్వరాజ్ఞ దుర్లంఘ్యము గా?॥
క॥ భేకము బకబక లాడుఁ గ । ద్యాకలుషపుఁబడియనీరు ద్రావుచు నవురా! ।
కోకిలము గరువ మొందదు; । మాకందరసంబు నిరుపమానముఁ గ్రోలెన్ ॥
క॥ గంధపుమలసంగాతముఁ । బొందినఁ, జందనము లగునె బొంగుఁ
డెందము గలవారలకే । చందంబున సూచించు సరసత
క॥ వెలపించెదు కరడంబుల; । నులుమక నోరడఁగి యుండ
కులఁగట దగగాని తెలుపరి । చిలువారు వరసెహ
క॥ నను మాని, యేను నానుగు । నన, నీపట
విను; నాలుగు కాళ్ళది పశు । వ
క॥ నీతోయకణంబుల కీ । చాతకపి
త్పాపాశయములకే; కాదే । నా
క॥ ఎందాఁక దీని నెఱుఁగవు । మ
డిండిరములు, పొదరుంబోవ । ర
ఉ॥ నేరెడుఁజ కల్లఁబడు, నీ ర

చ॥ నను మధుపంబనాదర మొనర్చె నటంచును, గాంచనాంబ॥ యు।
చ్చను దురపిల్లె దమ్మలినజంతువుతోడిది యేమి? విశ్వమో।
హననవనీలనీరదనిభాకృతి నొప్పువిసప్రసూనల।
చనలయరాళి మేచకకచంబులకుం గుళలంబు గావుతన్; ॥ ౧౪౮

ఆ,వె॥ ఇచ్చ(ద్రిమ్మరంగ నెల్లపులుంగు లీ। పంజరంపు(గాఱుబందిగమున।
నిచ్చ(లిట్టు లుంట, నీ కదో! చిన్నారి। చిలుక! తేనె లొలుకు పలుకు ఫలము;॥ ౧౪౯
లకలభాషణములు,। కలికిలినంబులును, మాటకారితనంబుల్,।
యము లిన్నియును, ని। ష్ఫలములె మార్జాలచక్రవర్తులపాలన్;॥ ౧౫౦
దుకడుపులోన(బోగి నర్థిలి, నీస। మృద్ధి కెలమి(బొందుమీనజీవ।
య నీదుజీవనములోన చెల్లు(గా। కేడ బ్రతుకు నింక నిది? కొలంక!॥ ౧౫౧
నకంబు గాజు సరిగా(, జిరకాలమునుండి నీడపా)।
పూని మాధుకరవృంబని, బంధర మిప్పు డీవు దై।
గొడ్డటన్ నబాక(బడ్డ, రసాలను! పాట్టకోస మే।
ఖ్ఖునన్(, చెట్టుచెట్టు దిరియం గలదో వనమం(ము? దెల్పుమా;॥ ౧౫౨
రు గజ్యె నాకు లన్నియును,। ధర(దొర(గాను బంపులున్, నిదాఘంబున మున్;।
మాధవ! నీకరుణను। మరలం జయణల్వ మాను మాకంద మిక(న్;॥ ౧౫౩
చేతికిం దొరకి చయ్యన బాతియు(, బాలు లేక లే।
లో(దగుల్కొని, విసారము దానికి నెట్లొ దప్పెనన్,।
బకంబు పట్టుకొని గొబ్బున ద్రింగ గుటుక్కునం;గటా!।
విధాత వక్రత సహించినవేళ(దొలంగు నాపదల్?॥ ౧౫౪
ఏటికి(బ్రొద్దుచుట్టతిక మేటికి నెన్నునితోడిబాంధవం।
బేటికి లచ్చినెచ్చెలిమి? యేమిటి కంచహలుమావటీరుహం।
దీ టొకతమ్మిపువ్వునకు నెన్నిక కెక్కినదాని కక్కటా!।
పాటిలుమంచు(దుస్సరయుపద్రప మెవ్వరు దోవ రైరిగా?॥ ౧౫౫
మ॥ అను(గా! యించుక సద్దచేసి యొకమా టాలించి పో; చాలకా!।
ఘనముల్ మిన్నున నెన్నొ యున్న వయినం గా వన్నియేకక్రమం।
బొసరించున్ ధర వృష్టి నార్ద్రిముగ(గొ న్నుత్తే చనుం గొన్ని; యు।
ల్కున వోర్విచ్చుక, మబ్బుమబ్బుకడ(బల్కం బోకు దీనోక్తులన్; ౧౫౬
చ॥ సటలు ఘటించి మూ(పులను, జాగిలముం గొని పోయి, యొక్కనా।
టటవిని సింహసింధకవిహారము వాటిలు కోట నుంచినన్,।

బటపటఁ గుంభికుంభతటపాటనముం బొనరించుసింగము ।
పొలుపరె భావ్యింపఁ గల పీకుచకంబు ? మొఱఁగా కటకా ;॥ ౧౫౪.

ఉ॥ మాలిమితాల్మి దాల్చి ; జలమధ్యమునం జెయి జాచి గుఁ ద్రిప్పుచు ; శై
లాళులఁ గూర్చి దాచి ; చన లంతట మబ్బులు మీఱె ; నయ్యయో ! ।
ప్రీలెడు నోడ ; సంభ్రమము తీరంపఁగ రానిది ; ముంచె దో యిటన్ ? ।
తేలిచి యోర్చుఁ జేరిచె దో ? నీకయి నున్నవి రెండు ; మారుతా !॥ ౧౫౫

శా॥ ఆమూలాగ్రము మేను ముంచు నిడుప లే దాయసముల్ నీడ ; లే
దామోదంబు సుమంబులన్ ; ననుప లే వాఁకొన్నఁ బండుల్ ; బుసల్ ।
నీమేలన్ నిల రాక్రమింతు రెవ వింతే కాదు, బర్బూరమా ! ।
నీ మేల్ ; పంచినమంచిచెట్లకడకున్ వెంచేయవో కంచె వై ॥

ఉ॥ అక్కట ! వట్టిపస్తులు గదా పలునాళ్లుగఁ ; గారుచిచ్చునన్ ।
మిక్కిలి శోషిలెన్ ; పగ శమింపఁగఁ జాతకపక్షి కిప్పుడే ।
గ్రుక్కెఁడు నీ రొసంగు ; ప్రతికూలపుగాలి యొకింత వీచెనా, ।
యొక్కఁడ నీవు ? నీయునికి యెక్కడఁ ? జాతకి మేఘ ? నీరదా ! । ౯

క॥ ధారాధర ! తావకజల । ధారల ధర యెల్లఁ బూరితం బయ్యె ; నికన్ ।
సారంగలోకపుట । పూరణ మన నెంత నీకు ? భువనశరణ్యా !॥ ౧

క॥ నిందించువానినె మఱి మఱి । నిందింపవ యేమిగుణము నీ కంబుదనో ।
రెండిన సారంగమునకుఁ । గొంత డొక చిను తొసఁగి కొలఁదిగొన దీర్ఘ వరా ।

క॥ ఓరయవిచార ! నీరద ! । యూరక వారాశిఁ గురిసి దొరయ నదయత నిన్ ।
శేరి, చిను కిడినఁ దనిసెను । సారంగము, నేల మఱచఁ జాలవు జాలిన్ ;॥

క॥ ఖరకిరణునికిరణంబులఁ । బరిశోషిలి, కారుచిచ్చుబాఱిని బడి, కం ।
ధర ! శిఖులును బ్రతుకు నిరం । తరతానకఘోరవారిధారలచేతన్ ;॥ ౧౬

ఆ, వె॥ వానకారును గొన్నాళ్లలోనె పోవు ; । వెల్లువా ల్లగు నీనీటి వెల్లువలును ; ।
గూలమున నున్నఫలతరుల్ గూలఁ ద్రోయు । నీయహంకృతి, ఘన ! చిరస్థాయి గాని ;॥

చ॥ మృదులపలాశప్రసూనఫలస్ఫురింపము బొందని చేవి తానకా ।
ధ్యేవయము చేత భూరుహసమూహములందు ? వసంత ! యేమి చె ।
ప్పుదుఁ ? గొఱనోము నోఁచికొని పుట్టినమాబదరీద్రుమాళిపైన్, ।
ద్రిప్పిరెను బూన్లు ; పైగను నిక్కముగ్రము లయ్యె శిఖానికాయముల్ ;॥ ౧౬౬

తే, గీ॥ అడుగఁ దలఁచినఁ బర్జన్యు నడుగు నొండె ; । దారుణోదన్యచే నొండె దోరు ; నార !॥
వానకోయిలరయే సుమీ మానవంత । మాశకుంతము దీర్ఘాయు వగుసుగాత ;॥ ౧౫౪

ఉ॥ కాల మతిక్రమించెదను; గంధర! సాకులు మాని నాప్పయి।
పోలినమాధవాశ్వ్యతరువుం, దప వేటికి నీటిబొట్టులన్;।
మూలము లాటి, రాల దళముల్, బర డెందఁగ నేని కిచ్చు ద।
ప్వేళ గ్రహించు నెవ్వఁ డతివేలవిషాదము నేల పొందఁగన్?॥ ౧౬౯

తే.గీ॥ ప్రాణ మైనను బాసినఁ బాయుఁ గాని, మానమును మాత్ర మభిమాని మానఁజాలఁ,
డగ్ని హోత్రుఁడు నీ కైన నౌను గాని, శితిలత మాత్ర మేనాఁడుఁ జెందఁ బోఁడు;॥

క॥ అకట! కులు కొండె చాతక! మొక చినుకకలంక మెట్టిటో కనుఁగొని, దా
నికి నోరు జూచె, నరి దై! వికమునఁ బెనుగాలిఁ జెదరి, వెలిచోఁ బడియెన్;॥ ౧౭౦

క॥ వనద ముఖము చను రాలుచు। చినుకులు చాతకము లాసఁ జేకొను; దాతల్।
గనలు చిడుకాసువీసము। లనన్యగతికులు గ్రహింతు రతిదైన్యమునన్;॥ ౧౭౧

ఉ॥ నీయెడఁ బన్వ్రాలింప హరి, నిల్వ గిరుల్, దిగిభాళి ముగ్గ, న।
త్యాయతముల్ తిమింగిలముఖాబటముల్ మనఁ, బొట్ట వోసికోఁ।
దోయదముల్, సదా రవివిధుల్ సరిసెంతురుఁ గ్రుంకఁ దేలఁగా,।
నీయుపకంబుఁ గ్రోల రవ నిండవరె నీకుఁ బయోనిధానమా!॥ ౧౭౨

ఉ॥ దంపము విగ్రుమంబులకు; దంపము తావకరత్నరాశికిన్;।
దంపము ముత్తియంబులకు; దండము శుక్తుల కోయిత్రోయక్!।
దంపముదంప మన్నియును దక్కున లేక లభించె మాకు; నే।
వెండియు నివ్వలం బడితి, క్రీలక నక్రకరాళదంష్ట్రిలన్;॥ ౧౭౩

చ॥ ఎరగలి చుట్టుముట్ట దిట; నేయరు బోయలు సాయకంబులన్;।
దెర లురు లుచ్చు లాగ్గరు; జపింపరు నైకవిధాళిభీతి; యుఁ।
చరసి కురంగ మైంచవపదాశ్రయ మయ్యె; నెఱుంగనే యటన్।
మరల వికించి రాహురవనవ్రణముల్ ఘటియించు నం చెదన్?॥ ౧౭౪

చ॥ సకలగుణాస్పదం బయినసత్కుసుమంబును నన్ను మానియుం।
చుకయును దావి లేసిచెడుసూనము నమ్మితె నాను, నయ్యయో!।
మొకరిమిళింప మంచుఁ, గడుఁ బొంపకు డెంపము సంపుఁ గుంచు; చం।
పక! యువకాళ కున్నె మధుపవ్రజమందు వివేకవృత్తికిన్?॥ ౧౭౫

చ॥ మును పమరావతీనగరమందలి సుందరనందనంబునం।
దనయముఁ బారిజాతకుసుమాసవ మాని, మనోజ్ఞ గానగా।
యన మగుచంచరీక మిపు డక్కట! నోరును నొంటు వెంచి, యా।
మ్మనుమృగనాద మేచి, రస మానఁగ నేగెను రేఁగుఁబువ్వులన్;॥ ౧౭౬

ఉ॥ పెద్దది యై కనుంగవకు విం దగుబూరుగుఁబూవుఁ జూడఁగా,।
బుద్ది జనించెఁ బుట్టుఁ బువుఁ బోలుఫలం బిటు నంచుఁ జిల్కయున్;।
దద్దయు నట్లు గాచికొన, దైవవశంబునఁ గాచి పండఁగా,।
నద్దిర! లోన దూది యయి, యయ్యదియున్ హృత మయ్యెఁ బయ్యరన్;॥ ౧౭౭

ఉ॥ చందనచంపకామ్రతరుసంపదఁ జెంది కరీర మోముటల్,।
చంద్రకిహంసకోకిలములన్ గడతేఱిచి కాకి సోఁకుటల్,।
కుందక గాడిదన్ విలుచుకొంటయు దంతికి దూది కప్పురం।
బుం దులితార్క్ష మొంకు టెట, మ్రొక్కడ దవ్వుల నవ్విలాతకిన్;॥ ౧౭౮

శా॥ నీరం బల్పము బావిలోన నమృతంగు న్స్నానావగాహంబు; కా।
సారంబుం బిలతుల్య మచ్ఛమధురస్వర్ణంగ పాద్యంబు వే।
త్సారం బౌనతినీచవార్ధి, మునిరాడ్గండూషమాత్రం బగున్;।
సారంగం బభిమాని గాన, జలదోచ్ఛిష్టోయ మాశించెడున్;॥ ౧౭౯

క॥ జనియించి పురందరునం। దనమున, మందారతరులతాంతమరందం।
బును గ్రోలుమిళిందము, జీ। వన మరసెడుఁ గొడిసెపూల వసుధ విధిగతిన్;॥ ౧౮౦

ఉ॥ వాసనఁ జూచి పిల్చి, ననుఁ బల్లవ నాకియుఁ, జప్పరించి, పోఁ।
ద్రోసెను నీరసాత్మకము గ్రోఁతి; య టంచును మానికంబ! లో।
గాసిలఁ బోకుమీ; కడచె గండము; నీయెపలోని సారమున్।
రోసెద నందు, తాతను నినుం బోడి సేయక పీడె; నేమ మ్యే;॥ ౧౮౧

ఉ॥ చందనచర్చలన్ వలచు చామలసిబ్బెపుగబ్బిగుబ్బలం,।
జిందులు ద్రొక్కుము త్తియపుఁ జేరులచేరిక నుండునీవు, నే।
డిందును గర్మమున్? మరకతాఖ్యమణీ! గురివెంపపేర్లతోఁ।
బొందుకు స్ఫుటిల్లి, చెంచెతలబొందుల వ్రేలఁగ నయ్యె; నయ్యయో!॥ ౧౮౨

మ॥ కమియం బండినపండులం చలరి చిల్కల్, సౌరభావాప్తికై।
భ్రమరంబుల్, కమలంబు లిచ్చి యనుచున్ రాయంచలున్, మాంసలో।
భమునం గాకులు గ్రద్దలున్, దశసెడున్ బట్టారమందుండి, పు।
ష్పములం బైఁ గని; మోసపోఁ డెవఁడు నెచ్చల్ నీదెసం బూరుగా!॥ ౧౮౩

ఉ॥ గుంపులుగాఁ గురంగములుఁ, గుందెలు లేదులు, బక్షిణంబు తే।
చెంపనొ యీర మొండొకటి చేరి, సుఖించును; దాని కేమి లే;।
పెంపున మిన్ను ముట్టి, యడవిన్ పడనొట్టినయిట్టిహస్తి కూ।
హింపఁగ నిల్వ నీడ యిడునీతరుజన్మము ధన్య మెంతయున్;॥ ౧౮౪

ఉ॥ ఎత్తుగ మిన్ను ముట్టుఫలహీనము లీతరు లేల? యూరుగు।
బ్బుత్తమ మొప్ప దేటిదరి నుండునదై, నది మున్గువారికిన్ బై।
కెత్తుచుఁ జేతి కందఁగ యయ్యు, యెల్లవిధంబులఁ; దప్పు దేని, యు।
ద్వేత్తుగ వారితో మునుక వెట్టును, నంచుఁ దలంచుఁ గావునన్;॥ ౧౨౫

ఉ॥ బంగరుడాలు, గమ్మనసువాసన గల్గి, ప్రసిద్ధి గన్నగే।
దంగిని గాంచి, తమ్మియని దారునఁ గుమ్మెన దూఱ దానిలోఁ,।
బ్రుంగెను ధూళిఁ గన్నుఁగవ గ్రుడ్డిగ; ముండ్ల గఱుల్ చినింగ; హా!।
భృంగము నిల్వ నేర దట కేనియుఁ బోవఁగ నేరదుం; జేలీ!॥ ౧౨౬

మ॥ తలఁపన్ బంధన మొందఁ బుండు; స్ఫటికహాతంబున్ మదిం బెట్టు; మాం।
సల మంసం బిటు లెక్క్రొత్తొ క్కడుఁ నజ్ఞం జూడ; దేశాంతరా।
కలనంబున్ స్మరియింప; దీని కడ లెంఁ; గంటీరవత్రస్తముల్।
కలభంబుల్ గలనాదుయూథమున కింకం గాన గా పెవ్వరో?॥ ౧౨౭

చ॥ దిరిసెనమందు వ్రాలినను, బ్రిమ్మరిసం గఠిమంబు జిరంబు, దా।
మరపయిఁ గ్రేళ్ళు దాఁటినను, మక్కువతోఁ గౌరవిం జరించినన్, ॥
జరపిన మల్లియం దినము, షట్పద మోసహాకార! కాలపున్।
వసనను, నెంతమాత్రము భవద్గుణముల్ మఱచంగఁ బోదు సూ;॥ ౧౨౮

క॥ రాత్రిరితతి ఖద్యోతము। శీతాంశుఁడు పొడుసనంత సేపు వెలుంగున్;॥
ద్యోతింపరు ఖద్యోతము। శీతాంశుఁడు గూడ, వేయిచేతులదొర రాన్;॥ ౧౨౯

క॥ దోసిట నుండినపూవులు,। వాసించును గాదె యెక్కువగ నిరుగేలా।
హా! సుమనస్సుల పేరిమము। దా సొంపెల్లెడును వామదక్షిణసమమై;॥ ౧౩౦

ఉ॥ చిచ్చఱకాలకూటము భుజించినశంభుఁడు నీలకంఠుఁడే;।
వచ్చి విషాహులన్ మెసవుబర్హిణముఖ్యుఁడు నీలకంఠుఁడే;
పచ్చికమీఁద మూఁగిటను బ్రాఁకెడుపుర్వులపేరువిత్త! యో।
పిచ్చుక! నీలకంఠుఁడనె నేను నటంచుఁ దలంచుకొందువో?॥ ౧౩౧

ఆ, వె॥ సకలబుధులు రసికసారరసానుమో। దకులె గాక, భిన్నధర్ము లెవరు?।
కుసుమసమయమందుఁ గోకిలస్వర మింపా। కాకెయలవు సొంపా కర్ణములకు?) ౧౩౨

క॥ ఇది యాఱువేలవంశా। భ్యుదితుఁడు వసురాయఁ డాంధ్ర
మొనరించినయట్టిది, భామినీవిలాసని। గతిదిము,
ప్రాస్తావికాఖ్యకవిలాస
మగున్;॥ ౧౩౩

శ్రీరస్తు.

భామినీవిలాసము.

ఉ॥ సుంతయు రాహుదోషమున సోఁకదు భీతి; కళంకసంగమం।
బింతయునుం గనంగఁబడ దేమియుఁ దోఁపదు పాండుభావముం; ।
గాంతరో! యిట్టి దట్టి దనఁ గానియొకానొకశోభ, సంతతం।
బంతటఁ దావకీన మగునాననమం దభివృద్ధియే కనున్ ;॥ ౧

క॥ నీమేనిగోము నారయఁ, । దామరపూసరము లెట్టిదపులిబుసు; మృణా।
ళీమార్దవ మనుమానము; । కామిని యిఁకఁ బల్లవాళికథ యేమిటికిన్ ?॥ ౨

ఉ॥ తోరపుఘర్మబిందువులు దొప్పఁగఁ దోఁగుకపోలపాళిపై।
నూరక కర్ణకుండలము లుయ్యెల లూఁగఁగ, శ్లాఘ్య మాచు నో।
ప్పారెడునస్మదీయమదిరాక్షియవస్థ యొకానొకందు, దా।
నీరిక లెత్తఁ జేయు, స్మరియించినమాత్ర మదిం బ్రమోదమున్;॥

చ॥ కలకల నవ్వునందపుమొగంబునఁ గస్తురిబొట్టుఁ దీర్చి, తో।
మలి! యలరింపు నేఁడు మునిమాపట, సౌధశిరఃప్రదేశమున్; ।
గలువలగుంపు లాతతవికాసముచేతను భాసితంబులై; ।
నలుఁగడలున్ స్వకీయవదనంబుల నిందుముఖంబు దాల్చెడున్;॥ ౪

ఉ॥ ఆనెఱిమందహాసములు, నానిబిడశ్వసితప్రచారముల్, ।
మానిత మైనతాదృగకలంకమనోహరవక్త్రలక్ష్మియున్, ।
జానదినావసాననలినప్రతిమానవిలోచనంబులున్, ।
మానస మస్మదీయమును, మత్తిలఁ జేయు నయారె! యిప్పుడున్;॥ ౫

ఉ॥ పొద్దుట మ్రొక్కఁ నంఘ్రులకుఁ, బుత్రవతీ భవ యంచు ముద్దునన్ ।
బెద్ద లొసంగుదీవనను, వేడుకతోడను నాలకించి యా।
వద్దనె యున్న వల్లభునివైపున కల్లన నింతి దారిచెన్, ।
నిద్దపుమోద మాదరము నిండినసోగ మెఱుంగపాంగముల్;॥ ౬

చ॥ ననుఁ గను ప్రీతియుం, గురుజనంబు నెపం గలభీతి, రెండునుం।
బెనఁగొని, చిత్త మత్తలము పెట్టెడుభీరుమణంగశాబలో ।
చనదరఫుల్లతామరసచారుకరాక్షివిలాసవైఖరిన్, ।
దనువులు వేయి యెత్తినను దక్కము నే మఱవంగలేను బా॥ ౭

చ॥ అలతలి, రేఁగుఁబండులయు నామలకంబుల మాతదాడిమీ
ఫలముల యున్నతిన్ వరుసఁ బట్టి హరించిననీకుచంబు లో
చిలుకలకొల్కి! యిప్పుడు విశేషపరిశ్రమ మాచరించు, డి
క్కుల వెలయింపఁగాఁ గలభకుంభరమాహరణోన్నతప్రథన్ ॥ ౮

తే.గీ॥ లికుచఫలసంపదను మీఱి లీలవోలెఁ, గనకకలశంబులను దాస్యమున కమర్చి,
మేరుగిరితోడ నిప్పుడు వైర మూనుఁ గద వె, యిందీవరాక్షి! నీగబ్బిచనులు ॥ ౯

క॥ లలితాలకంబు వైశ్రవ । ణలక్ష్మీయుత మైననీకనద్గండతలం
బలరారెడు, నోకలికీ! । తిలకింపఁగ నుత్తరాఖ్యదిశయుం బోలెన్ ॥ ౧౦

చ॥ ఉదయపువెల్గు దోఁపఁగ నె యొయ్యన మేల్కని, సెజ్జ వీడుచున్,
బ్రిదిలిననీవి చక్క సవరించుమ హోత్పలపత్రనేత్ర సాం
పొదవెడునాభిశోభ, జలజోదరసోదర మైన దార! నా
హృదయములోననుండి యొసరింపదు సుమ్మ నరోహ మెన్నఁడున్ ॥ ౧౧

క॥ బాలిక, యాటలచనవున । నాళులతో నాడుమాట లాడుచు, నాలో,
దౌలను నానుడిసన్నడె । యాలించి, ఓటాన మెఱుపుహాసం జూపెన్ ॥ ౧౨

క॥ లేనియపరాధమును దన । పైనారోపించి, కైతవపురుషుతో నేఁ
బో నెంచ, సాశ్రులోచన । యై, నెలఁతుక యొప్పకొనియె నన్నది యెల్లన్ ॥ ౧౩

చ॥ హరిణకిశోరలోచనలయాయతసుందరదృగ్విలాసముల్,
చరణము మోప వెందనుక స్వాంతములోపల, నంతదాఁక నే,
సరసము లైనవేదములు, శాస్త్రములున్, స్మృతులున్, బురాణముల్
చిరము పఠింపఁ గల్గినవిశేషవివేకము, వీతశోక మౌ ॥ ౧౪

ఉ॥ నీరమణుండు వచ్చె నని, నెచ్చెలిపిం పరుదెంచి చెప్పఁగా,
దారున నున్న దున్నటుల తత్తఱపాటునఁ జేరి ద్వారమున్,
శారదవేళ సాంద్ర యగుచంద్రికపోలిక, నాకనుంగవన్,
జారకురంగలోచన నిజంబుగ నెన్నఁడు చల్లఁ జేయునో? ॥ ౧౫

చ॥ అనుదిన మేను వచ్చుసమయంబున నస్తమయంబునందు, జ
వ్వని నయనద్వయంబు తలవాకిటిద్వారమునం గదించి, యం
తను జనుదెంచునాదువదనంబు గనుంగొని, శారదైణలాం
ఛనునిఁ దిరస్కరించెడుహసన్ముఖమున్ ధరియించి భాసిలెన్ ॥ ౧౬

ఉ॥ ఇంచుక కేలితోడ స్పృశియించి కుచాగ్రము దౌల నిల్చున
వ్వంచన కాత్మవల్లభునివక్త్రసరోజము, కాంచనాంగి, శో

కాంచలలోచనంబులను నట్టి రవంతయుఁ గన్ను దెప్పలన్॥
వాంచక చూచి చూచి, తల వంచుక యూరక యుండె నంతటన్॥ ౧౭

క॥ గురుజనపరివృతయయ్యు ము। కురముఖి, నునుఁజెక్కు గోఁకికొనుమిషమునా పై
నెరపెఁ గడకంటిచూపుం। దరవర్తితబాహుకాంచనమృణాలిక యై॥ ౧౮

ఉ॥ ఆనతగాత్రి తా గురుజనాంతికమందు వసించి యుండఁగా,
నే నొకతమ్మిమొగ్గ గొని యించుక నెమ్మొయి సోఁక వ్రేసితిన్॥
దానికిఁ గుంచి కన్నులతల్, దరకుండలతాండవంబుగా
మానిని నన్నుఁ జూచి, తనమానసమందు దనయంబు ఘూర్ణితోన్॥ ౧౯

ఉ॥ ఏ వినయంబుఁ జూపు, నెటు లెక్కును దృక్కుముకంబు లశ్రుధా
రావిలతన్ వహించె వదనాంబుజమంత్రముల నేను వ్రాలఁగా;
నావల కేను బోవను బ్రయాణము గా, నసుసంశయంబె సం
భావిత మయ్యె; నేమిటను భామరో! నీ విఁక మోదమొందెదో॥ ౨౦

ఉ॥ ఓరిదయావిహీన! కపటోక్తినిధానమ! లెస్స యయ్యె నీ
కూరిమి; చాలుఁజాలు, విడు కోక చెఱంగని, జాలువాఁడ వై
న్నీరు నిగస్తనూపు యగు నీరజనేత్రను, నీవు దక్కెనె
వ్వారిక నాకుఁ జూపఁ గలవారలు? సద్గుణభద్ర! నిద్రరో!॥ ౨౧

తే.గీ॥ శ్రీరమూనఁ జారుహాస మానారిమోము, । నీరమున సవికాస మా వారిజంబుఁ,
గాంచి మకరందలుబ్ధమూర్ధద్విరేఫ। శాబకావళి, యియ్యఁ జక్కి సరగఁ బఱచె॥ ౨౨

ఉ॥ వారిజపాణి, ప్రాణవిభువక్షమునందు విపక్షభామినీ
హారమునంగమచ్చమ్మున దూరె! కనుంగొని, తొల్త నమ్మనో
హారుని యంసభాగమున నర్తిలిఁ దాఁ గదియించి నట్టి బా
హారుచిర ప్రసూనసర మాత్మనె మే నవలా వెలార్చెన్॥ ౨౩

క॥ ఇంచుక వంచిన మెడ యుం, । గొంచెము మోడ్చిననును గనుందామరయు, కే॥
లించిన యూరుపు, సలసత॥ గాంచిన యెడ తైలకలికి కలయాక దలఁతున్॥ ౨౪

చ॥ అలుక నులేచి యాలఁ జని, యద్దము రేయిని వెండి వచ్చి, నేఁ
దలుపుకడన్ స్వనామమును దాఁచి యలీకపుఁబేరు దెల్పినన్,
మెలఁకువఁ గాతరాక్షి, యది నే నని యే గ్రహించి, కేళికా
నిలయమునుండి తత్క్షణమె నిర్గత యయ్యెను మెల్లమెల్లగన్॥ ౨౫

ఉ॥ చారుకుచప్రదేశమున శైవలవల్లరు లుల్లసిల్లఁగా,
సారెకు నంగకంబులను శయ్యను నిట్టటు వైచుకొంచు, రం

భీరువు దీనదృష్టులను బ్రోయ్యన దా బోలయించె,దర్పకా।
వారమునందు బ్రాణవిభువార్తకు జొచ్చినదాని మోమునన్ ;॥ ౨౬

ఆ వె॥ గురుజనంబు చుట్టుకొని, గొమ్మ యీలాగు । తనగృహమ్మునకును జనుచు,నన్ను।
గన్నుబొమలు వంచి, పిన్ననవ్వున మెడ । ద్రిప్పి కనిన మోము తీరు దలఁతు ;॥ ౨౭

చ॥ మలయభుజంగవాంతములు మారుతముల్ పొలయంగ గృతాంతముల్,।
చెలియరొ! జీవితాశ యెటు చేయుదు నాకిఁక? మావిమోకయా।
దల నిటు మంజుగుంజిత మదారత సల్పెడు నీద్విరేఫపుం।
బిలుకయు నక్కటా! యొకటఁ బిల్చుచు నున్నది నాదు ప్రాణముల్ ;॥ ౨౮

క॥ హాలాహలంబుతో సరి । పోలెదు, ప్రాణాపహరణమున నామది కిఁకన్ ;।
బేలతనంబున నెవఁడో । ప్రేలెను నమృతాంశుఁ డని, భువిఁ గనుఁజందా! ౨౯

తే,గీ॥ పాటిపోవు పెట్టపావురాయిని బట్టి, । కూజితమున దానిఁ గూడ కునుకు।
కలరవంబు నెమరు నిలుపు నేఁగని, కల్కి । మొలకనవ్వుతోడ మోము వాంచె;॥ ౩౦

క॥ రూపడఁచు దెసలచీఁకటిఁ, । దాపార్తుల తాప మార్చుఁ, దామరసిరులం।
దేపకు ముద్రించుఁ,జకో । రోపవ దృశ! యుష్మ గాననోద్భూత రుచుల్ ;॥ ౩౧

చ॥ కుచకలశంబులందుఁ, గొనగోరను నే రచియించు నంకముల్ ।
ప్రచురముగా, నొడల్చ్య గదుపాఁగఁగ మెల్లనఁ జూచుకొంచుఁ, దా।
నచటిసమీపబాలకమునందు మొగం బిడు నన్నుఁ జూచి, బా।
ల చకితనమ్రగాత్రి యయి, లాఁగొకటన్ జొరఁబాటె లోఁగటన్ ;॥ ౩౨

క॥ అడుగఁగ నడుగఁగ నాకుం । గడజాముస వచ్చి నిద్ర గనఁబతిచినసా।
పడఁతుక చుబుకము మెల్లన । బుడుకం బోఁ, దయ దొలంగఁ బ్రొద్దకటకటా;॥ ౩౩

క॥ వదనమునకుఁ దనచుబుకము । నెమురుగఁ గదియించి, నాదుహృదయము మీఁదన్ ।
ముదితశయనించి, యింద్రుని । పడివిని నాఁ డట్లు క్రిందుపడిచినది గదా!॥ ౩౪

ఉ॥ మానశరాసు నాలమున సోలినముద్దులగుమ్మకమ్మ నా।
నానపద్మమందు నుదయం బగుచారునకారముం బలెన్,।
మానితసాంగవేదపఠనం బల భారతపాత మైన,మ।
న్మానసవేదనాపహరణం బొనరింపఁగ నేర దంతగన్ ;॥ ౩౫

క॥ లవలిం గబళించుఁగదే, । యవలీలను దావకీన మగునునుఁ జెక్కుం।
గవ;యవిరళముగ వగపులు । ధవళాంబుజనివహమునను దావలముగొనున్ ;॥ ౩౬

ఉ॥ చాలఁగ నివ్వటిల్లు నెలజవ్వనపుం బనిచేత జంకుచున్,।
శీలము శౌర్యమున్ బలముఁ జెన్నగు కాంతియుఁ జూడ నుంకుచున్,।

జాలుపు పేరినారిసరసస్తుతిపత్మలలోచనాబ్జముల్, ।
మీలనమున్, వికాసమును, మేకొనెదున్ రఘురాముముందటన్; ॥ ౩౭

క॥ ముక్కంటిచాప మెక్కిడి, । పొక్కడుబంధుగులతాపమును మానిచి, మా ।
చక్కనిసీతాయిని, దా । నక్కట! యీయన వివాహ మవునో కాదో? ॥ ౩౮

క॥ వరుఁడు నవోఢను, భుజపం । జరమున నేకాంతమందు సంధింపఁగ, న ।
త్తరుణమున నె వలఁ జిక్కిన । తరుణహారిణి వోలె, బాల తత్తఱపడియెన్; ॥ ౩౯

తే.గీ॥ సారెఁ గొఱలితి నుపసిషత్సార మెల్ల! । గీతయును మన్ననఃపదానీత యయ్యె! ।
నైన నాయంతరంగంబులోననుండి । యంగనామణి వెలుపలి కరుగ దహహా! ॥ ౪౦

క॥ అకరుణహృదయుఁడ! ప్రియుఁడా! । యిఁకమీఁదట నిన్ను విడువ నే నెపుడనుచున్ ।
సకియొక రాజ్జము పట్టుక, । వికలాత్మ యొకర్తె యాలపించెను జాలిన్; ॥ ౪౧

క॥ ఎల్లప్పుడు గన్నులకై । మల్లడిగొనుమనసుతోడ మాపటిదాఁకన్ ।
జల్లమ్ము గొల్ల పిల్లకు, । నల్ల నిరతనమ్ము వీథినడుమను దొరకెన్; ॥ ౪౨

క॥ రూపారుచి నిరసింపను । గోపాలుని మోముకాంతి గొఱలెడు చెలికిన్, ।
సోపాధికలోకము పయి । నాపాటలె సరుచి, కటకటా! తృటిమాత్రన్; ॥ ౪౩

క॥ హేమాభము నా మే నని । యేమిటికే చెప్పకొనెద వెఱుఁగవు కట్టా!
కోమలి! యిది చిచ్చుఱకిన, । నామీఁదటఁ గాదె సాటి కర్హత గలుగున్? ॥ ౪౪

క॥ మెదలుచు నౌత్సుక్యంబునఁ, । గొదుకుచు సిగ్గునను సారెకున్, బడ కింటన్ ।
మెదటికలయికను జెలువునఁ । బొద లెడుగోనాశ్చయవములు భాసిల్లున్; ॥ ౪౫

తే.గీ॥ గౌరవమును గలువగంటులగుబ్బల । పాలు సేసి, లాఘవమును బొందు ।
నట్టికోడెకాంద్రయవివేకధైర్యంబ! । నీకు వందనంబు నే నొనర్తు; ॥ ౪౬

ఆ॥వె॥ బాల్య మెల్ల జాఱి పరువంబు మొలతేర, । నుడువునడుములయందు, నడలయందు, ।
విభ్రమములయందు, వింతమాధుర్యంబు । గలుగుఁ జుమ్మి, వాలుఁగంటులకును; ॥ ౪౭

తే.గీ॥ అంచితాన్యోన్యదర్శనాహ్లాదవిరహ । మునను బోలెను, జంచలంబులు నతాంగి ,
భాసురాలోకనంబు లపారకాంతి । పూరసౌభాగ్యలక్ష్మికిఁ బుట్టినిండ్లు? ॥ ౪౮

క॥ తెలిన తనగురుజనంబుల । కుఱఁగట నుండంగ, నేను గొట్టఁ దలంపం ।
జిలు పెల్లలఁ ,గొననాలుకఁ । గఱచుక వారించె నన్నుఁ ,గనుసన్నలచేన్ ; ॥ ౪౯

క॥ నయనాంచలావమర్శం । బయినను మును సయిఁపలేని దాలింగితమై ।
ప్రియుచేత ,నూర కుండెను । బయిదలి , యూరికే నతెండు పయనం బగుటన్ ;॥ ౫౦

తే.గీ॥ మానమునఁ బెడమోమును బూని నిదుర । గూరినదివోలెఁ బ్రియురాలు కుంచి మెడను ।
బాహువల్లరు లొక్కింత పైకి నిగుడ:। చెలువుచేవమ్మి దఱితఱ్ఱఁజెక్కఁ జేర్చె॥ ౫౧

కం॥ కనువిరిశామరదోయిని । నొనరిన పేరాస డెంద మయ్యెల లూఁగం।
గను, గస్తురిబొట్టునెపం । బునఁ, దుమ్మెద నీదునుదుటఁ బొలుచుం గలికీ!॥ ౫౨
ఆ,వె॥ పెద్ద లెట్టకేనిఁ బెనిమిటియొద్దఁ బ్ర । వేశపెట్ట రాత్రివేళఁ దన్ను,।
నేమి జరుగు నొక్కొ యింక మీఁదట? నని । శంక నొందు చుండెఁ బంకజాక్షి;॥ ౫౩
చ॥ మరుఁడు విచారసంకుచితమానసుఁ డయ్యె; సఖీజనంబు కాం।
తిరహిత మయ్యె; వల్లభుఁడు స్నేహసమాకులుఁ డయ్యె; వీని కే।
మరసి హితంబుగాఁ గొనిన నాదట నీ కొకమాట చెప్పెదన్;।
బొరయకు మానమున్; ముగుద! మోమిది చంద్రవినిర్జితం బగున్;॥ ౫౪
మ॥ తొలుతన్ వీనులయందుఁ జేర్చుకొను చెంతన్ నొవ్వునన్ సీత్కృతిన్।
బెలుచన్ సల్పుచుఁ, దిర్యగావలిత మోనెమ్మోముతో నొప్పను।
గ్నలిచేదామరచెర్ద్యముల్, సుకృతపాకంబుల్,చవిం జూచి తో।
లలితోత్తంసమఁ నీకుజన్మ మఖిలశ్లాఘాపూర్వ మై భాసిలున్;॥ ౫౫
ఉ॥ రాతిరి యయ్యె;రేదొరకరంబుల నిండె దిగంతరాళముల్;।
నాతుక లింద్రియం దొడలులన్ నగలం గయిసేసికొంద్రు; నీ।
వీతఱిఁ గూడ నీసున నొకింతయు మానము మాన కుంటివా,।
హా! తనుమధ్య! ముగ్ధ! భవదంగము వాడును దూఁడుమించుమన్;॥ ౫౬
ఉ॥ మంగళవాక్యముల్ జనులు మాటికిఁ బల్కఁ, బ్రయాణవేళ మో।
మం గదియించి కేళిగృహాప్రుంగిటిచెన్, జిగిమోవి యూర్పటా।
విం గసిగందఁ, బిచ్చలెడువెచ్చనిబాష్పపునీటఁ జిన్నెచ;
న్నుంగవ దోఁగ, వల్లభుఁ గనుంగొను బాల, విలోలనేత్రయై;॥ ౫౭
ఆ,వె॥ జీవితేశ్వరుండు దైవవశమున నా । నయనములకు దూర మయిన దాఁడి,।
యస్మదింద్రియంబు లాత్మకృత్యములందు । నాదరంబు లేని వయ్యెఁ; జెలియ!॥ ౫౮
ఉ॥ ఓసఖి!దూరదేశముననుండి సమాగతుఁడైనవల్లభుం।
డూసులు చెప్ప, నూఁకొనుచు నుండఁగ బల్లునఁ దెల్లవాఱె; నేఁ।
జేసితి రేయి జాగరముం; జెప్పఁగ లేనధికంబుగా నికన్;।
గాసిలదమ్మ నీ దినుప నాలుక; నన్నక! పల్కరింప కే;॥ ౫౯
క॥ రాలెడుబాష్పకణంబుల । లోలోపల నాఁపఁ, దారలు చలింపనిదే ।
ణీలోచననయనస్ఫుట । నీలాంభోజంబు లెపుడు నేఁ జూతు నొకో?॥ ౬౦
తే,గీ॥ తేడిచూపులయమ్ముద్దుఁ జేడె, నాదు । కంటఁ బడకేని, లక్ష్మణా! కలుగు నేమి।
ఫల మచేతన మైవనాబ్రదిమి నైన, । విఫల మైనట్టియీజగద్వృతమి నైన?॥ ౬౧

క॥ ఇలు సేర వచ్చి, చిలుకల । కొలికి, మరల సెలవుఁ గోరఁగొ వాళ్ళపయిం ।
బొలయించెను, గారుణ్యము । గల దయి, నయనాబ్జమాలికను మార్గమునన్ ;॥ ౬౨

ఉ॥ సీతనె వెళ్ళఁగొట్టితిని; జేసితి దోస మహో! హతుండ; న।
చ్ఛీతకరాస్య నన్విడిచి జీవితమున్ వనిఁ బూనునా? కటా!।
ఖ్యాతులమోము నే నెటులు గాంతును? వారలు నేమి యండ్రు న।
న్నాతతరాజ్య మిద్ది యడు గంటఁగ నీ; మనఁ గోర నే నఁకన్ ;॥ ౬౩

క॥ వలువ త సవతివసతిని। దొలఁగి యరుగుదెంచి, సరసఁ దోఁపంగఁ బ్రియుం।
డెలుపు గడకన్నులను బిలు। బిలు నావిర్భూత మయ్యె బిసరుహవృశరున్ ;॥ ౬౪

క॥ పదముల నపరాధక్షమ । పదముల వ్రాలఁగనె ప్రియుఁడు, భామామణికిన్ ।
సుదలఁ గనుదామరల మును। పుదయించినయరుణకాంతి, యొకట శమించెన్ ;॥ ౬౫

చ॥ లలవలలోనితాలిమి వెలారుచువెన్నునమేనిచెన్ను, క।
న్నులఁ దనుపారఁ గ్రోలఁగ, మనోహరబాలకురంగనేత్రకున్,।
బళిర! చిరాపరాధకరణస్మరణంబునఁ జేసి యెంతయుం।
బలిసిన దయ్యె, నయ్యె క్షణప్రాహుణికం బపు డెల్లరోషమున్ ;॥ ౬౬

తే,గీ॥ రమణి! మత్ప్రతికూలుఁ డౌరాజువలన,। నకట! సంప్రాప్త మైనమహాభయంబు।
వారణం బొనరింపుము, పాంథుఁడైన । నాకు, నీకడ వాసదానంబుఁ జేసి;॥ ౬౭

క॥ రవగాలిఁ గీలిగను, మణి । భవనము వనముగను, విరహాధరమునఁ జేత।
ప్రవికలతఁ జెంది తలఁచుచు, । శివశివ! చలి నేలమీఁదిచేఁపను బోలెన్ ;॥ ౬౮

క॥ కాలాగురుద్రవంబును । హాలాహలముగఁ దలంచు; నయనంబును ద।
చ్ఛాలామణి, నీలాంబుజ । మాలను వాలియును బోలె మది భావించున్॥ ౬౯

క॥ ప్రియుసంకేతస్థలమున । కయయో! విధివంచితాత్మ నయి పోనయితిన్ ;।
బయి నిఁక వల రాయఁడు మన్నియ, న న్నెటు సేయువాఁడొ నే నెఱుఁగఁ; సెలీ!॥

క॥ విరహావికలాత్మ యై, ప । ల్మరు దయితా! దయిత! యని విలాపించుచు సుం ।
దరి, చేర వచ్చుతతిఁ బ్రియుఁ, । బరిచయ మొకయింత లేనిపగిదిం జూచున్॥ ౭౧

శా॥ దారిద్ర్యంబు భజించుఁ జంద్రుఁడు, నితాంతమ్లాన మా రేక, యే।
పారుం గైరవకాననంబులను సత్యాంతంబు మాలిన్య మెం।
తే రాజిల్లు దిగంతరంబులు, సుదృగ్బృందంబు మోదిల్లునో।
సారంగాక్షి! ముఖాంబుజంబున వికాసశ్రీని నీ వొందినన్ ;॥ ౭౨

ఉ॥ గందపుఁ జెట్లఁ ద్రాఁచులమొగంబుల వెల్వడినట్లు, గాడ్పు వీ।
చుం దపియించుచున్; గనుల నేర్పుఁ దలిర్చినతీయమామిడుల్ ;।

క్రందుగఁ జిల్కఁ గూజితహలాహల మక్కట! యీపికాళి; యే।
చందమునం దృజింప దనుసంతతి బాలమృణాలకోమలన్?॥ ౪౩

ఉ॥ మా పిఁద వచ్చెఁ; గామినులమానస మువ్విళు లూరఁ జొచ్చె; నే।
రూపున నాదుమానసము సురుంగక యింకిట నిల్చె? నంచు, లో।
లోపల నిట్లు తామరసలోచన దాఁ దలపోయు చుండఁ, బూఁ।
దూపులపాదుసాగొడుగు, దోఁచె సుధాకరబింబ మంతలో;॥ ౪౪

చ॥ వలపునఁ గాంత, లోపలికి వచ్చెడువేళవ పెల్లు మాటఁగాఁ,
జెలువునికన్నుఁదామరలు చేతులతోడను మూసె, నాటగా;
లలితపుఁబద్మినీపరిమళంబులు దొంగిలి తారు నాలిగా
లులవలనం గ్రహించెను వెలుంగులతోఁ డుదయించు టాతఁడున్;॥ ౪౫

మ॥ అతిదూరంబున విస్మయస్తిమితమై, యావెన్కనీపస్ఫురి।
జ్ఞతఁ జాంచల్యముఁ గాంచి, మీఁదఁ బరితస్సంవర్ధితద్యోతముం।
ప్రతిపాదించి, కురంగలోచనసు నేత్రం బాల లజ్జావిఘూ।
ర్ణితతారం బగు, నే గురుప్రకరమున్ వీక్షింపగా నేగినన్;॥ ౪౬

చ॥ పులకమూ లంకురించెడుకపోలము లే మెలమెల్లఁ బుట్టె, లోఁ।
దొలఁకెడుపిన్ననవ్వు ముఖతోయజకాంతిని దొంతు లుంపఁ, బె।
ల్లొలికెడుగోస్తనీఫలరసోరుఝరిం బురుడించుమాధురిన్।
బలికెడునామృగాక్షికలభాషణముల్, ప్రణుతింప శక్యమే?॥ ౪౭

శా॥ రాజుం గానొనరించె మున్ను సువిచారం బేది యెవ్వండు ని।
న్నో శైవాత్మక! యావిధాత, దితశక్త్యాత్నాహుఁ డయ్యెన్ జరన్;।
భ్రాజన్మాతనధాత మన్మనుఁ డఖండం బీజగత్ప్రాభవం।
బోజస్ఖంజననేత్రవక్త్రమునకున్ యోజించు నిత్యశ్రికిన్;॥ ౪౮

శా॥ తే నెల్చిందుట దృష్టిలిందముల బందిం బెట్టునంచాంగనా।
నూనుగాత్రిమణిమోహనాంగకరుచుల్, చూపట్టులే యాదిగా,।
దానన్ వచ్చెఁ గులీనకాంతలకు, దీర్ఘశ్వాస మాస్యంబునన్ఁ,
లో నత్యంతము శూన్యవృత్తి, వెలిడాలుం గర్ణమూలంబునన్;। ౪౯

చ॥ రమిగాని కృష్ణలీలలను దా విని గోపకవృద్ధగోష్ఠి, లేఁ।
జెమరు గగుర్పనుం బొడమచెక్కులతోఁ గులకాంత, తత్క్షణం।
బమరికగాఁ, గరాళిగరళార్చులు గ్రీయుముహోహింభాగము।
ధ్యమున నతం డఖండధృతిఁ దాండవమాడుట దెల్పు వింతగన్;॥ ౫౦

మ॥ సరవిన్ బాల్యము జాఱి, మేన ధృతవిశ్వప్రాభవుం డారతీ।
శ్వరుఁ డారూఢుఁడు గా, ఘటిల్లెడు దదాశ్లేషం బనాఁడు, నెమ్మోమునన్ ।
బరిపూర్ణేందుత, మందహాసమున నవ్యాజామృతాక్షేపముల్ ,।
బరమార్థంబు కనుంగవన్ బఱఁగెడిం బంకేజతాదాత్మ్యమున్ ;॥ ౮౧
చ॥ చెలి నవచంద్రరేఖవలెఁ జిక్కియు, జిక్కని చెల్వుతోడఁ జే।
శలజలనీలికారచితశయ్యను జెందియుఁ బవ్వళించి, పే।
రలమటఁ దోఁగు చుండుతఱిఁ, బ్రాణవిభుం డరుదెంచి చెంగటన్ ।
నిలిచినఁ, దియ్యమాపులనె నెయ్యము దోఁపఁగ సత్కరించెడున్ ॥ ౮౨
ఆ॥ వె॥ చెలియమోవిసొబగు చిగురాకు రాకొట్టు ; రామమోము చందమామఁ గేరు ;।
బోటిమేనినిగ్గు సాటి లే కొప్పారు ; నీవిధాత సేయఁ డీపధూటి ;॥ ౮౩
చ॥ ఒకమఱి వీడ్వడం బలుకు, నొక్కపు డూరక యుండు, నెందు నిం।
చుక తగులంబు లేనివడమూ పొకచోఁ బఱచెందు, నూరుపుల్ ।
సెక లెగయన్ నిగుడ్చు, ధృతిఁ జేకొనఁ డేమియు సంగకంబులన్ ,।
వికటవిదేహజావిరహవేదనచే దశకంఠుఁ డక్కటా !॥ ౮౪
క॥ ఉదయించెను శశిమండల।ము ! దహించెను విరహిహృదయమును ; మదనుని దా।
ముదలను, మానసతీజన।ము, దలను బెనుమానికమును బోలెను బూనెన్ ;॥ ౮౫
చ॥ కలువములోన నూఁగునునుగాటుక తీరున, నింగి నీలమై।
యలరును, బాంధలోకహృదయంబెటఁ గన్నఁ గఁగంబు రక్తమై।
తలరును, ముద్దులేఁగొమలపల్కఁగ పోలను లక్షితాలు మన్ ।
వెలరును, వెల్ల తేజిదొరవిల్లును దాను బయోద మేగుదేన్ ;॥ ౮౬
క॥ ఫుల్లాంబుజముల నిండిన దల్లద లలకింపు తొలఁకు ; నకటకటా ! నా।
యుల్లంబుఁ గాల్చుచున్నవి।పల్లవపదలోచనములు, పదరకు ; సఖుఁడా !॥ ౮౭
క॥ ఇప్పుడును మానవు కోపము ; ద్విపగమనా ! మేఘమాల దివి దోఁచెను ; నా।
నప్పురూప మాత్రియోక్తులు,।చపలాక్షీయపాంగరాగ సంపదఁ జెలిచెన్ ;। ౮౮
ఉ॥ సుందరి ! మందహాసమున శోభిలునీవదనంబుఁ జూచి, యా।
నందము నొందుచుండఁగ ఘనంబుగఁ దేటలరవింప మందు, నే।
మందును జంచలాక్షి హరిణాంకుఁ డటంచును శంకసేయుచున్ ,।
సందడిగాఁ జకోరములు చంచుపుటంబులఁ జప్పరించెడున్ ;॥ ౮౯
చ॥ సరసపు కవ్వుగా దిది ; ని సర్గమనోహర వర్ణవికాస మె।
వ్వరు మెఁగ నుంద్రు దీనిని? సువాసనలన్ దనల్లుపుష్ప మ।

చ్చెరువు, చనుంగవా యిది? పసిండిరుచుల్ గలపంగ్గగుత్తి; య।
ద్దిర! నిరతాళిసేవ్య మగుతీవియ; ముద్దియ గాదె దారయన్;॥ ౯౦

ఉ॥ భీకరభండనాభిముఖభిన్నసృకికియదుగ్రశూరడీ।
గ్ణీకృతమధ్యభాగబిలదృశ్యఖనీలిమఁ దెల్లలోకమున్।
జేకొని నిష్కకల్ చెరుగుచేతుల, మ్రింగుచు దోఁచు వేవెలుఁగ
గీటు కొంచ లేక, పశు వెవ్వఁడో వీని శశాంకుఁ డం చనెన్;॥ ౯౧

చ॥ నలుపును దెల్పు నిప్పి, యెలనాగకనుంగవరూపు గాదు సూ;।
హాలహలసారమం బ్రవిమలామృతపూరము నిశ్చయంబు; నా।
పలు కిది కల్పితం బనెదుపక్షమునం దవి సోఁకునంత నే।
కలుగఁగ నేల మోహము, నఖండసుఖంబును, గోడెకాంద్రకుణే?॥ ౯౨

క॥ భ్రమరంబో, హరిణంబో, । రమణీయవిలోచనంబొ, రాజిలు నిచటన్;।
కమలంబో, కమలారియొ, ।కమలాయతనేత్ర నెమ్మొగంబో? దెలియన్;॥ ౯౩

క॥ పలపలనిముత్తెములు చు । క్కలు; వలిపము వెన్నెలలు; మొగము నెన్నెల; నా।
యెలనాగ! నిన్ను, వెన్నెల । పులుఁగులలోలిప్రు నెన్ని మెప్పున్నమ వంచున్;॥ ౯౪

క॥ రూపామృత, నాభిభ్రమ,।వ్యాపకకచభుజగ, చంచలాక్షి, నిమజ్జ।
త్తాపస, యీతరుణీమణి, । యేపగిదిం దాఁటరానియే ఱుఁగ జుమ్మీ;॥ ౯౫

క॥ కెమ్మోవిరుచులతోడను । సమ్మిశ్రము లయినదంతనయకాంతులు, నీ ।
నెమ్మోముఁదమ్మియందుం, । గొమ్మా! కేసరములట్లు కొఱలుం జుమ్మా;॥ ౯౬

క॥ పలుకుకురుడాలు నెపమునఁ । గలికిరో! కింజల్కములు ప్రకాశిల; నిదిగో!
నలకలపేరిటితుమ్మెద । పిలుకలు, మకరందమందు దప్తేత్తి నహించెన్;॥ ౯౭

తే॥గీ॥ లలితిలోత్తమ కెన ద్రైనహరిణశాబ । నయనచేతను, రూఢిగా నాదుమాన।
సంబునకు, నిం దు కైన భేదంబు లేక, నాకనీకాశ మయ్యె మానసజగంబు;॥ ౯౮

ఉ॥ అంకముపోలికన్ నుదుట నంచము మీరఁ, గురంగనాభికా।
పంకముఁ దాల్చునీమొగము బాగుగఁ జూచి చకోరవారముల్,।
పంకజనేత్ర! మోదమునఁ బల్లవితంబుగఁ బక్షమూలముల్,।
శంక వహింప కిం దికయుఁ జంచుపుటంబుల నల్లలార్చెడున్;॥ ౯౯

క॥ కమలము శిశిరమునను బలె, । నమృతాంశునిమండలం బహంబునఁ బోలెన్,।
రమణీమణి! నీవదనము । కొమరొప్పదు లేశ మయినఁ, గోపముపేర్మిన్;॥ ౧౦౦

క॥ తుమ్మెదలు మొదలు విప్పం । దమ్మియుఁ బోలెను, నధీరనయన మ్మగునా।
కొమ్మనుగముఁ గాంచిటనా, । కమ్మనివిలుకాఁడు కినియుఁ గాకే మటుపై?॥ ౧౦౧

తే॥గీ. అమృతమయమూర్తి, కాచకోరాక్షి, కకట! । నన్ను వ్రజకఠోరాత్ము, నంటఁగానిఁ ।
గాఁగ సృజియించినట్టియాకమలభవుఁడు, । తెలివి గలవాఁడు కాఁ డని పలుక వచ్చు ;॥

క॥ పైదలి ! నల్లనిచిహ్నం । బేదో నెన్నుదుటఁ దోఁచి యొసఁగెడునీమో ।
మాద మఱచి లోఁ దుమ్మెద । బోద నిదురపోవుతమ్మిపూవుం బోలున్ ;॥ ౧౦౩

తే । సీ॥ అద్వితీయుండఁ గాంతిచే ననుచు నీవు । మిన్నుముట్టెదు ; గర్వమేమిటికిఁ ? జంద్ర!
మందమతి ! పంచకోటిభూమండలంబు । చొచ్చి శోధించి యెవ్వఁడు చూచినాఁడు?॥

క॥ నీలాంచలసంవృతమై । బాలకురంగాక్షిమొగము భాసిల్లుఁ గదున్, ।
కాళిందీనదిఁ దోఁచిన । లాలితహరిణాంకమండలంబుం బోలెన్ ;॥ ౧౦౫

ఆ॥ వె॥ గుబ్బచంటిమీఁదఁ, గుటిలకుంతలచెరఁగు । నుండి వ్రేలువలక మొప్పమీఱు ।
చుండె, రేవెలుంగుమండలంబుననుండి । పైఁడికొండఁ బ్రాఁకుబాము వోలె ;॥ ౧౦౬

తే॥గీ॥ పూవుగుత్తుల నొరగినలీవ కతివ ! । స్తనభరానత వీ వెట్లు సాటి వయితి ।
వల్లి, గర్వితురాల ! శోణాధరకును । సాటి యగు నీకుఁ, బల్లవసహిత లతయు ;॥ ౧౦౭

క॥ మంజరుల నొరగుతీఁగల । రంజిల్లెడునీవనాంతరము సేవ్య మగున్, ।
మంజులకుచభారానత । కంజాతేక్షణలు మనసు గలఁగింపనోపెన్ ;॥ ౧౦౮

ఉ॥ ముద్దియ నేను వచ్చి ప్రమోదము చేసెను, రాత్రి యంతయున్ ।
సుద్దుల ముద్దుముచ్చటలఁ గొల్లుఁగఁ బొల్లునఁ దెల్లవార్చె, తాఁ ।
బ్రొద్దుటిమోముఁ దావికిని మూఁగి యళుల్ రొద సేయఁ జొచ్చినన్, ।
నిద్దుర మేలుకొం దిపుడు ; నీరరుహానన గంటివే? చెలీ!॥ ౧౦౯

ఆ॥ వె॥ సకియ ! యప్రమేయశక్తిసంపన్నత, । సుప్రసిద్ధుఁ డయిననూనశరుని ।
మహిమ, నీదువదనము హిమాంశుభావంబుఁ, । గనులు కమలసదృశతను, వహించు ;॥

ఆ॥ వె॥ కనుల మీనవలియుఁ, గచమున శైవాల । వలియు, మృదులపాణిపాదములను ।
ప్రస్ఫుటారవిందవలియును, సరస యా । చారుగాత్రి యామె సరసి గాదె?॥ ౧౧౧

క॥ ఓరోరి వెడఁగుఁ బాంథుఁడ ! । యీరీతిని బరితపించె దేటికి నిచటన్ ? ।
చేరు పయోధరసన్నిధి ; । నారాటం బెల్ల నీకు నంతన తీఱున్ ;॥ ౧౧౨

క॥ అతిమాత్రతన్వి యానా । సితలోకయు, నైనయల్లచెలియం గనిరన్ ।
మఱి నిది సౌదామినియో, । సితయామినియో యటంచుఁ జెందరె శంకన్ ?॥ ౧౧౩

తే॥గీ॥ తొగరుజిగిపాణిపాదముల్, నగుమొగంబు, । నమరి విలసిల్లునీకోమలాంగిఁ జూచి,
చిగిరించినతీఁగయో, వికసితపయోజపద్మినియొ, యంచు సందేహపడరె జనులు?॥

క॥ కన్నుంగవ నందం బగు । నన్నులతిలమిన్నమోము నందఱుఁ గనుచున్, ।
గ్రన్నన శంకించిరి సం । భిన్నాంబురుహంబొ చంద్రబింబమొ యనుచున్ ;॥ ౧౧౫

క॥ బంగారుసీరుచాయను। రంగారెడురమణితోడిరాముం గని, సా।
రంగంబులు గాన సటిం। పం గడఁగు వెఱుఁగుతోడియ బ్బనుబుద్ధిన్;॥ ౧౧౬
క॥ జను లంద ఱిమెఁ గనుఁగొని। యనుదురు వనిత యని; వారి న ట్లనుకొ ని।
మ్మనుకొనియెద నే, నిది యువ। జనపరిణతచిరతపస్య, సర్వ మటంచున్;॥ ౧౧౭
ఆ॥ వె॥ నగుమొగంబు గలుగుసొగసరి నామె, న। చ్చటఁ జకోరవారచంచరీక।
సంచయములు గాంచి, సమధికసంతోష। తోయరాశియందుఁ దొప్పఁదోఁగ;॥
క॥ స్మితసుషమాలేశము నం। చితవదనాబ్జమునఁ దాలిచెవ వెపు డపుడే।
సతి! యీజగ మఖిలంబు వి। జిత మయ్యెడుఁ బంచబాణుచే, ననుకొందున్;॥ ౧౧౯
తే॥గీ॥ అమలయమునాజలంబుల నర మునింగి, । గొంతుకల నెత్తి కూసెడుకొంగ లొప్పెఁ
జిమ్మచీఁకటి పగఁ బట్టి తమ్ము బ్రమింగఁ,। జెల్లు వాపోవుజాబిల్లిపిల్ల లనఁగ;॥ ౧౨౦
క॥ అన్యోన్యసంగసుఖమునఁ। కన్యామణివసన్నదోయి గన నున్నతిఁ, ద।
ద్ధన్యత్వంబున కోర్వమి, । హైన్యంబును బొందె మధ్య మని భావింతున్;॥ ౧౨౧
క॥ సకలజనమోహకము,నీ। చికురంబులపేరిచిమ్మచీఁకటి, ముఖచం।
ద్రకరాప్రచారమునవో, । సకియా ! జిగి మిగిలి నెగడు సత మని తలఁతున్;॥ ౧౨౨
తే॥గీ॥ పగలు రేయును గుత్తుకబంటినీట। నర్కునారాధనము సేయు నబ్జపంక్తి;।
పక్ష్మలేక్షణవక్షోజభావమునకు। ఘోరతప మాచరించు నోకో తలంప?॥ ౧౨౩
॥వె॥ ఘోరవిరహవహ్నికుండంబు నాఁ దగు। నీదుహృదయమునను నీరజాక్షి!
తపము సేయుచున్న దిపుడు ముక్తాహార। మెనయఁ బ్రియసమాగమైకసుఖము;॥
శా॥ లావణ్యంబున కాకరంబుగ, ననల్పప్రౌఢి నీమోముఁ దాఁ।
గావించెం జతురాస్యుఁ డైన, నుచితజ్ఞత్వంబు గానంగ రా।
దావం తాతనియం దదేమనిన, సారంగాక్షి! నీ వుండఁగా।
రేవెల్గున్ మఱి రాఁజేసెను గదా, రిక్తున్ గళాహీనునిన్;॥ ౧౨౫
ఆ॥ వె॥ సకియ! నీదుగుబ్బచనుదోయినడుఁజిక్కి, । గాన వచ్చుమానికంబు వొలిచె,।
సానురాగ మైనమానస మాత్మేశుఁ। గాంచ, వెలికి నిర్గమించె ననఁగ;॥ ౧౨౬
క॥ జగదంతర మమృతమయం। బగుకిరణోత్కరముచేత నహహా! నిండెన్;
మృగనయనమొగము నెవమున। దొగరాయఁడు, జిగి దొలఁకఁ దోతెంచె నొకో?॥
చ॥ అమవసచిమ్మచీఁకటియు, నచ్చపుఁబున్నమచందమామయున్,
గమలములున్, శరద్విశదకౌముది, కాంచనకోరకంబు, వి।
భ్రమమును, నెప్పు డేని యొకతూరి జగంబునఁ బొందినన్ సమా।
గమ మపు డించుకంత గజగామినిమోమున కెంతు సామ్యమున్;॥ ౧౨౮

క॥ ఓదయిత! మాను నీమవి । పాదం బని, ప్రియుఁడు వలుక సాదరఫణితిన్,।
ఖైదలికిఁ గనులబాష్పము, । నూఁదినమదిలోనిమాన మొక్కట జాఱెన్;॥ ౧౨౯
తే॥గీ॥శంబరాసురగర్వభంజనునిసుప్ర । సిద్ధసామ్రాజ్యపట్టాభిషేకమహము ।
వేళ, లోకంబులకు నెల్ల వెల్ల నఱచు । జోక, నొప్పారె రాక, సుధాకరుండు;॥
క॥లోలాలకావృతం బగు। బాలామణియాననంబుఁ బరికించి, భ్రమ।
ద్రోలంబసంకులం బగు। నాళీకము సంస్మరింతు నాహృదయమునన్;॥ ౧౩౧
క॥ గురుజనములతో నరుగుచు, । దరహాసము మోముఁదమ్మిఁ దళుకొత్తను, సుం।
దరి దిరిగి చూడఁగా, నది । పరుఁ జంటం డుస్సి చనెఁ బ్రపంచంబునకున్;॥ ౧౩౨
తే॥గీ॥బహుళశుభంజరీటభంగభాగ్యంబును । గలికికన్నుదోయి గాంచుఁ గాక,।
నిత్యశోభ మైననెమ్మోము, భంగుర । సంపదబ్జమునకు సాటి యగునె?॥ ౧౩౩
క॥ తెమ్మెర, గందము, దూఁడుల్ । దమ్ము లుశీరమ్ము, శైవలము, నపగతశై।
త్యమ్ములుగఁ దోఁచు, విరహవ। రమ్మునఁ జైతన్య మెడయుప్రాణుల కహహా!॥ ౧౩౪
క॥ తనకరముల నిమురుచుఁ, బ। ద్మిని ముద్రితవదన నల్ల మేల్కొలిపి, కరం।
బనురాగపూర్ణుఁ డగుచుం । దనరాఱెడు భాస్కరుం డుదయకాలమునన్;॥ ౧౩౫
ఆ॥వె॥ మ్రొక్కి వినయవచనముల బతిమాలుచు । నడ్డగించినను, మహాగ్రహమున।
వెడలిపోవునన్ను, బ్రేలిసన్న మెలంగు । పిల్లికూనచేత, వెలఁది యాఁగె;॥ ౧౩౬
చ॥ అమృతముఁ జిల్కుచుండు భవదానన మోననఁబోఁడి! యంతటన్,।
సుమశరచాపసన్నహిమ సుంతయునం గన డంతరాయమున్;
తిమిరముతో మహీప్రజకు దృష్టులతాపము గూడ రూపఱెన్;
రమణిరొ! శ్వేతుఁ డీశశి, నిరంతర మి ట్లుదయింప నేటికిన్?॥ ౧౩౭
ఉ॥చాల వివేకమున్ సుగుణజాలముఁ దాలుచువార లయ్యుఁ గో ।
ణాలులు, వారిహృత్పుటము, వాత్తురవారిని గేలఁ బూనకే।
చీలిక లింత లింతలుగఁ జీలుపఁ జాలువినీలవారిజా।
క్షీలసమానజాలమయచిత్రవిలాసము భాసమాన మౌ;॥ ౧౩౮
ఆ॥వె॥నివ్వటిల్లె నెపుడు నెలఁతకు నిండుజ । వ్వనము నవవిలాసభవన మగుచు,।
నవ్వు డాది గాఁగ, నిప్పు లేకయె, కోడె । కాండ్రమానసములు మండఁ దొడఁగె;॥
ఉ॥నూడదు కన్నులం దెఱచి సుంతయు;నవ్వుమొగంబుతోడ మా।
టాడదు; తాపకీనకథలం దది భ్రూకుటిఁ బూను; నంచు నీ।
జాడ, సపత్నిచేష్టలు నిజప్రియుతో నెఱిఁగించునంతి నే।
యీడెను భర్తకుం దనపయిన్ మును పుండినయిందుప్రేముడుల్;॥ ౧౪౦

క॥ హాలహలార్ద్రావలములు। హాలిక మకరద్విజిహ్వాములతోఁ బేటిగన్
నాళికవైరి; లోకుల। కేలా ప్రాణాంతహేతు విటఁకటఁ గాఁ దుండున్? ॥ ౧౪౧

క॥ సుకృతంబున సుకళత్రము, । సుకళత్రముచేత దొడ్డసుతులు, సుతులచే ।
నకలంకస్థిరయశ మ । య్యకలంకస్థిరయశమున నాకము, నొదవున్ ; ॥ ౧౪౨

క॥ ప్రభు వైనను యాచించిన, । లభియించును లాఘవంబు ; లలనామణి ! నే
నభిరుచిపడి యధరమునకు, । నభిభూతుండఁ గానె విముఖి వగునీచేతన్ ? ॥ ౧౪౩

ఆ॥వె॥ కొలఁకునందు ముంచి జలపూర్ణకుంభంబు । నెత్తికొనుచు వేగ మింటి కేగు
నీకుతటనిసుంజనిర్వ్యాత్తరూపసం । భోగ మొకమనోధవునకె యొసుక ; ॥ ౧౪౪

ఆ॥వె॥ పాంథ ! నీవలె నాప్రాణవల్లభుండు, ముండ్లఁ గండ్లను, గడగండ్లు పొందుచుండు;
నింతకన్నను గుశల మిం కేమి చెప్ప ? నిప్పటికి జీవములతోడ నిట్టులుంటి ; ॥ ౧౪౫

క॥ తరుణీ ! చిక్కితి వేటికిఁ ? । బరకీయోపంతమునను బని నీ కేమీ ? ।
పరితోషించెదఁ జెపుమా ; । తెరువరి ! నీలెఱుక నీకుఁ దెలుపును బొమ్మా ; ॥ ౧౪౬

క॥ ఆలోకింపక నీకుం । బాలిక, నత్యంతగర్వమును బొందకునే ;
బాలిక ! బహుఫలభరమున, । వ్రాలినలత లెన్ని లేవు వనములలోనన్ ? ॥ ౧౪౭

ఆ॥వె॥ ఉల్లసిల్లుచున్న దువిద ! నీ నెమ్మోము ; । కన్నుఁదమ్ములును వికాస మొందె
జలదమయముగాను జగ మెల్లఁ గావించు । నీలమేఘ మెచట నేనిఁ గంటె ? ॥ ౧౪౮

క॥ ఆసాయముఁ దోయముల ను । పాసించుచు సవిత్రుఁ, జిరతపశ్చరణమునన్,
గాసంతె యిపుడు సారస । మోసఖి నీముఖముతోడ నుపమం బొరసెన్ ॥ ౧౪౯

క॥ మందస్మితమధురంబుగ, । సుందరి ! నీమొగ మొకింత చూపించితివా,
డిందుపడు నిపుడె పుష్పశు । చందురు సామ్రాజ్య మెల్ల క్షణమాత్రమునన్ ;॥ ౧౫౦

ఆ॥వె॥ తెలుచు నవ్వుకొనుచుఁ, దనలోన నే మేమొ । యుల్లనల్ల మాట లాడుకొనుచుఁ
గోకనదముఁ జేసికొనుచు లోకత్రయిఁ । జూచు మన్యహాయి శూన్యసృష్టి ! ॥ ౧౫౧

ఆ॥వె॥ మధురసంబుకంటె మగువ ! నీయధరంబు । మధురతరము ; చానుపు మన్మథమున;
పపప, పదును నయయో ! పుపుపు, పుడమిఁ జొట్టు । సాకరాంబుజంబు నీకరమున ;॥ ౧౫౨

ఉ॥ అంగద సెట్టికేలకు నుపాయశతంబునఁ బ్రాఁకి సౌధమున్,
బొంగెడుపాలవెల్లినునువు న్నగుఁగన్నవసెజ్జ, నొంటి సు
ప్తాంగనుదాని మేల్కొలిపి, భీతమృగేక్షణ సస్మితాస్య రా
జాంగనఁ గౌఁగిలించు, నహహా ! సుకృతాత్ముఁడు నిశ్వసించుచున్ ;॥ ౧౫౩

క॥ గానము సేయును మధురము। గా, నంతటఁ దిరిగి యభిముఖముగాఁ బాఱుమనన్,
దో నెగయు, మరలు, దిరలును, । మానితకాసారములను మధుకరచయముల్॥౧౫౪

ఆ॥వె॥ నిరతరాగాతిశయమున, నేను వన్ను। సారె సేవించుకొలఁది, నాశ్చర్యముగను,
లలన మెలమెల్ల నన్నింటివలనఁ దిగిచి, । తత్త్వకథవోలె నన్నేకతానఁ జేసె;॥౧౫౫

తే,గీ॥ లోలమృగశాబనయన యిల్లాలు గానఁ। బడక యుండిన లోనఁ, జెప్పెడిది యేమి?
యఖిలసంపదలను బూర్ణ మగుచు నున్న, । భవన మది గాదు, నిర్జనవనమె గాని;॥౧౫౬

ఉ॥ గాలికి నిట్టటుం గదలు కాటుకనిగ్గులు దేరుముంగురుల్,
లోలవిలోచనంబులును, లోవలచూపుల నెల్ల నాచికో,
పాలిని గీము సేరుజవరాలివిలాసగతిం గనుంగొనం
దూలక నంటుకానిమది నూల్కొని తాలిమి నిల్వఁ జాలునే ?॥ ౧౫౭

చ॥ ప్రవిమలదంతకాంతిరుచిరంబు, సుధామసృణంబు, సంమజో
త్సవహరముం ద్వదాననముఁ, జక్కఁ సృజించినవాఁడు వారిజో
ద్భవుఁడు విపశ్చిదగ్య్రుఁడు గదా మృగశాబకనేత్ర ! యాతఁడో
యువిద ! దలంపఁ డేమి కతమో పునరుక్తముఁ జంద్రబింబమున్ ?॥ ౧౫౮

ఆ॥వె॥ సానుకంపములు మహానురాగంబులు। శీలశీతలములు చెలియనటుల
చిత్తవృత్తు లేమి చెప్పుదు ? నయ్యారె! । యస్మదీయహృదయ మపహరించె;॥౧౫౯

ఆ॥వె॥ అహిశిరోరత్నల నలకజాలము, నెఱ। వాఁడితూపురూపు వాలుఁజూపు,
తాను జంచలోపమాన, లోకంబునఁ। జాన యెట్లు సౌఖ్యసాధనంబు ?॥ ౧౬౦

తే॥గీ॥వచనమున నంశమాధురి, మృదుల మైన। హృదయమున నంత కారుణ్య మెసఁగు హరిణ
శాబలోచన! యిఁక యేమి చెప్ప మిపుడు। గుణగతులు నీవి వేఱుగా గోచరించు?౧౬౧

తే॥గీ॥ అనిశనయనాభి రామశోభాతిశయము। కలిమి గర్వించు నీదుముఖంబుతోడ,। దా
నిశను శోభావిహీన మా నీరజంబు,। నెటులు తుల సేయఁ దగు, నింతి యంచు నైన॥౧౬౨

క॥ సుకుమారతరము లగునం। గకములఁ, గుసుమముల శోభ కాంత [illegible]ంచున్; ॥
వికలించెను నాప్రాణము। లకటకటా ! కుసుమబాణుఁ డింపకతతులన్;॥ ౧౬౩

క॥ మురపిల్లు నలుఁదపిలుఁగుల। బరువునఁ, దెరువూను మృదులపద నడుచుచు ; న
న్నాగుణీమణిఁ గని యకటా !। మురపిల్లుకు నేను నేమి తోఁపనిబుద్ధిన్;॥ ౧౬౪

ఆ॥వె॥ మనసునిష్టూపనుండు మధురాపురప్రయా। ణాభిముఖుఁడు గా, వ్రజాంగనలకుఁ
బ్రళయసహ్న యయ్యెఁ జందువెన్నెలరేయి;। వారిరాశి యయ్యె వాసగృహము;॥౧౬౫

చ॥ శయనగృహంబు సొచ్చి, చెయిసన్నల నెచ్చెలి నల్లఁ బుచ్చి, నేఁ
గయికొని వీవనన్ విసరఁగా, గుపితాంగన, కూటనిద్ర నం
తయుఁ గను ముంచియున్, గనిదానివలెన్ గనుమోడ్చితోఁ, గడుం
బ్రియసఖి! డస్సితంచు నెనమీఁదఁ గదించె మదీయహస్తమున్॥ ౧౬౬

క॥ గమనము బాల్యములో మాం। ద్యము నొందెన్, దక్క మరేమి స్వాంతములో నౌ
ష్ఠము, హరిణీప్రేక్షకు, నితం। బము సర్వస్వంబుఁ దనర్చె మన్మథులోడన్॥ ౧౬౭

తే॥గీ॥ ఊరు పనుమాన వేష్య పూఁనొడలు కలువ। కాఁడ గ్రైయ్యఁగ; మాఁపేమి యాడపన్న
దామె స్వర్తాంతె మింక నీ వట్టి లుంచి,। చెప్పు మన్యచరిత్రంబు; చెలిమికాఁడ!॥ ౧౬౮

ఆ॥వె॥ పరిణయమున రామభద్రుండు పట్టఁగో, । స్వేదకంపములను సీతకరము।
సాంద్రహిమసమేతఝంఝూవిధూతప్ర। భాతవారిజాతభాతిఁ దనరె॥ ౧౬౯

తే॥గీ॥ అరుణమైనను బగడంబు నలకకంచు, । మృగుల మైనను జివురాకు గదిమి మైచు
నిరతిశయమాధురీరమానిలయ మగుటఁ, । దానకీనాథరదనోష్ఠ మోతలోదరి! ॥ ౧౭౦

తే॥గీ॥ అణిముత్యాలక్రోవలఁ గ్రేణి సేయు । కాంతిసుదరాంతఘుర్ణాంబుకణిక లామె
దంపనపుఁగాయనొసట్టిపై గూడి చెప్ప । రానియన్యోన్యశోభాకరతఁ దనర్చె॥ ౧౭౧

క॥ పగపురుషవృష్టిపాలిశి । దురహాతికన్ వెఱచి సీత దూఱెఁ బ్రియుహృదిన్;
జొరఁబడె నటఁడును బరనా । ర్యురగీభయమునను నామెయుల్లము సరగన్॥ ౧౭౨

తే॥గీ॥ అంగకము లిచ్చి మనుజాలప్రాణములను । గొనిన, నది యుక్త మగుఁ గాని;
నరసిజాక్షి! నయనపద్మద్వయంబుకోణమునొసంగి ప్రాణములఁ గొంట, నీకెదిపాడిగాదు॥

తే॥గీ॥ ముక్తియంబులసిరులకు ముద్రమ్ము లయిన । పంతముల చెంత వసియించి సంతసించు
నమ్మ, నతిసాహసంబునఁ జంచలాక్షి! । ముక్కుతల ద్రొక్కి నిలిచె నీముత్తియంబు॥

ఆ॥వె॥ నాసికాగ్రమునను నవమౌక్తికము గల్గి । భాసమాన మయ్యెఁ బడఁతిమోము,
బుధసమాగమమునఁ బోలు చుపుష్యమనాఁటి । లలితచంద్రమండలంబు వోలె॥

క॥ నీమేనిపసిమి చామక । వేమారుమిటికి వెజ్జుపీఁగుదు! ముగుదా!
నీమెయిచాయం బోలిన । హేమంబు దొరలు మంచవే యింటింటన్?॥ ౧౭౬

క॥ భువిని నరంకుచు లనఁబడు । కవులు, కుచంబులకుఁ బోల్పఁ గరికుంభములన్ ।
దవిలి చెలి! యేల వినియెద । వువిదలు విపరీతకథల నూఁకొందురు కా॥ ౧౭౭

ఉ॥ కోమలి నక్కుచేర్చి యది కోపముచేతఁ దిరస్కరింపఁ ద।
న్నామెుగ మైపడందఁ బతి; యమ్మెయి నాథమునంబు నొచ్చెనో
యేమొ గదంచుఁ దల్లడిలి, యేణవిలోచన వానివెక్కులన్
ప్రేమను ముద్దుఁ బెట్టుకొని, పెద్దయుఁ బొద్దు ఘటించె నా గౌఁగిటన్॥ ౧౭౮

క॥ కనుఁగొని హరిఁ, జేలచెఱం | గున వదనసుధాంశు మాటుకొను వ్రీలకున్,
జనితస్మరకంపవశం | బునఁ దత్సమయమునఁ బోకముడి బిగి సడలెన్;॥ ౧౩౯

తే॥గీ॥ మోవితోఁడిసమాగమమునను జేసి | రదనధావళ్య మరుణిమాక్రాంత మయ్యె;
నైన సిత మైన లోలాక్షి హాసితమునను | మరల నది జాతపక్ష మై మాఱు మలసె॥ ౧౪౦

ఆ॥వె॥ దొండపండుమోవి, తోయజంబులతావి, | గలుగునీదు నెమ్మొగంబునందు,
మణిసమానరదన! యణుమాత్ర మైనఁ దాం | బూల మెట్టు లెఱుఁగఁ బోలుఁ జెపుమ॥

క॥ చేరువ శయనించియుఁ దన | కోరిక లన్నియును దీర్చుకొనఁ జాలక, బా
లారక్తమ్ము డయితానన | హారా! దరమీలితాక్షి యయి వీక్షించున్;॥ ౧౪౧

ఇది యాఱువేలవంశాభ్యుదితుఁడు
వ.సు. రాయఁ డాంధ్రమొ
నరించినయట్టిది, భామినీవి
లాస నిగదితము, శృం
గార నామక విలా
సము సమాప్తము.

క రు ణ వి లా స ము.

క॥ దైవము కట్టా ! విముఖము । గావుట, బంధుమణి యీజగంబును విడిచెన్ ;
నీవెత లెవరికిఁ దెలిపెద । వేవారు ప్రియోక్తిఁ దేర్తు రిఁక నిను మనసా !॥

చ॥ మునుపటిలాగునన్ వినయపూర్వముగా నెదు రేగుదెంచి, క్ర
న్నన నవవిల్లువిందు లగు నవ్వుమెఱుంగుటెనుంగుఁజూపులన్,
జనికదుజాంటి లేనియరుచిం బచరించెడుమంజులోక్తులన్,
ప్రణయిని ! నేఁడు నామది లవంబును జల్లన సేయ వే మరియా !॥ ౨

ఉ॥ చట్టన నింద్రియార్థములు సర్వము విస్మరణంపుమార్గముం
బట్టెను ; విద్యయున్ విముఖభావముఁ బొందెను గుండుపేరిమిన్ ;
మిట్టెడుగండుమీలపస మెచ్చనికన్గవ గల్గుకల్కి, యే
పట్టున నాదుడెంద మెడఁబాయదు తా నధిదేవతాకృతిన్ ;॥ ౩

తే॥గీ॥ నీవు నిర్వాణమంగళనిలయమునకుఁ । ద్వరితగతిఁ బోవుచును దయావరిరాదయయు
వీడితె? ప్రభాతనీలారవిందసుంద । రాయతకటాక్షములఁ జూడ వయము! నన్న॥

చ॥ అడుగుఁజిగుర్లు దొట్రువడు నన్నభయంబునఁ జేసి పెండ్లిలోఁ
బడఁతి ! మదీయహస్తమును బట్టుక యెక్కితి గాదె సన్నిక
ల్లెడఁద సహస్రమార్గముల నేగుచు నున్నది, సన్నుతాంగి ! యీ
యెడ్డవ విడనాడి నన్ను నెటు లెక్కితి వో త్రిదివంబు ? నక్కటా !॥ ౫

చ॥ గొనములు గల్గి, దోసములఁ గూడ కలంకృతులం దనర్చి, మె
త్తనినిజవర్ణరాశి ప్రశుతిఁ దన్పుచు, భావరసప్రపూర్ణ యై,
యనయము మామకీనకవితాకృతిఁ బొల్చుమనోభిరామ రా
మ, నిముసమేని నా దయినమానసముం బెడఁ బాయ కుండెడున్॥ ౬

చ॥ జలరుహసంచయంబునకు స్వాంతమునం గలచింత యంత యున్
బొలిసెను, జంద్రమండలముఁ బొందెను నిస్తులభూరిశోభ, బ
ల్లులకల మెచ్చెఁ గోకిలకులంబుల కక్కట ! యొప్పు డీ విటం
దలఁగి దినంబు చేరితివి, నాఁటను గోలెను; ప్రాణవల్లభా॥ ౭

చ॥ మిలమిలలాడి మాయ మగుమించులసంచు హసించు భ్రాంతులం
గొలిపెడు నింద్రభోగములు, గొన్నిదినాల్ చవిఁ జూపి, మంత్రపుం
బలము దొలంగినట్టివరపాలునియుజ్జ్వలరాజ్యలక్ష్మియున్
బలెఁ, గలికీ ! యకాలమున నాచెయి జాఱితె భాగ్యవిద్యుతిన్ ?॥ ౮

ఉ॥ ఏ నొనరించినట్టి నెఱ సేయదిగా మఱిఁ దోఁప సంభవం
బైనయఖండరోషమున కయ్యొ ! వశంవద వైతివే ? సఖీ !
ప్రాణమువంటినన్ను విడనాడి, పతివ్రత వయ్యు, ముక్తికాం
తానిలయంబు సేరితివి, దవ్వన కివ్వడి ; నేమి సేయుదున్ ?॥ ౯

చ॥ అమృతపుఁదేటలుం బలె మహారసవంతము లైనసీవిలా
సములె, మదాత్మలో మునుపు చారుగతిం బరిణామ మొందెఁ, గా
వ్యము లగుచుండు ; నిప్పు డవి యయ్యెఁ గదా గగనారవిందముల్ ?
రమణిరో ! మాఁదు నెట్లు సుకరంబు లిఁకన్ సుకవిత్వసంపదల్ ?॥ ౧౦

చ॥ ప్రవిమలతావకీనమధుర స్మితరోచులచేత, బొసిలన్
గువలయ మెల్ల, సత్కవులకన్ స్పృహ యం దెది గోఁదెఁ గొల్లి ని
ష్కృవముగ నల్లపూర్ణిమ, చకోరవిలోచన ! నీవు లేక, ని
య్యవసరమం దమందవిజయంబునఁ బొందుచుఁ బొంది నింగిన్ ;॥ ౧౧

శా॥ నాథున్ సుందరమందహాససుధచే స్నానంబు గల్పించి, దృ
గ్వ్యాకోచాప్రతిమోత్పలంబులను నిత్యం గొల్చులన్ సల్పెఁ, గా
నేక ప్రాణమయస్వరూప, ప్రియమూర్తి లిప్తంబు పోవెల్ల ! , యా
నాకామేశ్వరి సుంత పాయగు గదా, నామానసం బిప్పుడున్ ;॥ ౧౨

ఉ॥ నవ్వుచు, నెవ్వరిన్ రమణ ! నాథ ! మనోహర ! యంచుఁ బిల్చి, నీ
విన్నసుధం జరించుచును నెక్కుడుగాఁ జేసితివో దినంబు, నో
జవ్వని ! యట్టివాని నను, స్వర్భువనంబున కేగి యయ్యయో !
యిప్పుడి ధూళి ద్రుంగ మహి నెవ్వధిఁ గూలఁగఁ ద్రోయఁ జాలితో ?॥ ౧౩

శా॥ లావణ్యంబు సముజ్జ్వలంబును, నతుల్యంబున్ సుశీలంబు, న
ధ్యావాసంబు నయం బనన్యజనలభ్యంబున్ విధేయత్వమున్,
నీవానిన్ నను, నిశ్చరణ్యులను గా నీ వింద ఱన్ వీడి, నా
దేవీ ! యీవిధి నొంటి మింటి కరుగన్ డెం పెట్లు గావించితో ?॥ ౧౪

చ॥ కనకము కన్న మిన్న యగు కాంతిఁ, బ్రసిద్ధవిశుద్ధి, నెప్పుడున్
దనశిఖలన్ బరాభవ మొనర్చుచు నుండు పటంబు, నెంతయున్
గనలు మనంబునం గదిరి కాలి మనోహరురాల వైచిన
న్ననలుఁడు నిగ్రహించెనకటా ! దయ మాలి? మృణాలకోమలా ! ॥ ౧౫

ఉ॥ చల్లనఁ జేయుఁ గన్నులను జయ్యనఁ గప్రిపువ్వమాడ్కిఁ, సం
ఫుల్లపయోజమాలికయుఁ బోలెను గంఠసుఖైకహేతువౌ,
నుల్లము దన్ను సత్కవితయుం బలెనే, జగదేకరమ్య వా
క్పల్లవపాణి; తాను సురభామినిరీతి నరివినమ్యయా;॥ ౧౬

ఉ॥ పెనిమిటికంటె నన్యమగు వేనిని స్వప్నములోన నైనఁ గ
న్గొనవు గదా యొకప్పుడును, గోరికఁ గూరినమానసంబునన్ ?
వనజదళాయతాక్షి ! తెలుపంగదవే, యటు లుండునీవు, నేఁ
డెవయుఁగఁ బోయి తెల్లు, గుణహీనుఁడునుం బరుఁ డైనపూరుషున్ ? ॥ ౧౭

ఆ॥ వె॥ వ్రాయుచుండు జీవితేశ్వరుగుణములు । సంస్మరించుకొనుచు, శయనమందు
క్షణమునకును ముందు గానఁబడ్డ కృశాంగి, । పలుకరింప నిపుడు పలుక దకట !॥ ౧౮

చ॥ చెవి నమృతంపుఁదుంపరులు చిల్కెడుకల్కియనుంగుఁబల్కులున్,
కవికభివందనీయమయి, క్రాలెడు బాలమనోజ్ఞరూపమున్,
నెనము లవమ్ము లేనిదయ నిండిన పౌసతిభిక్కృత్యముల్,
స్తన మొనరింపఁ జిత్తము ప్రసన్నతఁ బూనక పోవు నేనికన్ ?॥ ౧౯

ఇది ఆలువేల సంతాభ్యగిరుఁడు
వ.సు.రాయఁడాంధ్రమున
రించినయట్టిది, భామినీ
విలాసనిగదితము,
కరుణాభిధాన
విలాస
ముగిసెన్ ॥

సతీస్మృతి

కరుణావిలాసానుబంధము.

ప్రథమ విలాపము.

శా॥ శ్రీకైవల్యరమాధిరాజ్యపదవీసింహాసనాస్థానకా
ళీకాంతుం డపమృత్యుఁ దోలి నిను రక్షింపంగ రాఁ డయ్యె; నే
పా కాత్యాయసతీసనామగుణవిఖ్యాతాతివాత్సల్యుఁడై
నీ కాత్మైక్యము నీఁ దలంచె న॥సు॥ పత్నీ ! యన్నపూర్ణాసతీ॥

శా॥ పేరంటంబున కేగి రాఁగ నయినం జే తీవు నాయాజ్ఞకై
చేరం జూచుచు వెండి రాని నెలవుల్ జేరంగ స్వాతంత్ర్యమున్ ?
హా ! రామా ! పిలువంగఁ బల్క విది యే మన్యాయ మెవ్వారిలో
నే రేయుం బవలిప్రసంగము ? పరాకే ? యన్నపూర్ణాసతీ॥ ౨

మ॥ పిలువం గొంతవలెన్ బయిం బడఁగఁ దన్వీ ! సన్నిపాతజ్వరం
బలఁతిం బొందుచుఁ, దత్ప్రతిక్రియకు న న్వారాణ్మహేంద్రంబునం
గల న న్నెంత దలంచుకొంటివో గదా ! కమ్మంది నే వచ్చులో
పల నీ వెల్వెని దెల్లవార్చె హతదైవం బన్నపూర్ణాసతీ॥ ౩

మ॥ పతి యున్నం బతియింబు వోనితరుణప్రాయంబుచేఁ జెప్ప నో
డితి గా కిచ్చను, జన్ని దోఁప, ననుఁ దోడ్తేఁగవే యన్ననో,
పితనో, కేఁడవె ? యేసులంకణములా ? వే అయ్యె నీతీరయో !
స్మృతి లేదే ? పెనివాఁడనే ? పలుకవేమే ? యన్నపూర్ణాసతీ॥ ౪

మ॥ అపు డేఁ బండుగుముందు మార్గశిరమాసాంతంబునన్ వచ్చి చూ
చి పునర్గృహ మాత వైళ మనునీచే వీడుకో లందనే ?
యిపు డీతీరునఁ జూడ నయ్యె మరలన్ ; హేయంబు సంసార మీ
వపువుల్ బుగ్గలు; జీవితంబు చపలాభం బన్నపూర్ణాసతీ॥ ౫

మ॥ సరి పుట్నింటికి నీవు వచ్చి నెలపక్షం బయ్యె; నీమధ్య నే
మరలం బండుగముందు వచ్చితిని ; నీమైఁ జూచి యుప్పొంగితిన్ ;
దరుణీ ! యింతటిలోనె న న్మఱచితే ? దాంపత్య మి ట్లుండునే ?
కొఱవైపో వని యెప్డు నిన్ దలఁప లేదే ? యన్నపూర్ణాసతీ॥ ౬

శా॥ కైలాసం గలవెజ్జు లేనిదగుదుగ్రామంబునన్ దుర్జ్వరా
యాసగ్రాసము లావహిల్ల మది నెంతౌరాట మీవొందితో ?
నీసామీప్యము నేను గాంచునటులన్ నిన్ గొల్వఁ జెన్నబ్బెసో !
వాసం బైన నెఱుంగ నైతి పిలువంగా ; నన్నపూర్ణాపతీ॥ ౭

శా॥ గోదామం బలహూణవైద్యునకు, భూగోళాపరార్ధాగత
శ్రీ దాక్టర్ బిరుదాఢ్యవారవరుమన్నీ కేను మున్నీని గా ?
నా దేహార్ధము వైనసీకి యొదవెన్ సద్వైద్యలోపం బయో
తే దాటంకము ఘాతవ్రాతఁ గెలఁ గల్గె! యన్నపూర్ణాపతీ॥ ౮

శా॥ స్త్రీరాస్యంబు విపు డింతఘోర మగునే ? చేపుణ్యకుంతెల్ పగ
కృపాక గ్రక్కులి నుచ్చియుల్ గుబుక యిం కేసీ గుణం బక్కటా!
పారావారములోన మున్గఁ గలనానం బోలి యున్నావనా
ధారుం డై యెటు లీదనే భవసముద్రం బన్నపూర్ణాపతీ॥ ౯

మ॥ అకటా! నిద్దుర లేచి పొద్దుటను నే నాలోకమం జేయుమా
మక హామంకళరత్నదర్పణము, సమ్యక్సంతతౌమోదవా!
యక హానావికచారవింద మనిశాహ్లాదంబు గానింపునా
యకళంకం బగు చంద్రబింబ మిఁక సున్నా? యన్నపూర్ణాపతీ॥ ౧౦

ద్వితీయవిలాసము.

శా॥ అన్నా! యెన్నివిధాలఁ గాళ్ళఁబడి నేఁ బ్రార్థించినన్ నిల్వఁగా
లేమి న్నప్రాణము విశ్వనాథ ఁమ; బళే! యేను యొ ? నీడనమున్
మిన్నే ఖర్ధి గనున్న నా కృష్ణ్యాతమున్ నేఁ జోసి ... ;
వెన్నీపాడిబుపంచ వాల్ప నగునే నీ కన్నపూర్ణాపతీ॥ ౧౧

మ॥ స్తవమాఘాదిమపక్షసోమతిథిసస్తాప్తద్వితీయాపరా
హ్ణవిమప్రాయనుటీహరాద్వినుతితెత్రప్రాణంబు వైతే కళ
త్రవతంసంబు! పచింత్రతు పోలవరపుంగ్రామంబు నీపుట్టిని
ల్లపు నంచింతేను ; నిష్ఠగిట్టినిలు నారా ? యన్నపూర్ణాపతీ॥ ౧౨

మ॥ అవురా! పండుగనాఁడు దన్నభిజనం బంచుం గనన్ రాఁగఁ, బో
లవరగ్రామము నిన్నుఁ బట్టి యవలీలన్ ద్రిమ్మంగ నే వ్యాగ్రమై?
దివిలో రాయకరక్ష్యఁ బొందగను ఘనశ్లాఘ్యద్వియోగవ్యథా
గ్నవమే నెట్లు లరింతు? స్వర్గసమనర్గా! యన్నపూర్ణాపతీ॥ ౧౩

మ॥ స్తనమాఘాది మృతిన్, స్వయాశ్వనమునం బా మింతియల్పాయు న
య్యొ విధాల్పం డెటు పోనె నీ కెటులా పోయుం గాక, నేయక్కసన్
సనతిన్ జేయఁగ నేటి కేటిపయి మాసం బె గదా నీకుపాం
దవురా! యేమి దురాగతం బిది యపర్గా! యన్నపూర్ణాపతీ॥ ౧౪

మ. పసునై దేఁదులమూఁడుమాసములు నీప్రాయంబు; నీకాఁపురం
పుదినంబుల్ హ్రాసయేశునస్తమునఁ బన్నాన్నెల్లు; దుర్వారసం
ధిదురంతజ్వరసన్నిపాతములతో నీయుస్కి మంచానఁ దో
మ్మిదినాళ్; నీమృతి తెప్పపాటె గృహలక్ష్మీ! యన్నపూర్ణాపతీ॥ ౧౫

శా॥ సాపత్న్యం బని యీసడింప కజహాత్స్నాపత్యప్రేమఁ గా
నోపుం బూనిత సుప్పలక్ష్మి చరితం బో వల్లి! భర్తృప్రియ
వ్యాపారంబులు పోలుఁ గాక పెఱవిం జాటింతువే సత్ప్రియన్?
పాపిష్ఠజ్వరదగ్ధ వైతి; నుతభూసా! యన్నపూర్ణాపతీ॥ ౧౬

మ॥ పతిశుశ్రూషయు బంధుసత్కృతియు సాపత్న్యస్నేహాతిప్రియం
బతిథిప్రార్శనదానపూజలును దేహాన స్త్రీ యపుంశోధనం
బిక చాలించుట లోను గా స్వసగా నా లీ పూని తుత్కృష్ణమే;
మృతి యే లొందితి యావనాద్యదశలోనే? యన్నపూర్ణాపతీ॥ ౧౭

శా॥ నేఁ బెండ్లాడి గృహప్రవేశమునకున్ మీయక్కఁ దోడ్తెచ్చునాఁ
డాబండిన్ సుద నుండి నీవు పడ, డాయన్ వచ్చి కేల్పట్టి గా
రాబం బొప్పఁగ నెత్తినాఁడ ననుచున్ బ్రాస్తంబునన్ నాకు యా
ళ్లై బత్తిం బచరించుకొంత్తడివి రు తైతన్నపూర్ణాపతీ॥ ౧౮

శా॥ బావా! యం బలవాటునం గదియు చో? ప్రాణేశు నన్నించు నే
భావంబం దనుకొంటిఁ; దాఁటిచన వెప్పాటం దొలంగించితో,
లేవం బీఁటలవీఁదనుండి యపుడే లే దైతి వాసిగ్గుతో
నీ వెం రైనను దాఁగి యుండవు గదా నేఁ డన్నపూర్ణాపతీ॥ ౧౯

మ॥ముదురా నీవు గ్రహించి మంచికవటన్ మోహాన నా కిచ్చుచో,
నది తా ర్మా గ్రొనరించుచున్నది మహాన్యాయంబు నావే, హస
ద్వదనాబ్జంబున న ర్ధగర్భితముగాఁ దాంబూలవేళం? బ్రియా!
యిది యేన్యాయము ముందు రాలితి వయో ! యీ వన్నపూర్ణాసతీ॥ ౨౦

మ॥తడి వో సన్నరుమాలుపైఁ దుడిచి, మీఁదన్ రాచి టౌసున్నమున్,
జెకయీనెల్ ఫోర వాపి, వె న్నడుగుగా వే పాయసన్ నంచి, నె
న్నడి మీనెం దొడిమం గొనం దొలఁచి, యొన్నం డిచ్చితో చిలికల్ !
విడియా కిచ్చితె నేఁడు నా కకట ! సాధ్వి ! యన్నపూర్ణాసతీ॥ ౨౧

శా॥వాయల్ మర్మము లే మెఱుంగమిని ప్రేమం బంచు నూహించి యా
హా ! యామోదముతో గ్రహించితిఁ ద్వదత్యంతోపచారంబులన్ ;
స్వీయం బాయుణ మెల్ల నీవిధమునన్ నేవే నియోగించితే !
నాయందే యిటు మోసపుచ్చ నను మిన్నా ! యన్నపూర్ణాసతీ॥ ౨౨

శా॥వేసంగిన్ మన మేగి యుద్యానము నీ వేతెంచితే వేఁకఁ నా
కీనత్రేత్రుల జూచి పల్కి మను మాట ల్పలింపవె ? మాధుపన్
మానాసన్ మకపోఱగాని వదుగుం గావింప భావింపవే ?
యే సంతోషము లేక మాయ మయితే యీ వన్నపూర్ణాసతీ॥ ౨౩

శా॥తాళిం గట్టితి హోమములం బొనరించితిం బెన్ మోపెన్ ; నాస్వామిం
బానిం గట్టితిఁ గోర్కెలంగొనను మౌనీశాంబుల్ ; స్వహస్తంబునన్
త్రెల్లిపో యొక కోరకపిన్నతఁ బటద్వ్యాన్నాప్యఁ గావించి ను
న్నాలిం జాపను జెట్ట కట్టెపసి నన్ ? హా ! యన్నపూర్ణాసతీ। ౨౪

మ॥కనకం బోలెను దివ్యతైలయుక్తిబంగారంబు నాఁ బెన్నపై,
వృద్ధునై తామర మొగ్గమాదిరి, లతాకిసలీ విలాసోచ్ఛ్రయా
స్పదమై, యీణిమెఱుంగుముద్దముగలెన్ భాసిల్లునే మే నహో !
సాదప్పై నే నిప్ప ప్రాసెనే హతవిధించుం దన్నపూర్ణాసతీ॥ ౨౫

మ॥పువ్వుసెజ్జ న్మడి వీడి లేఁటితెగ నాఁ బొర్లాడుపెన్నెర్గ కా
తవిలింతెం జెడుగుంగరించితివి నిద్రాభక్త్యానంబు ! పం
డువు గాఁబోలును నేఁడు పావనవ కెట్లాన్ వెల్లుచున్నాఁడ నీ
సమస్తాంధకసర మాహాతి గొనం దా నన్నపూర్ణాసతీ॥ ౨౬

శా. కుంచెం గ న్నొక టూప లాగి, యటుపైఁ గొ న్నాడ నీపెన్నెఱుల్,
పింఛెం బెన్నఁడు ముట్ట నీ దనవి కేళీబర్హి మున్నట్టినీ
పాలించత్త్రైలోక్యము ధూమకేతుఁడు గొనెం ; బచ్చాపుఁ గచ్చూర మే
పంచం బాఱఁగ వైతు నే ? ఘనతురంభా ! యన్నపూర్ణాసతీ॥ ౨౭

మ॥ అనురాగాంబుధి బూదిలోఁ గలసెనే ? యందమ్ము వమ్మయ్యెనే?
పని నేర్పుల్ పవ డాయెనే ? పుడమి నీబత్తెంబు చెల్లాయెనే ?
వనితా ! లామరతంప మయ్యెడును నావంశంబు నీచేత నం
చనుకో, నీవును సుబ్బలక్ష్మివలెనే యై తన్నపూర్ణాసతీ॥ ౨౮

శా॥ నిన్నున్ వీడ్కొని నాఁడు రత్నముఁ గనన్ నేఁ బోయి నర్సాపురం
బన్నా ! నేఁ డిట నిల్వఁ బంచు ననుఁ దోడల్లుండు రత్నంబుగా
గన్నన్ మేకొని, చేయి గన్నొఁయ కీవం దిష్టనీనాపటం
బు న్నేఁ గొంటి ; నిఁ కెందె గాంచ మనకుం బొం దన్నపూర్ణాసతీ॥ ౨౯

శా॥ సింగిం గ్రొన్నెలరేక, మించు మొగులున్ వీడున్ మఱిం గూడు ? న
బ్భంగిం గాక హూరాద్గతిన్ దాఁటిమఁ బూభాతిన్ ననుం బాసితే ?
తుర్యంగం దీపిక, పత్త్రిరూ పెటు లటుల్ తోఁచుం గటా ! మామకో
త్సంగం బెన్నటఁ గాంతు నిన్ను ? మణిపూసా ! యన్నపూర్ణాసతీ॥ ౩౦

తృతీయవిలాపము.

శా॥ నీకై తెప్పలు వాల కుండు నెపుడుం; దేవత్వ మీ వొందిలో ?
పైకం బాకులపాటు నొంద నధరస్పందంబు లే దగ్గిలో ?
హా ! కన్గొంటిని దత్త్వ మద్భుతపుఛాయాగ్రాహియంత్రంబునన్
వ్యాకృష్టం బిది నీదునీడ ; యెట నున్నా వన్నపూర్ణాసతీ॥ ౩౧

శా॥ అన్నన్నా ! సుకుమారమై మృదులమై యంచత్సుఖస్పర్శమై
హాన్నుంబాయ నెసంగునీయొడ లటే హోమంబు గా వించి వ
హ్ని, న్నీరూపు పటంబులో నిపుడు నే నీక్షించుచున్నా నిటే ;
వెన్నం బాఱఁగ వైచి నాక వలసెన్ బ్రేవే లన్నపూర్ణాసతీ॥ ౩౨

శా॥ ప్రేమన్ దగ్గఱఁ గూర్చి లేఁతచిగురుం గ్రేణించుచుం గ్రాలుకిం
గేలిల్ నుందోడఁ జేర్చి తెవ్విజయలక్ష్మీచ్ఛాయఁ దప్పించ ; నీ
కాలిం జూపవు ; మట్టెలే దాకటఁ ; బోఁ గాలంబు దాపించి కా
కే లానే శుభచిహ్నవిస్మృతి ? లతాంగీ ! యన్నపూర్ణాసతీ॥ ౩౩

మ॥ గౌడవర్యాఖ్యనియోగివంశజుఁడు నాకున్ రామదాసుండు సం
గడికాఁడై యిట బోధనాభ్యసనపుంగాలేజి నీయేఁడు, నే
ర్పడరన్ నీదను జూచి వ్రాసినత్వదీయాలేఖ్యమున్ నిర్మితిం
బడ కింటం; గని మెచ్చె వే మతిని శిల్పం బన్నపూర్ణాసతీ॥ ౩౪

శా॥ మాసా లన్నిట శుక్లకృష్ణము లనం బక్షద్వయం బుండు సం
దో సాధ్వీ! యదినిక్కమంచు మది నే నూహింప లే నయ్యెడన్;
నీసాంగత్యము గల్గునాళ్ళ నెల లన్నిన్ శుక్లరాత్రంబు లి
ప్డో సర్వంబును కృష్ణరాత్రములు నా కోయన్నపూర్ణాసతీ॥

శా॥ అయ్యయ్యో! కానినాళు లుండి వెస రా న ట్టేగఁ బుట్టింటికిన్,
దయ్యం బెత్తుక పోయెనే చెలియ! నిర్దాక్షిణ్యతన్ నిన్నటన్?
కురయ్యో! మొట్టా! యనంగ నాలుమగలన్ జోడుల్ విడం గొట్టున
క్రొయ్యం బాపము గొట్టదే? కుడుపదే గో దన్నపూర్ణాసతీ॥ ౩౬

మ॥ చదువన్ వ్రాయను నేర్చి మూన్నెలల దీక్షన్, బ్రేమ నీవ్రాసిన
ట్టిది జాబేను సువర్ణపత్ర. మని పెట్టెం దాఁచితిం, గాన నేఁ
డది కన్నీటను దద్దయుం దడిపెదన్; హా! యేరి కంపింతు నీ
పెదమైజార్జలతారుచీరలను? సాధ్వీ! యన్నపూర్ణాసతీ॥ ౩౭

శా॥ కానం గుత్తుక నుల్చి పెంటెఁ గొని పోఁగా బోయ, నీడంబునం
దానుం బిల్లయు మేఁత మానుక కపోతం బున్నచందంబునన్,
నేనుం బిడ్డఁడు నింట నుంటి మలఁతన్, ని న్నిత్తి గొంపోవఁగా;
హా! నా కెప్పటియున్వరే మరల దిక్కా? యన్నపూర్ణాసతీ॥ ౩౮

మ॥ జడుపుం. గొల్పుమహాసముద్ర మనుచున్ సంసారముం బల్కినన్,
ఔడఁ గొఁ గంటికిఁ బాన్పు నీకతన మున్ ఫేనాకృతిన్ నాకు; ని
ప్పుడో విస్ఫూర్జిత పూత్క్రియోత్థఫణి రాడ్భోగంబునుం బోలె న
న్నడలం బెట్టుచు నున్న దయ్యె నమరీడ్యా! యన్నపూర్ణాసతీ॥ ౩౯

శా॥ మీరున్ మల్లిక గూరుచుండుఁ డనుచున్ శేరిసునన్ గేళికా
గారంబం దిడుపాద మొక్కనిసి వేగన్ వెన్కకుం దీయవే?
యీరే మల్లిక మాని యెంతుఁ గద నిన్నే; చేర రావే మయో!
సౌరస్త్రీనుతరూపవర్తనవిలాసా! యన్నపూర్ణాసతీ॥ ౪౦

శా॥ అద్దం బుండిన నొప్ప, దిద్దుడుల పై నాసక్తి రెట్టింపదే?
ముద్దుంగుమ్మరో! నీకతమ్మునను బెంపుం బొందె శృంగారపుం
బద్దెంబుల్ రచియించుచుంటి; యది యీపైఁ దోఁపఁగా నొప్పునే;
నిద్దుం గాక స్వకారణంబువలె నే వేయన్న; పూర్ణాసతీ॥ ౭౧

మ॥ అతివల్ నీకనుముక్కుతీరు గని యాహా పుట్టి చేతాళపుం
బతి మంచుల్ నిను వర్ణనల్ సలుపఁగా భావంబునం బొంగితిన్;
కుతలంబందుఁ గురూపవైనను మఱెం గొన్నెండ్లు మం దేమియో హా!
లత ముల్లిట్లల యన్నయెన్నఁ జిరకాలం బన్నపూర్ణాసతీ॥ ౭౨

మ॥ పసరుంజాయ దొండంగి పాకరుచితోఁ బాళంపుఁబూఁబాళ సాం
పెసఁగున్ సంజను నాగిగొల్లుఁబొవ; రేయెల్లన్ వికాసంబుతో
జెసలం దావుల విజ్జఁ జల్లుఁ; బగ లేతే రాలెడున్; దీని కా
యము సరెూ! స్వల్పమ టంటె; నీకు నటె కాదో యన్నపూర్ణాసతీ॥ ౭౩

శా॥ ఈలోకంబుఁ బరిత్యజించితివి నీ వెంతేని ధన్యాత్మవం
చాలోచింప మనస్సు కొల్ప దటు; భోగైకాస్పదం బౌటయౌ
కాలం బందు కకాల మాట; సుఖమో దుఃఖంబొ కొన్నాళ్ళపా
టేలంగా వలెఁ గల్గి కాఁపుర మదే? యన్నపూర్ణాసతీ॥ ౭౪

శా॥ ఎన్నెన్నో మాటలు నీవు నూతు ననఁగా హెచ్చిఁ బోలె నియుండఁగన్
గన్నుల్ విప్పనినెమ్మి యిప్పుడు సదా కావించు నృత్యంబు సం
భిన్నస్వీయకలాపమై; యెతిఁగనో పెద్దప్పఁగా స్వన్ననీ
వన్నాకంబున కేగి తెన్నజనవాక్యం బన్నపూర్ణాసతీ॥ ౭౫

తురీయవిలాపము.

శా॥ కావింపన్ భవదుత్తరక్రియలు, నేఁ గాల్వ స్నానంగం దిగన్,
శైవాలంబు ప్రవాహవేగమున నా పండిటిలో నిండె; హా!
దేవీ! నీ లెగబారెఁ జేసికురు లానీవిస్తగ్నసాగ్గాఁ, బగన్
దా వచ్చెన్ నను దెప్ప, మెచ్చ ననుచుం దన్నన్నపూర్ణాసతీ॥ ౭౬

మ॥ హావణిల్లన్ రహి, శాకపాకముల మృష్టాన్నంబు నా కిడ్డనీ
వు విచారింపక యుంగుటూర నకటా! గొడ్డోరె మేలూరికా
లువమ్మోరన్ బసవెతు, వాయసతతుల్ గొంపోవఁగా మూఁగి, హా!
యుననిన్ మావృశ్చికస్థుడు గలండా? యన్నపూర్ణాసతీ॥ ౭౭

మ॥ నిను న్నంపుఁ జివుళ్ళపాన్పు మునకున్ దీనైన నీపట్టికిన్
బెదఁగుం గ్రొవ్విరవాది మొగ్గలగమిన్ నిండించు శాల్యన్న మె
న్నఁడు సద్యోదళితపత్రి భాజనమునన్ వడ్డించి నీ వర్తిలిన్
గడుపారం గుడు పింకఁ బెట్టవు గదా నాకన్నపూర్ణాసతీ॥ ౪౮

పరలోకబంధప్రసంగము.

శా॥ బంగారంబున కన్నెఁ దావి యన రూపశ్రీకిఁ గోడౌచు నీ
కుం గల్యాణగుణౌఘ మీశుకృపఁ జేకూరన్ విలోకించి, చె
ప్పం గాంక్షించితిఁ గొన్నివార్తలు; దివిన్ బంధుల్ గలా రెందఱో;
పొంగింపన్ వలె వారి నీ మెలఁకువన్ మున్నన్నపూర్ణాసతీ॥ ౪౯

మ॥ సవతుల్ నల్వురతోడ నీ వెవరుఁ బంచత్వంబు ప్రాప్తించెనే?
కవుఁగిలింతం దొలుతన్ ఘటింతు పతి యక్కన్ సుబ్బలక్ష్మిన్ వెసన్?
మివులన్ మన్నన సేయుమీ విజయలక్ష్మిన్; దన్నిమిత్తంబునన్
దివియుం బుత్రవతీనివాస మొదవెన్ మీ కన్నపూర్ణాసతీ॥ ౫౦

శా॥ కోరంగిం బిననాఁటఁ దండ్రి తలి మాకుం గొఁకటుల్ గొల్చి చే
యారం బొమ్మలపెండ్లి సేయఁ బసునా డానేఁట నీడేశ సం
సారం బబ్బె సమాప్తిగాఁ బ్రసవ మైసం తేఱి మున్ సన్నుచి
న్నారిన్ వేంకమ నీ వెఱింగి యెఱఁగన్ లగ్గన్నపూర్ణాసతీ॥ ౫౧

శా॥ నీవాగ్గుమ్నల నీరుగాఱి విన వే నేఁ బ్రియసీరత్నతా
రావళ్యాఖ్య రచించి యచ్చుపడినపద్యశ్రేణిఁ? రాదృగ్గుణా
శ్రీవాసిం గని నన్నరత్నమువరాంఘ్రిద్వంద్వమున్ సోఁక నీ,
లావణ్యాకర మైన నీకుటిలఫాలం బన్నపూర్ణాసతీ॥ ౫౨

మ॥ పటసందర్శనజాత మాపరిచితిం బ్రత్యక్షనిధ్యాన ము
త్కటముం జేయఁగ డాసి, యక్క! యని తన్ గారామునన్ మ్రొక్కఁగాఁ
గటి కాసింపఁగ నీవు, నావిజయలక్ష్మీదేవి నైశ్లేష్యచే
నటు మో పూ దివిఁ; దేర్పు మా మెనసూయా! యన్నపూర్ణాసతీ॥ ౫౩

మ॥ ముకురంబుం గడసారియక్క యుకుటం, బుచ్చక్కయం జీవు మ
చ్చిగమైఁ బిల్చెదుసుబ్బలక్ష్మిని సతీస్వత్యుక్త, నామాలుగం
బిగి కౌఁగింట మలౌక్యమా యుసుపుమా; మా రేగురుం గోటరం
బోగిఁ జేయం బిత లెంతసంతసముఁ గండో! యన్నపూర్ణాసతీ! ౫౪

శా॥ మూగుర్నిర్గురుఁ గూర్చి మాయ సవతుల్, భోగుంతగోంచతుల
పాలిగాదృబ్ధిచతుష్కసంభవమణుల్ భక్తిందముం గొల్చి గో,
నే గాటంబు వియోగవహ్నిశిఖలన్ రేయుం బగల్ వేఁగుదు
రోగ్యగంబున్ స్మరియింప కుండుతేఁ బితా ల్లో యన్నపూర్ణాసతీ॥ ౫౫

మ॥ పరలోకం బిహలోక మిర్వుహారువుల్ భావింప; నిక్కంబు లో
నరయన్ లే కిలు శోక మొందిరి నిసీ! యం దేను రా కుంచు నే?
పరిరంభింబునఁ దేర్ప కుండు దె ననున్? భద్రం బగుం గాతఁ; ద
త్పరమాత్మున్ భజియింతు శాంతి కెక్క నిత్యం బన్నపూర్ణాసతీ॥ ౫౬

శాంతిపంచకము.

మ॥ ఘనతాపంబు నశింపఁగా నదనదీధారాతటాకహ్రదాం
బునిధానాదులు గల్గ నెన్నొ; హృదయంబు న్నిచ్చలుం గాఁచునే
ఘనతాపంబు భవాబ్ధిజం బుడుపఁగాఁ గానన్ మహాండెందు; నన్
మనుఁగన్ జేయవె నీదయాసుధను శంభూ! భక్తచింతామణీ॥ ౫౭

మ॥ ఘనసారంబును గంధసారమును రాకాచంద్రికాపూరమున్
వనజాతంబును వాతపోతమును హిమవారితంబు జన్నింబలెన్
బెనుచుం గా కడఁగింప లేవు సుమి సామీ! నామనోవేదనన్;
జెనుకన్ వేఁడెద నీదయాశిశిరదృష్టిన్! భక్తచింతామణీ॥ ౫౮

మ॥ శితదైనందినతర్పణాంజలిని దుర్దాహోపశాంత్యర్థమై
సుతు యాచింత్రు పితాళ్ళటన్; బిత నిను న్మానుంచయాచింతునిం
దలిదాహంబునఁ; దావకీనసకయాపాంగంబునన్ దర్పణం
బు లగం జేయవె నాకు నన్వహము శంభూ! భక్తచింతామణీ॥ ౫౯

మ॥ పరమాత్మా! భవదీయశీతలకృపాపాథోనిధానైకశీ
కరమే చాలును మామకోగ్రభవదుఃఖజ్వాల చల్లార్పఁ; జె
చ్చెర నేతెంచిన చిన్నచీమకడుపుం జిచ్చార్చి రక్షింపఁ, దుం
పురు గా కేటికిఁ దేనె బానెఁడును శంభూ! భక్తచింతామణీ॥ ౬౦

మ॥ భవనైదాఘమహాపతాపము శమింపం ద్వత్కృపాపారసిం
ధువుతీరంబున భాగ్యవంతులు వసింతుర్! పేద నానాఁడుఁ ద
త్సవిధంబం దిసుమంతె నిల్వ వసతిన్ సామీ! ప్రసాదింపవే!
భువనాధాతుఁడ వేమి నీకుఁ గొదవ? శంభూ! భక్తచింతామణీ॥ ౬౧

గద్యము.

ఇది యాత్రీయతురీయానంతర
ద్వితీయాక్షికసంస్థితతటస్థ
మహస్సాన్వస్థ్యాంతిరాయ
వడ్డాది సుబ్బారాయ
ప్రణీతము
సత్కృతి.

భామినీవిలాస కరుణవిలాసానుబంధము.

సమాప్తము.

శాంతవిలాసము.

చ॥ గురువిషయాటవీవలయఘోరవిలగ్నదవానలప్రస
త్వరబహుళార్చులన్ వికలభావము నొందినమామనంబు, స
త్వరము చకోరమట్లు లగుతన్, మిళదిందిరమాధురీధురం
ధరకమలామనోహరకనన్ముఖచంద్రిక మండలంబునన్॥ ౧

చ॥ జలనిధిసార్వభౌమతనుజావయనాంబురుహావలంబనా!
జ్వలనవిజిత్వరజ్వరజవత్వరభంగురుఁ డైననన్ను శీ
తలునిఁగఁ వేగ సేయఁగదె తండ్రి! జగత్త్రియలోచనంబు లా
లలితవిభాతసారసదళస్మయహారివిలోచనంబులన్;॥ ౨

ఉ॥ పంచినజాలి నాతపముఁ బాపుచు లోకులకుం దలంచుమా
త్రంబున, విద్యుతుల్ బహుశతంబు లభంగరుచిన్ వెలుంగఁ, జి
త్రం బగునంబుజప్రియసుతాతటకల్పనగావలంబికా
దంబిని, మామకప్రణిపతిస్మతి మంబిని గావుతన్ సదా;॥ ౩

చ॥ అలరఁ గళిందశైలతనయాఘనతీరవనాంతరంబు, పా
గుల నడుగన్ గతాగతతనుశ్రమ మధ్యమునన్, లతాశరం
బలముకొనంగఁ దన్, మధుర మారుచిఁ గ్రాలుతమాలభూజ మ
గ్గల మగుమామకశ్రమముఁ గ్రక్కునఁ దా హరియించుఁ గావుతన్॥ ౪

మ॥ భువనవ్రాతముఁ జంద్రికామయసుధాపూరంబునం దన్పుచున్,
త్రివిధం బౌపరితాపమున్ నరులకున్ శీఘ్రంబ చల్లార్చుచున్,
దివిషద్బృందసదాభివంద్య మగుచున్, బృందావనం బున్కి యై
తవునూత్నాంబుధరంబు మామకమనోధ్వాంతంబు మాయించుతన్॥ ౫

తే,గీ॥ గ్రీష్మచండాంశుమండలభీష్మకీల । మైనసంసారమున ననయంబు వేఁగు
నట్టినా వేదనను, బ్రావృడంబుదంబు । మాడ్కిఁ జల్లార్చు, వృష్ణికుమారవరుఁడు;॥ ౬

చ॥ విసుఁగు విరామమున్ గనక, వేమఱు దుస్తరసంసృతిన్, మలీ
మసవిషయాటవీవిషమ మార్గమునన్, గమియించుచున్, దగన్
వస మఱినన్నుఁ దేర్చుతను, వారిజబాంధవనందినీతటా
వసథము నందగోపకలిపఃఫలబాలతమాల మూదటన్;॥ ౭

ఉ॥ కోరక లూరి పాల్కడలికూరిమికూఁతురు, గ్రుచ్చి కాఁగిటన్
జేరుపఁ, గ్రేంకణంపులతచేఁ బరివేష్టిత మాతమాలభూ
మీరుహముం బలెం, బొలుచు మేచకవర్ణుఁడు దోఁచుఁ గాత మిం
పార, నసుప్రయాణసమయంబున, నాహృదయంబులోపలన్;॥ ౮

క॥ తుందిల మగు నానందము । గందోయికిఁ జేయు వింతకాదంబిని, నా
డెందముఁ గడు నుడికించెడు । క్రందగు నారాట ముడుపుఁ గాతన్ వేగన్॥ ౯

మ॥ కరమున్ స్వచ్ఛము లై, సుధాఘుటిక లై, కన్పట్టునీ శాసనా
క్షరముల్, నేఁ గల నైనఁ బాటి సలుపన్; సర్వేశ! గర్వాంధుఁడన్;
ఔరసుల్ నాయెడ వేనవే లిటులు నీ వీక్షించి, నన్ స్వీయుఁ గన్
భరియింతెందును నిన్నునంటి సనయుల్ నావంటివాం ట్లుందురే?॥ ౧౦

మ॥ శరధుల్ దాఁటుదుము; ప్రాఁకుదు మేరుశిరముల్; స్వర్లోకపాతాళముల్
చారు; మూర్ఖా! భవదాశ తగ్గదది హెచ్చున్; వ్యాసు లాభుల్ నినున్
బరిపీడింపక యుండ, నిత్యసుఖమున్ వాంఛించితేఁ, గొమ్ము చె
చ్చెర శ్రీకృష్ణరసాయనం బితరసంసేవల్ వృథాయాసముల్;॥ ౧౧

చ॥ భవ మను పాడునూతఁ బడి, బాముల నొందెడు నన్ను నీ గతిన్ .
దవుసి యుపేక్ష సేయుట? గరుణావరుణాలయ! శౌరి! తల్లి నీ
నవత మొగర్ప వెట్టు లకటా! ప్రకటాఘను బింగళాఖ్య నా
రవనిత, దుష్టవర్తుని భ్రష్టు నజామిళభూసురబ్రువున్॥ ౧౨

ఉ॥ చిక్కనిపాలు గ్రోలితి; భుజించితి మంచిసవాతుఁజక్కెరన్;
మెక్కితి పక్వగోస్తనుల; మింట సుధం జవి గొంటి; పంటితో
నొక్కితి రంభకం బెపవి; నోరి కొకంబును గృష్ణ యన్న రెం
డక్కరముల్ బలెన్ మధురమా? పలుమాములఁ బద్దజీవమా!॥ ౧౩

మ॥ భవదీర్ఘామయసిద్ధభేషజము, పాపగ్రావదంభోళి, సం
భవదజ్ఞానవిభావరీతిమిరభాస్వద్బింబలం బుగ్రసం
చవిధక్లేశపులాశిదావశిఖి, కృష్ణా యన్నపద్ద్వయం
బవురా! యీనుడి ముక్త్యగారమునకున్ ద్వారంబు నా రంజిలున్;॥ ౧౪

ఉ॥ నే వినిపించెదన్, హితము నీ కిది; డెందమ! యాలమంప? వ్రం
దావనిఁ గామకాండ్లకును నాథునకా యమునాచాయ కెన్నఁడుం
బోవకు; చారుతామ్రశమపూరము జాలు పరస్త్రితెంచుననీ,
వే వలపించి నిన్నతఁడు, నీ ప్రియభోగములన్ హరింపెడున్॥ ౧౫

ఉ॥ నెమ్మది నాటి రెంద్యాది యనిర్వచనీయసుఖంబొసంగుఁ, గం
తమ్మున లగ్నమై యెది యదంచును లోనితమమ్ము, దేనితో
సమ్మదగోష్ఠనీతపదసాదులు మెచ్చెదు, సట్టికృష్ణనా
మమ్ము భజింపుమా రసన! మాటికి, నీవు రసజ్ఞవైనచోన్॥ ౧౬

వ॥ ఇల నక్షరూపపుంబులుఁగు లెన్నియొ యున్నవి గాని, వానిలో
యిలవలె వానిలోపల మఱేదియుఁ గాదు ప్రియంబు నాకుఁ; గ
న్నులఁ బడునంతనే తనయనుంగుఘనం బది తోఁపఁ జేయుటన్,
నిలఁబడుఁ గృష్ణనామక మనిర్వచనీయము బ్రహ్మ మూర్తిలోన్॥ ౧౭

శా॥ కాలున్ విశ్వము సర్వ మెప్పుడుఁ భుజింపఁ గ్రీడించి యానాథ చే,
నాలంబంబు నిగూఢ మేపరుఁ దమా మ్మన్ తెల్పి కవ్యాత్మునిన్
గాలింతుర్ మఱి కొందఱు, స్వహృదయాజ్ఞానానభిజ్ఞుల్; కటా!
పాశ్చాత్యాధిపుఁడు జాలిఁ డీజనులయన్యాయంబు వర్తింపఁగన్;॥ ౧౮

చ॥ కొలువఁ దలంచితే మనస! కొల్వుము కోరిక దీఱ శ్రీపతిన్;
దలఁపఁ దలంచితే నెప్పుడుఁ దాలిమి మీఱఁ దలంపు మాధవున్;
బలుకఁ దలంచితేఁ దెలిసి పల్కుము పన్నగశాయిగాథలన్;
వలసిన నిద్ర, భద్రసుఖవాసమునన్ నిగురింపు హాయిగా॥ ౧౯

మ॥ ఘన నైకాఘగురూపతాపమున కోపన్ లేక యాపన్నులై
తివులం బానవివేకశృంఖల బలాత్కారంబునం గ్రాంచి, సం
భవనైరాశ్యసుశీతల ప్రవిమలా ర్తధ్యానడిండీరఘ
న్యసగాహం బొనరింత్రు కల్మషసమూహధ్వంసకుల్ సజ్జనుల్॥ ౨౦

మ॥ క్రతుమూఖకృప్పాశములు గా పొనరింతురు బంధముక్తికై;
స్మృతిచింతనంబు గవ చేయుదు రాంతవశాంతి కగ్రగు
ప్రప్రతిబంబు నెవరమును దేరఁ గదా యిది ముస్గ చంద్రుఁ; సం
సృతిని గతిక్రమించెడుపరేరుల కీయఖిలంబు మాధ్య మే॥ ౨౧

తే,గీ॥ చరణములు ముందు ముద్దాడి, జంఘికలును, । జాను లూరులు నాభి విశాలవక్ష
మవల నక్కునఁ జేర్చి, నాయంతరాత్మ । హరిముఖాంభోజరుచి నోలలాడుఁగాత॥

తే,గీ॥ హాలయపవమానమున పాలాహాలమునంపుఁ,। చరణప్రవేలాడుజడ నల్లత్రాఁచునందు,
వ్యాపదసంగను నేశజ్ఞానయందుఁ, । భామిమునఁ మశేషపరమార్థబుద్ధి నాకు.। ౨౩

క॥ జగమే సర్వము నశ్వర । మగు భంగుర మంతకంటె సంగము; కట్టా ?
మగుల శ్రమపడెద రవ్విధ । మగుదానికి జను లి దేమియవివేకంబో ?॥ ౨౪

క॥ దినదినమును మృత్యుముఖం । బునఁ జొచ్చెదు రెల్లమానవులఁ గనుఁగొనుచున్
మనమా విరమింప దిప్పటి । కిని దా విషయములవలనఁ గించి త్తైనన్॥ ౨౫

తే.గీ॥ పోయెన రాజ్యలక్ష్మి, కృపాణధార । లట్టె పయిపయిఁ బడెనీ, భయంకరముగఁ
దల యముఁడు ద్రొయనీ; సుంత ధర్మపథము । దప్ప కుండెడుఁగాక దెంధంబు నాది॥

క॥ పగవాఁడు నెత్తిమీఁదను । బగబగ మండెంచుఁ గాక పావకు, నపిచేఁ
దగఁ జోయఁ గాక కాయము, । తగ వెవలినపలుకు నేఁ బదర జేశంబున్॥ ౨౭

క॥ తరణోపాయము నాకుం । దొరకద యని యేల పొగిలెదుర ? శఠుఁడ ! నీ
స్మరణంబున నెన్నఁడు నుం । దరనందకుమారుసాననము దగులదో ?॥ ౨౮

ఉ॥మూడు నిమేషముల్ వలదు, మార్వ్యదనేకపదానమత్తభృం
గీకలరుఘుంక్రియారుచిరఖేలనహృద్యము లైనసంపదల్;
కైకొనువారి నెల్ల నవి గన్నులు గప్పె, రమామనోహర
శ్రీకరపాదయుగ్మసరసీరుహసేవకు దవ్వు సేసెడున్॥ ౨౯

తే.గీ॥మురిసెఁ బాల్యము; మృత్యు వ్వొరిగెను; నకట ! యోట రే కిప్పుడా నిద్రబోధా రజేశ !
గ్రైనఁ గొద వేమి ? నిరువింపు మాద మఱచి; । కడనె యున్నది తల్లిగంగాభవాని॥

క॥ ధారుణి నిట్టటుఁ బఱచుచు । వారాటంపఱుప నేలొ కంతఃకరణం
బారూఢుఁ డెపుడు నందకు । మారకపరమప్రభుండు మచ్చిరమందున్॥ ౩౧

చ॥ మనస ! నమ్మ, మనోభవవిమర్దనపాదసరోజయుగ్మపూ
జన మతిభక్తి సంతతము సల్పెదువానిని, నాజనంజనం
బనుపెనుగర్తమందు నకటా ! పడఁ ద్రోసెద వింతమాత్రచేఁ
దనయువిరామగమ్యఖలశిఖితాపము నీకును గాక పోదు సూ; ౩౨

క॥ మరకతమణిభూధరమో, । తరుణతగం బగుతమాలతరువో యనుచున్,
బోరసిరి శంకను మునిమ్య । జరు లవలోకించి రామచంద్రుని దొల్లన్;॥ ౩౩

చ॥ ఇది యమునాతరంగిణి రయా ! యిట్లది తోయమయస్వరూప యాఁ
గవ; యిది పచ్చతాతలులా ? కా రది మాధురిఁ గాంచు నెట్టు లం
చెవలను సంశయంబు జనియింపక యుండెడు నేరి కాదియం
దుదితశుతూహలంబున రఘూద్వహు నెమ్మెయిచాయఁ జూచుచోన్?॥ ౩౪

ఆ॥వె॥ మేసుమువసుఁ జాయ మెఱపుఁదీఁగయొ, యూర్మి పాంసునకును జాయ పుష్పలతయొ
యని తలంచి, పికప హతుమానుఁ డెటులఁగ వి| ఈఁగినిగను విడువయోయాయుపులను॥

ఉ॥ సంపద నీచగేహముల; సద్విశాలిండుల లేమిగోల; పు
ణ్యాంపుజనుల్ గతాయువులు; చిరాయువులు పాపులు; నీయనీతి వీ
క్షింప మహోగ్రకోపశిఖికీలలు పర్వెడు; నైన నేమి గా
వింపను నిన్ను? దీనుఁడను; విశ్వవిభుండవు నీవు; శంకరా!॥ ౩౬

కృత్యంతమున జగన్నాథునిస్వోత్కర్షము.

మ॥ అమరాగారనగంబుఁ దొట్టి మలయాహార్యావృతాంభోధికూ
లము దాఁకం గలకావ్యకల్పనచణుల్! శంకింప కీ రానలిం
డి; మదన్యుం డెఱుగోష్ఠ నీరసధునీనిస్సీమమాధుర్యఘు
ర్యన్మృద్వీక్తి ప్రభుతాపదానుభవధన్యత్వంబువాఁ డుండునే? ౩౭

ఉ॥ వీనులఁ దా సుధామయము వేనిపచోరసమాని వాణి, చేఁ
బూనినవీణెతంత్రుచయముం బలికింపఁ దలంప మానుఁ, ద
ద్ధ్యానము తేపండితేశ్రుతిభూషణభూషణ మాలకింప, నె
వ్వాని శిరంబు కంపిలదు, వాఁడు ద్విపాత్పశు వెద్దుమొద్దగున్ ౩౮

ఉ॥ తేనెయు ద్రాక్షపండు సుధ స్త్రీయధరామృతమేమి కైన, నె
ట్టైన మదంబుఁ దాల్పనివి యైనను, బండితరాజువాణి యే
మానిసి కీడు మీఁద మలమంథుఁడు ప్రాణము బొంది యుండినన్,
బీనుఁగు నిశ్చయంబుగను బీనుఁగు పీనుఁగు పీనుఁగే సుమీ;॥ ౩౯

మ॥ కమియం బండి స్రవించుద్రాక్షరసపుంగర్వంబు వాపన్ సమ
ర్థము లౌవాక్కులఁ, గావ్యకల్పన మొనర్పన్ వీరు నే ర్పున్నప
క్షమునన్, జెప్పము రాని మాధ్వీకసమక్షంబందు; లేకున్న డెం
దమునం దుండి వెలార్పఁ బోకు మది, మిత్రా! త్వత్కృతాఘక్రియన్॥ ౪౦

ఉ॥ నాకవితాకుమారి! వరనమ్మును వాంచకుమమ్మ, నిన్నుఁ బ
ల్గాకి నిరాకరించు నవి; కాలును వాఁడటు లోర్వలేమి; నీ
కాకథ యేల? కావ్యకమలాంతరసీధుఘసీమఘస్రవా
నీకము మోములం జెలఁగి నిత్యము నృత్యము నీ వొనర్పవే!॥ ౪౧

మ॥ పరవాక్యార్థనసక్షమం బనిశముం వాచంయముల్ పండితుల్;
ధరణీశుల్ కమలావిలాసమదిరాతంద్రామరాఘూర్ణితుల్;
స్మరపీడాలసపౌరయోషిదధరస్వారస్యధిక్కారి మ
ద్వరవాణీపరిపాక మేరసికుఁ డివ్వాఁ సల్పు లాస్యం బిలన్? ౪౨

క॥ ద్రాక్షేక్షుక్షీరసుధా । మాక్షికములనిరుపమానమధురిమలును, ద్రా
మాక్షికిఁ బండితరాజవ । చోక్షరమాధురి కహా! దాహా రొనరించున్; ౪౩

శా॥ జల్లించెం గడవెళ్ళ శాస్త్రములు; నిష్ఠన్ సల్పె నిర్వ్యక్రియల్;
ఢిల్లీవల్లభపాణిపల్లవమునన్ శీఁ బ్రాయ ముంచెన్; గడున్
ఉల్లన్ వాసన లియ్యఁడన్ మధురయందుం గొల్చె గోవిందు; హా
యల్లోకంబుగఁ జేసెఁ బండితసమూహోత్తంసుఁ డన్నింటినిన్ ;॥ ౪౪

క॥ లంజలకొడుకులు హరియిం । పం జూరుర యామకీనపద్యపుమణు లం
చుం జనియించిన శంకన్ । మంజూషను దీనిఁ జేసినాఁడం బూండీ ॥ ౪౫

శా॥ కొబ్బం బుల్లదు; సైన నాళురచనోగ్రవ్యాఘ్రదంష్ట్రాళి ఁ జే
నబ్బబ్బా! కవితాలతాంగి నెర సేయం జాల; నానాటికిం
దొబ్బంబూలగ గోరసాదు బడుకొంచుం బెంచి, యబ్బాలచే
నుబ్బింతున్ రసికాంతరంగముల; బిట్టూరింతు విద్వాంసులన్;
సుబ్బారాయఁడ; మేఘవేణిసుమనస్సాద్యాదు లస్మత్కృతుల్;॥

ఇది యాబువేలవంశాభ్యుదితుండు
ప. సు. రాయండాంధ్రమొన
రించినయట్టిద భామినీ
విలాస నిగదితము
తుతికాంతనామ
కవిలాస
ముగున్

హిందూసుందరి.

స్త్రీలకత్యంతోపయుక్తమగు మాసపత్త్రిక

ఇది సుమారిరువదినాలుగుపుటలుగల పుస్తకముగా నెలకొకసారి చందాదారులకు పంపించబడుచుండును.

చందా సం॥ మునకు ఒక్క రూపాయిమాత్రమే

ఇటీవల చదువునేర్చిన స్త్రీలనేకులీమాసపత్త్రికకు వ్యాసములను వ్రాయుచుందురు.

ఇందు స్త్రీలకుపయుక్తములగు అనేకాంశములున్న

౨ పతివ్రతాధర్మములు

౩ సంసారస్త్రీలు నేర్చుకొనవలసిన ధర్మములు

౪ దినకృత్యములయందు గమనింపవలసిన నేర్పు

౫ మంచివంటకములు జేయు పద్ధతి

౬ వినసొంపగు క్రొత్తపాటలు

౭ కుట్టుపనులు

౮ చంటిపిల్లలపెంచురీతి

౯ ధరింపవలసిన అలంకారములు

౧౦ నేర్చుకొనవలసిన శుభ్రత

౧౧ తీరికదినములలో చదువుటకనువగుమంచికథలు

౧౨ ఇతరదేశస్త్రీలవృత్తాంతములు

౧౩ ఇదివరకెన్నడును యెఱుగని క్రొత్తఆటలు.

మున్నగునవి ప్రచురింపబడుచుండును

ఇదివరకు ప్రచురించినపత్త్రికలు చూచినస్త్రీలు అనేకులుయీపత్త్రికను మిక్కిలిపొగడుచున్నారు.

ఒక్కపత్త్రికతెప్పించుకుని చూచినవెనుకయిందలిసుగుణములుమీకే తెలియగలవు. దరఖాస్తులు

పత్తిరాజు సీతారామయ్యగారుహిందూసుందరి పత్త్రికాఫీసు, ఏలూరు, గోదావరిజిల్లా అని వ్రాయవలెను

ఏతత్కర్తృ విరచితగ్రంథములును వానిమూల్యాదులును వివరించుపట్టిక

సూక్తిసుప్రకాశికము (లోకదృష్టాంతసమన్వితనీతిబోధక పద్యగ్రంథము 1892-9 సంవత్సరములం బ్రవేశపరీక్షకుం బఠనీయమై 1898 వ సంవత్సరమునుండి ఐదవఫారము (Vth Form)నకుం బఠనీయముగా నిర్ణీతమైనది) తెలుగు ఆంగ్లటీకలతో రు 0-10-

సుగుణప్రదర్శకము (1900వ సంవత్సరమున మొదటి ఫారమునకుం బఠనీయముగా నిర్ణీతమైనది 0-4

నందనందనశతకము (విష్ణుభక్తుల కానందకరము) ... 0-1-

భగవత్కీర్తనలు (సర్వభక్తహృదయానందకరము) .. 0-1-

భక్తచింతామణి (సర్వసంశ్రిత భక్తహృదయాహ్లాదకరము) .. 0-5-

వేణీసంహారనాటకము (రౌద్రరసప్రధానము భారతకథ 1901 వ సంవత్సరము పట్టపరీక్షకుం బఠనీయము) ... 0-14-6

విక్రమోర్వశీయనాటకము (శృంగారరసప్రధానము) ... 0-8-0

ప్రబోధచంద్రోదయనాటకము (అద్వైతసిద్ధాంతబోధకము శాంతరసప్రధానము) 0-11

చండకౌశికనాటకము (హరిశ్చంద్రకథ) ... 0-8

మల్లికామారుతప్రకరణము (ముద్రింపబడుచున్నది)

ఆంధ్రమేఘసందేశము (విప్రలంభశృంగారవర్ణనము) ... 0-

సూర్యశతకము (మయూరకవివిరచితమునకుం దెలుగు) ... 0-

గౌతమీ మహాజల మహిమానువర్ణనము, గోదావరీపుష్కరమునాటి కాలవిహారము చాటుప్రబంధము రెండు చంపకమాలికలు) ... 0

సతీస్మృతి (సానుబంధము, కరుణరసము) ... 0

దైవభక్తినిగూర్చిన యుపన్యాసము ... 0

సుమనోమనోజ్ఞము (ప్రథమభాగము) ... 0

,, (ద్వితీయభాగము పెద్దక్షరములు) .. 0-

పైగ్రంథములు కావలసినవారు రాజమహేంద్రవరమున దొరతనము వారి బోధనాభ్యసన పాఠశాలయందుం బ్రధానాంధ్రోపాధ్యాయులగు వడ్డాది సుబ్బారాయుడు గారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును